ఆంధ్రసచిత్రవారపత్రిక

16-4-82
125 పైసలు



పోతన ప్రత్యేక సంచిక

పోతన స్మృతి

భావముగంటమున్ తెనుగుబాస,
సుధారసపాత్ర, గద్య ప
ద్యావళి, రమ్య భక్ష్యములు, సట్టన
రించి, తెనుంగు వారికిన్
నీ వుచితంబుగానిడితి.
నీ ఋణ మింతయుదీర్పలేరు, అం
ధ్రావళి, స్వాంతమందు సనయంబు
దలంతును, నిన్ను, పోతనా!

బూరెళ్ల రామనరసింగరావు (హైదరాబాదు)

* * *

నీ కవిత్వము కవిత్రయు భారతములోని
కవితకు సమానమ్ముకాదు—అది తెల్లమ్ము.
కాని,నీ భాగవత కృతి తెన్గుటుల్లమ్ము
కొల్లగొన్నది! అట్టి భాగ్యమ్ము నీవాణి
కబ్బినది! అది అబ్బలేదు భారత కృతికి!
నీదు భోగ విరక్తి, నీదు భగవద్భక్తి,
నీదు మోక్షాసక్తి — నీకు కవితాశక్తి
నొసగ, రచియించితివి రసకృతిని! అది నృపతికి
గురికాని అమరకృతి! కృతికన్యనంకితము
పుడమి పతుల కొసంగి,వడుపుకూడుభుజించి,
బ్రదుకనొల్లక—కఠిన దారిద్ర్యము వరించి,
ఒక తపస్సాధనగ మలచితివి జీవితము!
తెనుగు సత్కవులందు నిను బోలిన మహాను
భావుడింకొకడు లేడని చాటెదను నేను!

శంకరగంటి రంగాచార్యులు (రాళ్లపల్లి)

* * *

భక్తి సుధారసంబొలుకు—
భాగవతమ్ము రచించి, సర్వదా,
రక్తిసుధాబ్ధి నీదుచు, మ—రందము
పానముఁ జేసి, మత్తతన్,
శక్తిని మించి। సత్త్వగుణ—
సాధన, బోధనఁజేసి, భక్తులన్,
ముక్తి పథమ్ముఁజూపు, ఘన— పూజ్యుని,
'పోతను' 'రాము,' చిత్రమున్,
యుక్తముగాదె? దర్శకుల—
కుత్తమ మార్గముఁ జూపుపత్రికన్.

డాక్టర్ సమ్మెట శ్రీనివాసరావు (విశాఖపట్నం)

* * *

తేది 19.3.82 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖ చిత్రము 'బమ్మెర పోతన'ఆకర్షణీయముగా ఉన్నది.

అడబాల మరిడియ్యకాపు, అడబాల సీతా మహాలక్ష్మి (దొడ్డిగుంట)

* * *

19.3.82 నాటి పత్రికలో కె. శేషగిరిరావు గారు చిత్రించిన 'పోతన' చిత్రం మీ పత్రికకు ముఖచిత్రమై భాసించింది.పోతనపై ప్రత్యేకంగా ప్రచురించిన వ్యాసాలు సాహితీ ప్రియులకు ఆనందాన్నిచ్చినవి.

ఎస్. నాగమల్లేశ్వరరావు (నెమ్మలూరు)



'బమ్మెర పోతన'గారి ముఖచిత్రాన్ని చూసి చాల ఆనందించాము.

పి.నిర్మల (అనంతపూర్)

* * *

19.3.82 ముఖచిత్రం చాలా బాగున్నది. మహాకవి భక్తపోతన గారి చరిత్ర, భాగవత మహత్మ్యముసమాకంతో వచ్చాయి.

డి. సీతారామచక్రవర్తి, డి. వి. రమణాచార్యులు (వేటపాలెం)

* * *

19.3.82 పత్రిక ముఖచిత్రంగా పోతన చిత్రాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన శేషగిరిరావుగారిని పత్రికాముఖంగా అభినందించ కుండా ఉండలేకపోతున్నాను.

ఎస్. విజయలక్ష్మి (హైదరాబాద్)

* * *

పోతన పంచ శతజయంతుత్సవాల సందర్భంగా మీరు ప్రత్యేకంగా పోతన మహాకవి ముఖచిత్రంతో ఆయనపై ఆధ్యాత్మికమైన వ్యాసాలతో, 19వ తేది ఆంధ్ర సచిత్ర వారపత్రిక అందంగా తీర్చి దిద్దినందులకు మీకు మా అభినందనలు.

ఎల్. పి. చంద్ర, ఉమాపతి, శ్రీమతి సవితాదేవి (ధర్మవరం)

* * *

బమ్మెర పోతన ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక చూచుటకు ముచ్చటగా ఉంది. ఈ ముఖచిత్రమును ఆల్బమ్‌లో చోటు చేశాను.

ఎస్. సాయిపోతన (కళింకోట)

* * *

శ్రీ శేషగిరిరావుగారు వేసిన "బమ్మెర పోతన" చిత్రం (ముఖచిత్రం) మమ్మల్నెంతగానో ఆకర్షించింది. శేషగిరిరావుగారికి ధన్యవాదాలు.

విజయ్‌శ్రీ (ఆదోని)

* * *

భారతదేశంలో
భాగవత చరిత్రను
భాసిల్లిన వ్యక్తి
బమ్మెర పోతనామాత్యులు.

పంచశతజయంతి సందర్భమున 19.3.82 మీ (మా) వారపత్రికకు ముఖచిత్రమై తారలతో తళ తళలాడే పత్రికకు ఈ వారం తెలుగుతల్లి ముద్దు బిడ్డల ముఖాలలో ఆనంద రేఖలు చిందించాయి. కలరు, ఆర్టు చాలా బాగుంది. మీకు మా ధన్య వాదాలు.

పత్తరవు ఇందిరాక్రిష్ణారావు (భీమునిపట్నం)

పూజ్యనీయుడైన బమ్మెర పోతనామాత్యుని ముఖచిత్రంతో వెలువడిన పత్రిక ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఇంత అందమైన ముఖచిత్రం ఇంతకుమునుపెన్నడూ రాలేదు. చక్కగా ఫ్రేమ్ కట్టించుకోడానికి వీలుగా ఉండేటట్లు అందించినందుకు మీకు కృతజ్ఞతలు. ఐదువందల సంవత్సరాలైనా ఆ మహానుభావుని శత జయంతి గుర్తుపెట్టుకుని ఆ సందర్భంగా పత్రికను ప్రత్యేకమైన వ్యాసాలతో వెలువరించడం హర్షదాయకమయిన విషయం. అదనంగా వ్యాసాలు ఉన్నా, మామూలు శీర్షికలన్నిటినీ ప్రచురించడం సంతోషించదగ్గ విషయం.

యు. యు. ఉరుకుందు, బి. నాగరాజా (ఎమ్మిగనూరు)

* * *

ఈ వారం కె. శేషగిరిరావుగారి చిత్రం ముఖ చిత్రంగా వెలువడిన 'బమ్మెర పోతన' అద్భుతం.

ఎస్. ఇందుముఖి (హైదరాబాదు)

* * *

ది. 19.3.82 తేది నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం బమ్మెర పోతన నన్నెంత గానో ఆకర్షించింది.

జోస్యుల రామలింగేశ్వరరావు (సీసలి)

* * *

పోతనగారి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర పత్రిక చూడగానేఎంతో ఆనందించాము. శేషగిరి రావుగారి కుంచె చాలా బాగా చిత్రించింది ముఖ చిత్రాన్ని....పోతనగారి పంచశతజయంతి సందర్భముగా ప్రచురించిన వ్యాసాలు చాలా బావున్నాయి

శ్యాంమోహన్, నార్మన్ (అమలాపురం.)

* * *

19.3.82 మీ (మా) ఆంధ్ర సచిత్ర వార పత్రికముఖచిత్రం 'బమ్మెరపోతన' చాలా రమణీయంగాఉంది. చిత్రకారుడు శ్రీ కె.శేషగిరిరావుగారికి ప్రత్యేకాభినందనాలు.

జి. సాంబశివరావు (నేలకొండపల్లి)

* * *

దైవాంశసంభూతుడైన కవివరేణ్యులు, బమ్మెర పోతన ముఖచిత్రంతో ఈ వారం పత్రిక నూతన కళాకాంతుల శోభితురాలై, తేజోవంతంగా ఉంది. పోతన కవిగార్ని "పంచ శతజయంతి" సందర్భంగా ప్రత్యేక సంచిక తరహాలో రూపొందించిన పత్రికా యాజమాన్యానికి నాహృదయపూర్వక అభినందనలు. పోతనపై పద్యాలు— నాలుగు ఆణిముత్యాల్లా ఉన్నాయి.

పెన్మెత్స సూరిబాబు (హైదరాబాద్)

* * *

పోతన ముఖచిత్రముతో వచ్చిన 19.3.82 సంచికలో కె.కె. రఘునందనగారి 'అమరచిహ్నాలు' కథ చాల బాగుంది. శైలి, కథనం ఎంతో బాగా ఉన్నాయి. ఈ రచయిత గారి కథల్ని ముందు ముందు ఇంకా అందించగలరని ఆశిస్తున్నాను.

ఎస్. నరసింహమూర్తి (టి. బి. డ్యాం)

(66 వ పేజీ చూడండి)


ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938--1972]
శుక్రవారం : 16-4-'82
దుందుభినామ సం. చైత్ర బ. అమావాస్య
సంపుటము 75 : సంచిక 32
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
దేశంలో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడి ప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం : గీత
నటి రూప
(ఫొటో - ...)

లోకం పోకడ :: ఊమెన్





సర్కస్ సింహం అయిష్టంగా కదిలినట్లు స్టూలుమీద నిలబడ్డట్టు బృందావన్ ఎక్స్‌ప్రెస్ బెంగుళూరు సిటీస్టేషన్ పట్టాల మీద నిలబడింది. తిరగబడాలని గర్జించినా చివరికి రింగ్ మాస్టర్‌కి లొంగి చెప్పినచోట నిలబడిన సింహంలా, రొద పెట్టి కీమనంటూ డ్రైవర్ చెప్పినచోట రైలాగింది. ట్రెపీజ్ మీద ఊగే అమ్మాయిలు తమని అందుకోవలసిన తోటివారు అందుకోలేక పోతారేమోనన్న అనుమానంతో పట్టు ఆదుర్దాపడేటట్టు — ప్రయాణీకులు తమని రిసీవ్ చేసుకోడానికి రావలసినవారు రారేమోనని కంగారు పడ్తూ కిటికీలలోంచి బయటికి చూస్తున్నారు.

"వాడు నా క్లోజ్ ఫ్రెండు తప్పకుండా వస్తాడు" అని సన్యాసిరావు వరలక్ష్మికా రోజులో అయిదోసారి భరోసా ఇచ్చాడు. అయితే వరలక్ష్మికి భర్త క్లోజ్ ఫ్రెండ్ అయిన సదరు శ్రీరామ్ రాడన్న అపనమ్మకం గని రాకపోవచ్చునన్న అనుమానంగాని లేవు ఒకవేళ రాకపోతే "ఏదో హోటల్లో దిగవచ్చు" అన్న నిశ్చయం కూడా ఉంది.

ఆ మాట మొదటిసారి మద్రాసు ప్లాట్‌ఫామ్‌మీద, రెండోసారి రైలు ఆర్కోణం స్టేషను దాటుతున్నప్పుడు, మూడోసారి కాట్పాడిలో రైలు ఆగినప్పుడు, నాలుగోసారి బెంగుళూరు ఊస్తువద్ద భర్తకి చెప్పింది. అయిదోసారి వూరుకొంది. కాని భర్త బాధ పాపానికి కాస్త విసుక్కొంది.

సన్యాసిరావు పెట్టె బెడ్డింగ్ దింపి ఆ పైన నాలుగేళ్ళ కొడుకు ప్రసాద్‌ని జాగ్రత్తగా చెయ్యి పట్టుకొని దింపాడు. వరలక్ష్మి చేతిలో బుట్ట పట్టుకొని దిగబోతుంటే హడావిడిగా వచ్చాడు శ్రీరామ్. వచ్చి వరలక్ష్మి చేతిలో బుట్ట అందుకోడానికి చెయ్యి చాచి

"ఆ బుట్ట ఇల్లా ఇచ్చి జాగ్రత్తగా దిగండి" అన్నాడు. వరలక్ష్మి బుట్ట అందించింది.

వచ్చిన మిత్రుడిని చూసి సంతోషించాడు సన్యాసిరావు.

"వచ్చావా" అంటూ చెయ్యి జాచాడు.

"మీ ఆవిడకు అందించు ఆ చెయ్యి" అన్నాడు శ్రీరామ్.

"మా ఆవిడ దిగ్గలదులేవోయ్" అన్నాడు సన్యాసిరావు ఆ ప్రయత్నం చెయ్యకుండా.

"అక్కర్లేదు! వద్దు!" అని సిగ్గు పడుతూ దూకేసింది వరలక్ష్మి ఫీట్సు చెయ్యడం పూర్తయ్యాక సైకిల్ మీద నుంచి దూకే సర్కస్ అమ్మాయి అంత చలాగ్గాను, మరింత అందంగాను దూకింది వరలక్ష్మి.

సన్యాసిరావు కూలీని పిలిచి సామానునెత్తికెత్తి బుట్ట చేతికిచ్చాడు. వరలక్ష్మి ప్రసాద్‌ని ఎత్తుకొంది, జనంలో తప్పిపోతాడని.

"లెట్ మి కారీ హిమ్, నా కివ్వండి" అన్నాడు శ్రీరామ్.

ప్రసాద్ కొత్త మనిషి దగ్గరకు వెళ్ళన్నాడు.

"మా వాడికి కొత్తలే" అన్నాడు సన్యాసిరావు.

"అయితే నువ్వు తీసుకో, ఆడవాళ్ళు

మొయ్యటమేమిటి?" అని శ్రీరామ్ సన్యాసిరావుని మందలించాడు.

సన్యాసిరావు, చేతిలోకి టికెట్లు తీసుకొని ఆ పైన ప్రసాద్ వందుకొన్నాడు.

కూలీలు సామాన్లు ఒకదానిమీద ఒకటి పేర్చుకొని బాలెన్సు చేస్తూ ప్రయాణీకుల ముందు దారి తీస్తున్నారు.

శ్రీరామ్ టాక్సీ మాట్లాడాడు. కూలీ సామాన్లు డిక్కీలో పెట్టి డబ్బు తీసుకొని వెళ్లిపోయాడు. సన్యాసిరావు కూలీని పంపి వచ్చే లోపల టాక్సీ తలుపు తెరిచి పట్టుకొని గౌరవంగా వరలక్ష్మిని, ప్రసాద్‌ని లోపల కూర్చోపెట్టాడు శ్రీరామ్. సన్యాసిరావుని వెనకాతల ఎక్కనిచ్చి తను ముందరఎక్కాడు. నల్లటి ఎంబాసిడర్ టాక్సీలు ఒకదాని వెంట మరొకటి పోతుంటే ఒకదానితోక మరొకటి పుచ్చుకొని నడిచే ఏనుగుల బారు కదిలి నట్టుంది.

టాక్సీ అండర్ బ్రిడ్జి క్రిందనుంచి పోయి మల్లేశ్వరం వైపు తిరిగింది. విడంవేపున దూరంగా కోలాహలంగా సర్కస్ టెంట్ కనిపించింది.

"ప్రస్తుతం వూళ్లో సర్కస్ వుంది" అన్నాడు శ్రీరామ్.

"సర్కస్ అంటే?" ప్రసాద్ తండ్రి నడిగాడు.

"మీ అమ్మ వంటింట్లో చేస్తుందే అది" అన్నాడు సన్యాసిరావు నవ్వుతూ.

శ్రీరామ్ వెనక్కి తిరిగి, "వెధవజోకూ నువ్వూనూ. లక్ష్మిగారూ! ఇతన్ని ఒకటే వెయ్యక ఆలోచిస్తారేం" అన్నాడు.

వరలక్ష్మి ఉలిక్కిపడింది. తనతో తన భర్త స్నేహితులు మాట్లాడటమే తక్కువ! పేరు పెట్టి పలకరించటం ఇంకా తక్కువ!

తన జోకును వెధవజోకని శ్రీరామ్ అన్నందుకు సన్యాసిరావు క్షణం పాటు చిన్నబుచ్చుకొన్నాడు. తన సర్కిల్‌లో వేసుకునే జోకులన్నాంటివే! అయినా శ్రీరామ్ తన క్లోజ్ ఫ్రెండ్, తనని చిన్నబుచ్చాలని వుండదు. అతనికి లేడీస్ గురించి, లేడీస్‌తోను, గౌరవంగా మాట్లాడటం ఓ అలవాటు. హి ఈజ్ ఎగాలంట్.

"సర్కస్ అంటే అక్కడ పెద్ద పులులుంటాయి; ఏనుగులుంటాయి, గుర్రాలుంటాయి. అబ్బాయిలు, అమ్మాయిలు మొగ్గలు వేస్తారు. డాన్స్ చేస్తారు. బఫూన్స్ ఉంటారు. తమాషాలు చేస్తారు; భలేఉంటుంది" అని ప్రసాద్‌కి వివరించాడు శ్రీరామ్.

"నాన్నా! మనం సర్కస్ చూద్దాం"

"మన ఊళ్లో చూద్దాం"

"ఈ ఊళ్లో మీరంతా నేను చెప్పినట్టు చేస్తారు. లెటజ్‌గో, సర్కస్ చూద్దాం!" అని శ్రీరామ్ ప్రామిస్ చేసాడు ప్రసాద్‌కి.

"అల్లాగే" అని అంగీకరించాడు సన్యాసిరావు.

మల్లేశ్వరం నాలుగోమెయిన్ పదిహారో క్రాస్ ఖండించు కొన్నచోట టాక్సీ ఆగింది. శ్రీరామ్ ముందు దిగి వరలక్ష్మి వైపు తలుపు తెరిచి పట్టుకొన్నాడు. వరలక్ష్మి దిగింది. "థాంక్స్" అనలేక సిగ్గుపడింది. సన్యాసిరావు దిగి ప్రసాద్‌ని దింపాడు. డిక్కీలో సామాన్లు దింపుకొన్నాడు, టాక్సీకి డబ్బు ఇచ్చి పంపించాడు.

"రండి. రండి! ఎన్నాళ్ళకి చూసాను" అంటూ శ్రీరామ్ భార్య అతిథులకెదురువచ్చి ఆహ్వానించింది.

ఇంటిముందర వరండాకి ఉన్న గ్రిల్ తలుపుల్లోంచి బోనులోకి వెళ్తున్నట్టు లోపలికి వెళ్లాడు సన్యాసిరావు సకుటుంబంగా.

అతిథులు స్నానాలు చేసేసరికి శైలజ టేబుల్‌మీద వంటకాలు సర్దింది, శ్రీరామ్ కుర్చీలు వేసి, ప్లేట్లు పెట్టి మంచినీళ్లు పెట్టాడు.

శ్రీరామ్ ఒక కుర్చీ లాగి అందులో వరలక్ష్మిని కూర్చోమన్నాడు.

"మేము, వదినగారు తరువాత తింటాం" అంది వరలక్ష్మి.

"తను తరువాత తింటుంది వై; ప్రసాద్‌కి అన్నం పెట్టాలి కదా!" అన్నాడు సన్యాసిరావు.


"శైలు మనతోనే తింటుంది. మీ ప్రసాద్ మీ ఇద్దరి మధ్య వేసిన ఎత్తు కుర్చీలో కూర్చుంటాడు. మీరు రండి లక్ష్మిగారు" అన్నాడు శ్రీరామ్.

వరలక్ష్మికి తప్పలేదు. శ్రీరామ్ చూపించిన స్థలంలో వచ్చి నిలబడింది. అప్పుడు శ్రీరామ్ తను అంతకుముందు వెనక్కి ఈడ్చిన కుర్చీని దాని స్థలంలోకి తోసాడు. వరలక్ష్మి కూర్చుంది. శ్రీరామ్ ప్రసాద్‌ని ఎత్తుకుర్చీలో కూర్చోబెట్టాడు. సన్యాసిరావు ప్రసాద్ పక్కన కూర్చున్నాడు.

"రా శైలూ!" అని భార్యని పిలిచి ఆమెకు కూడా కుర్చీలాగి పట్టుకొని సహాయం చేసాడు శ్రీరామ్. ఆ పైన తను కూర్చున్నాడు.

తనకు శ్రీరామ్ చేసిన గౌరవం తన భర్త శైలజకి చేసుండాల్సింది అనుకొంది వరలక్ష్మి. బుద్ధావతారంలా ముందు కుర్చీలో స్థిరపడిన భర్తను శ్రీరామ్‌తో పోల్చి చూసుకొని సిగ్గుపడింది.

"మీ అబ్బాయికి నాలుగేళ్లు వచ్చేవరకు



స్త్రీలు, పిల్లలు ముందు

మాకు చూడటమే పడలేదు అన్నయ్యగారూ!'' అంది శైలజ మాటల్లో సన్యాసిరావుతో.

శైలజ తనని పరుస పెట్టి పలకరించినందుకు సన్యాసిరావు మురిసిపోతూ—

''అందుకే మీ అల్లుడిని మీకు చూపించి పోద్దామని వచ్చాం. రామం తొందరగా ఓ ఆడపిల్లని కనివ్వై. అఫ్‌కోర్సు కనేది నువ్వుకాదు, చెల్లాయి గారనుకో. ఆవిడ చేత కనిపించెయ్యి. క్లోజ్ ఫ్రెండుతో వియ్యమందాలని నాకు సరదాగా ఉంది'' అన్నాడు.

వరలక్ష్మి నవ్వింది. ఇటువంటి నాటు జోక్స్ నచ్చని శ్రీరామ్ ముఖం ఇబ్బందిగా పెట్టాడు. అతని ముఖం చూసి 'నవ్వడం తప్పు కాబోలు' అని వరలక్ష్మి నవ్వు ఆపుకొంది.

ఆ రోజు మొదలు శ్రీరామ్ ప్రతి విషయంలోను ''లేడీస్ అండ్ చిల్డ్రన్స్ ఫస్ట్'' అంటూ హడావిడి చెయ్యడం, ''ఆడవాళ్ళు శ్రమపడకూడదు'' అంటూ గిన్నెలు సర్దటం, తియ్యటం, భార్యను, తనను కూర్చోబెట్టి కాఫీలు అందించటం చూసి వరలక్ష్మి ముచ్చట పడింది.

భార్య నెత్తిమీద పెట్టె పెట్టి చేతులూపుకొంటూ ముందు నడిచే భర్తల్ని తమ ప్రాంతపు రైలు స్టేషన్లలో చాలా మందిని చూసిన వరలక్ష్మి, ''సిటీవాళ్ళకున్న నాజూకు, మర్యాదా, మన్నన మరోచోట కనిపించవు'' అనుకొంది.

సన్యాసిరావు, వరలక్ష్మి తమ భేదాభిప్రాయాలు వ్యక్తపరిస్తే శ్రీరామ్ వరలక్ష్మిని సమర్థిస్తూ వచ్చాడు. తన మాట భార్య కాదంటే —

''యూ ఆర్ రైట్ డియర్!'' అంటూ శ్రీరామ్ శైలకు పక్షం అయ్యేవాడు.

ఒకటి రెండుసార్లు క్లోజ్ ఫ్రెండ్ అయిన శ్రీరామ్‌ని సమర్థించబోయి సన్యాసిరావు ఫూల్ అయ్యాడు, శ్రీరామ్ శైలజ పక్షం అవడంతో.

''అడవి మనుష్యులు, ప్రమాదం వస్తుందంటే చాలు స్త్రీలను పిల్లలను పోలీసుల ఘాతకాలకి వదిలిపెట్టి అడవుల్లోకి పారిపోతారు. తమ స్త్రీలను ప్రాణాలని ఒడ్డి అయినా రక్షించుకోవాలన్న జ్ఞానం ఉండదు'' అని శ్రీరామ్ ఓసారి ట్రైబల్స్‌ని విమర్శించాడు.

''ప్రమాదాన్ని రుచి చూడటానికి కూడా లేడీస్ అండ్ చిల్డ్రన్‌కి వాళ్ళు ఫస్ట్ ఛాన్స్ ఇస్తారు'' అని సన్యాసిరావు నవ్వాడు. ఆ వెర్రినవ్వు భర్త బైతుతనం బయట పెట్టినట్టుగా సిగ్గుపడి వరలక్ష్మి, తల వంచుకొంది.

శ్రీరామ్ అన్ని పర్‌ఫెక్ట్ టైమింగ్‌తో నీట్‌గా నైపుణ్యంతో చేసే సర్కస్ ఆర్టిస్టులాగాను, భర్త ఏదీ సరిగా చెయ్యలేక వెర్రి నవ్వులు నవ్వుతూ నవ్వుల పాలయ్యే బఫూన్ లాగాను వరలక్ష్మికి కనిపించారు. భర్త శక్తి మీద నమ్మకంతో బల్లకానుకొని భర్త కత్తులు విసురుతుంటే నిబ్బరంగా నిలబడే సర్కస్ సానిలాగా శైలజ, ''నాకేమన్నట్టు నా భర్త నా గురించి పూర్తి శ్రద్ధ వహిస్తాడు'' అన్నట్టు నిశ్చింతగా ప్రవర్తిస్తుంటే, భర్త ఏ తెలివితక్కువ మాట నిప్పుడు వదుల్తాడో అని భయంతో తను ప్రవర్తిస్తోంది!

ఫిబ్రవరి నెల అవటంతో పగలు కూడా చిరు చలిగా ఉండి ఊరంతా చూడటానికి ఉపకరించింది, అలుపు లేకుండా చేసి.

''రేపు ఆదివారం వెళ్దాంవై'' అన్నాడు సన్యాసిరావు.

బొగ్గుగనుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు క్రొత్త పరికరం!

పశ్చిమ జర్మనీలోని సీమెన్స్ సంస్థ వారు బొగ్గు గనులలో అగ్ని ప్రమాదాలను అరికట్టగల క్రొత్త ఎలక్ట్రానిక్ పరికరాన్ని తయారు చేశారు. బొగ్గు గనులలో మీథేను కార్బను మోనాక్సైడ్ వాయువుల వలన అగ్ని ప్రమాదాలు ఏర్పడుతుంటాయి — గనుల్లో వాయువుల పరిస్థితిని ప్రతి పది సెకన్లకొకసారి ఈ పరికరం తెరపై చూపుతుంటుంది. అగ్ని ప్రమాదాన్ని కలిగించే వాయువులు ఏర్పడిన వెంటనే ఈ యంత్రానికి అమర్చబడిన ఆటోమేటిక్ అలారం మోగుతుంది. ప్రమాదాన్ని అరికట్టడానికి వెంటనే తగిన చర్యలను తీసుకోడానికి వీలవుతుంది.

"అప్పుడేనా!" అంది శైలజ.

"మేము మూడోతారీకున వచ్చాం. ఇవాళ ఏడు. ఇంకా వుండి మిమ్మల్ని ఇబ్బంది పెట్టడమా!" అన్నాడు సన్యాసిరావు.

"ఇబ్బంది లేదు ఇట్ ఈజ్ ది ప్లెజర్" అన్నాడు శ్రీరామ్.

"మాకు స్వంత పుట్టింట్లో ఉన్నంత సుఖంగా ఉంది. ఆయనకి అత్తవారింట్లో ఉన్నంత ఘనంగా మర్యాదలు జరుగుతున్నాయి. కాని మా యింటికి స్నేహితుల్ని కావలా పెట్టి వచ్చాం. వాళ్ళని చెర విడిపించాలి వెళ్ళి. రేపు బస్సులో మెడ్రాస్ వెళ్ళి అక్కణ్నుంచి వెళ్తాం. మరోలా అనుకోకండి" అని సర్ది చెప్పింది వరలక్ష్మి.

"ఓకే! అయితే ఇవాళ ప్రసాద్‌కి సర్కస్ చూపిద్దాం" అన్నాడు శ్రీరామ్.

ప్రసాద్ "బలే బలే" అని గెంతాడు.

ఆ రోజు 1981 ఫిబ్రవరి 7వ తారీకు శనివారం. మూడు గంటల ముప్పయి నిముషాలకి ప్రదర్శనకి బయల్దేరారు. ఇంటి వాళ్ళ "పిల్లల్ని పంపించమూ?" అని అడిగారు.

"పంపించమనవై" అన్నాడు సన్యాసిరావు.

"ఇతర్ల పిల్లల్ని తీసుకు వెళ్ళటం పెద్ద రెస్పాన్సిబిలిటీ. పైగా మనమే అయితే రెండు ఆటోల్లో వెళ్ళి రావచ్చు, వాళ్ళు కూడా వుంటే బస్సుల్లో వెళ్ళాలి. కన్వీనియంట్ బస్సులు లేవు. చచ్చేలా పడవాల్సి వస్తుంది" అని శ్రీరామ్ సుముఖత చూపించలేదు.

వీళ్ళు వెళ్ళేసరికి ఒంటిగంట ఆట విడిచిపెట్టలేదు. శ్రీరామ్ టిక్కెట్లు కొన్నాడు. మూడు గంటల నలభై అయిదు నిముషాలకు ఆట వదిలారు. లోపలున్న వాళ్ళని బయటికి రానీయకుండా బయట ఉన్న జనం అడ్డుపడుతున్నారు. ఉన్నది ఒకటే మార్గం. పైగా ఆ రోజు స్కూలు పిల్లలకి కన్సెషన్ ఇచ్చిన సందర్భంగా చాలా మంది పిల్లలు వచ్చారు.

"పిల్లలకి దారి వదలండి" అని శ్రీరామ్ గట్టిగా కోపంగా అరిచాడు. విన్నవాళ్ళు కొందరు దారిచ్చారు.

పది నిముషాల్లో రష్ తగ్గింది. శ్రీరామ్ వాళ్ళు దేదీప్యమానంగా వెలుగుతున్న దీపాల్ని చూస్తూ డేరాలో ప్రవేశించారు. శ్రీరామ్ కొన్న టికెట్లు గాలరికి రంగస్థలానికి మధ్య ఉన్న తరగతివి.

స్త్రీలు, పిల్లలు ముందు

సన్యాసిరావు కూ క్స్ బోయ్, "లేడీస్ అండ్ చిల్డ్రన్ ఫస్టు" అన్నాడు శ్రీరామ్‌ని అనుకరిస్తూ.

వరలక్ష్మి భర్తకేసి చురుకుగా చూసింది. సన్యాసిరావు ఓ వెర్రి నవ్వు నవ్వాడు.

వరలక్ష్మి సన్యాసిరావు ప్రసాద్‌ని మధ్యలో పెట్టుకొని కూర్చున్నారు. వరలక్ష్మి పక్కన శైలజ, శైలజ పక్కన బయటకు పోయే దారి నానుకొని ఉన్న కుర్చీలో శ్రీరామ్ కూర్చున్నారు. వాద్య సంగీతం ఆహ్లాదకరంగా వినిపిస్తోంది.

ప్రదర్శన పులులతోను, సింహాలతోను మొదలైంది. ప్రసాద్ భయం భయంగాను ఇష్టంగాను సర్కస్ చూడటం మొదలు పెట్టాడు. బాగా భయం వేస్తే తండ్రి చెయ్యి గట్టిగా పట్టుకొన్నాడు, తండ్రి రక్షణలో తనకే ప్రమాదము రాదన్న నమ్మకంతో.

> **'యాన్టిజమ్'**
>
> ఈ చీమలింకా
> రాజు రాణీకోసం
> ఒళ్ళు హూనం చేసుకుంటున్నాయి
> ఫ్యూడలిజం బూజుల్ని
> దులపలేక పోతున్నాయి.
>
> — మార్గశీర్ష

ఆరు గంటల పదిహేను నిముషాలకి ప్రదర్శన చివరి అంశంలోకి వచ్చింది.

"లేడీస్, జంటిల్ మెన్ అండ్ చిల్డ్రన్, దిస్ ఈజ్ అవర్ లాస్ట్ ఐటమ్ అండ్ వన్ ఆఫ్ అవర్ వెరీ డేరింగ్ ఆక్ట్స్. ట్రెపీజ్ ఇన్‌ద డార్క్‌నెస్" అని ప్రకటించారు.

సన్యాసిరావు వాళ్ళ వెనకాతల కూర్చున్న హెడ్‌మాస్టరులాకాయన, "ప్రదర్శన పూర్తయ్యాక ఒక పట్టాన బయట పడలేం, పదండి పోదాం" అని పిల్లల్ని లేపి బయల్దేరదీసాడు. పిల్లలు అయిష్టంగా కదిలారు.

ఆర్టిస్టులు వల మీదనున్న నిచ్చెనద్వారా ఉయ్యాలలు జేరుకొన్నారు. డేరాలో లైట్లు ఆర్పేసారు. స్పాట్ లైట్ వేసారు. అనంతాకాశంలోని అంధకారంలో అలవాటుగ పయనించే తారల్లాగా ఆ చీకట్లో సర్కస్ తారలు లక్ష్యం తప్పక గమ్యాలని చేరుకొంటున్నారు. ప్రేక్షకులు ఉగ్గబట్టుకు ఆ ప్రదర్శన చూసారు.

ప్రదర్శన ముగిసింది లైట్లు వెలిగాయి. ఆర్టిస్టులు కిందికి దిగి వంగి నమస్కరించారు. జనం బయటకు పోవడానికి లేచారు!

బాండ్ వాయిస్తున్నచోట డేరా పై భాగంలో మంటలు లేచాయి!

"బెంకి! బెంకి!" అని అరిచారెవరో.

"ఫైర్! ఫైర్!"

"మంటలు! మంటలు! మనవేపే వ్యాపిస్తున్నాయి. లెటజ్ గెట్ ఔట్!"

జనం కంగారు పడ్డారు! అందరూ నిష్క్రమణవైపు పడబోయారు. తోపిడి మొదలైంది. ఉన్నది ఒకటే ద్వారం. ఆ ద్వారం బయట తరువాత ఆట చూడటానికి వచ్చిన జనం అడ్డంగా నిలబడి లోపలికి పోవడానికి నిరీక్షిస్తున్నారు.

జనంలో భయం అలుముకొంది. ఒకటే ధ్యేయం అందరిదీ, వీలాగో అలా ప్రమాదం నుంచి బయట పడాలి! రంగస్థలానికిదగ్గరగా ఉన్న వాళ్ళు ప్రమాదానికి దగ్గరగా ఉన్నారు. కాలిన భాగాలు కూలి మీద పడటానికి సిద్ధంగా ఉన్నాయి. కుర్చీలమీద నుంచి దాటుకొంటూ ప్రాణాలు రక్షించడం కోసం జనం పరిగెత్తుకొచ్చారు. అల్లకల్లోలం చెలరేగింది.

శ్రీరామ్, సన్యాసిరావు, శైలజ, వరలక్ష్మి, ప్రసాద్‌లేచి నిలబడ్డారు. ఇంతలో వారిముందు జనం ఒక కెరటంలా వచ్చి మీదపడి వీళను తొక్కుకుంటూ తోసుకొంటూ దాటి గుమ్మం వైపు వెళ్ళారు. తోపిడిలో వీళు చల్లాచెదురయ్యారు.

సన్యాసిరావు "ప్రసాద్" అని అరిచాడు. జవాబు లేదు. కుర్చీమీద నిలబడి చూడబోయాడు. జనం సన్యాసిరావును కిందకి పడదోసారు. మీద నుంచి జనం పరుగెత్తే లోపల లేచి నిలబడగలిగాడు.

అంతా అయిపోయింది! ప్రసాదు అందరి కాళ్ళకింద పడి నలిగిపోయి వుంటాడు! గుండెల్లో గుబులు దుఃఖం పెలుబికింది. ప్రసాద్ లేకుండా తను బయటికి వెళ్ళినా బతకలేడు తను. ప్రసాద్‌ని వెతకాలి, రక్షించుకోవాలి, ఇంకా ప్రాణాలతో ఉంటే! సనాస్యి

రావుకి తెగింపు వచ్చేసింది. జనాన్ని నెట్టుకొంటూ తాము ముందు కూర్చున్న చోటుకి జనప్రవాహానికి ఎదురీదుతూ వెళాడు.

అద్భుతం కొద్దీ ప్రసాద్ రెండు కుర్చీల మధ్య ఏ ప్రమాదానికి గురి కాకుండా నిలబడి వున్నాడు. వణుకుతున్న ప్రసాద్‌ని ఎత్తుకొని గుండెలకానించుకొన్నాడు. ఆ క్షణం కలిగిన ఆనందం అతను ఎప్పుడూ పొందలేదు. ప్రసాద్ తండ్రిని చూసి బావురుమని ఏడ్చాడు.

సన్యాసిరావు ప్రసాద్ నెత్తుకుని ఎగ్జిట్ వైపు నడుస్తూ, అక్కడో చోట, జనానికి పక్కగా నక్కి ఏడుస్తున్న వరలక్ష్మిని, బెంగగా మొగుడికోసం కలియజూస్తున్న శైలజని చూసాడు.

"ప్రసాద్! ఏమండీ!" అని అరిచింది వరలక్ష్మి ఆనందంగా.

"ఆయన కనిపించారా?" అని అడిగింది శైలజ.

"లేదు. నేను వెతుకుతాను. ముందర మిమ్మల్ని సురక్షిత ప్రాంతానికి జేరుసాను. స్త్రీలని పిల్లలని ప్రమాదానికి వదిలేస్తే శ్రీరామ్ లైక్ చెయ్యడు. అతను నా క్లోజ్ ఫ్రెండ్. అతని కిష్టంలేని పని చెయ్యను" అంటూ సన్యాసిరావు వరలక్ష్మితోను, శైలజతోను, ప్రసాద్‌తోను బయటకి నడిచాడు. డేరా బయట పడ్డాక కాస్త ప్రపంచం కనిపించింది. డేరా చుట్టూ ఇనుప కటకటాల ఆవరణ, దానికి మళ్ళీ ఒకటే గేటు. ఆ గేటుకి అడ్డంగా జనం, తరువాతి ఆట చూడటానికి వచ్చిన జనం, మంటలు చూసి సహాయం చెయ్యడానికి పోగవుతున్న జనం, చోద్యం చూద్దామని వచ్చిన జనం! లోపలి జనం, బయటకి పోలేకుండా బయటి జనం!

పక్కింటి పిల్లల్ని తీసుకురానందుకు సన్యాసిరావు సంతోషించాడు. చివరలో లేచి వెళ్ళిపోయిన స్కూలువాళ్ళు అదృష్టవంతులు అనుకొన్నాడు. ఈ ఆలోచనలతో సన్యాసిరావు బుర్ర చురుకుగ పని చేసింది. గేటు నుంచి కాక వేరే వైపుకు దారి తీసాడు ప్రసాద్‌ని ఎత్తుకొనే. ఆ సమయంలో లైట్లు పోయాయి. వెంగుటూరులో ఆ ప్రాంతం అంతా అంధకారంలో మునిగి పోయింది. కాగడాలా వెలుగుతున్న డేరా వెలుగునిస్తోంది బయట జనానికి.

"మీరు చీరలు గోచీ పోసుకొని ఈ కట కటాలు దూకాలి. సిగ్గుపడటానికి సమయం కాదు. మోకాళ్ళ మీదకి ఎగకట్టండి" అన్నాడు సన్యాసిరావు. ప్రసాద్‌ని వరలక్ష్మి చేతికిచ్చాడు.

శైలజని అమాంతం ఎత్తుకుని కట కటాల మీదకి ఎగబాకించాడు.

"దూకండి!" కమాండర్ లాగా ఆజ్ఞాపించాడు సన్యాసిరావు. శైలజ దూకింది. ప్రసాద్‌ని కటకటాల మీదకి ఎక్కించి, అటువైపునున్న శైలజని అందుకోమన్నాడు. శైలజ అందుకొంది. తరువాత వరలక్ష్మిని దాటించాడు.

శ్రీరామ్‌ని వెతకాలి. అతనెక్కడో స్త్రీలకి, పిల్లలకి సహాయం చేస్తూ ఉండిపోయి ఉంటాడు. సన్యాసిరావు ఊపిరి పీల్చుకొని చుట్టూ చూసాడు. సన్యాసిరావు వాళ్ళని చూసి చాలామంది కటకటాల మీదకి ఎక్కి దూకటం మొదలు పెట్టారు. దాటుతున్న వారంతా పెద్దవాళ్ళు, పురుషులు! అంటే స్త్రీలు, పిల్లలు? లోపలున్నారన్నమాట!

సన్యాసిరావుకి వీరావేశం వచ్చింది. జేబులోంచి చిన్న తాళం చెవుల గుత్తి తీసి దాంట్లో వున్న చాకును లాగాడు ఆ చాకుతో డేరా చించాడు. లోపలి దృశ్యం వళ్ళు గగుర్పొడిచేలా వుంది.


కాలిపోతున్న పిల్లలు, స్త్రీలు. జనం కాళ్ళకింద నలిగిపోయిన పిల్లలు, తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఏడుస్తున్న పిల్లలు, ఒంటరిగావచ్చి చిక్కడిపోయిన స్కూలు పిల్లలు. జ్యోతుల్ని వెలిగించే అగ్ని ఎన్నో ఇండ్ల దీపాలని ఆర్పేస్తూ ప్రచండంగా భీభత్సంగా మండుతోంది!

సన్యాసిరావు చేతికందిన ఇద్దరు పిల్లల్ని చెరో చంకన ఇరికించుకుని కటకటాలమీదుగా వరలక్ష్మికి, శైలజకి అందించాడు. సన్యాసిరావు పాతిక ట్రిప్పులు వేసాడు. మంటలు చివరిదాకా వచ్చేసాయి. పోలీసులు వచ్చారు. అటువైపునున్న జనాన్ని ఖాళీచేయించారు. వరలక్ష్మి, "మా ఆయన లోపల ఉన్నారు" అని చెప్పింది కదలనన్నట్టు.

"మేం చూసుకొంటాం" అన్నారువాళ్ళు. దార్నపోయే వాహనాలని ఆపి జనాన్ని ఎక్కించి పంపించెయ్యడం మొదలుపెట్టారు. శైలజ ఓ స్కూటర్ వెనకాతల, వరలక్ష్మి ప్రసాద్‌లను ఓ స్కూటర్ వెనకాతల ఎక్కించారు.

సన్యాసిరావు ఇరవై ఆరోసారి లోపలికి ప్రవేశించాడు. డేరాలో మంటల మధ్య ఒంటరిగా స్కూలు యూనిఫామ్‌లో భయంతో బిగదీసుకొని పోయిన పాప కనిపించింది. సన్యాసిరావు కొంచెం లోపలగావెళ్ళి ఆ పిల్లని రక్షించడంలో ఆతనిబట్టలు అంటుకొన్నాయి. దాన్ని లెక్కచెయ్యకుండా పాపని కటకటాల అవతల ఉన్న పోలీసుల కందించాడు. ఆ తరువాత తను ఎక్కాడు. ఆ ఇనప కటకటాల ఆవరణ మనుష్యుల బరువుకి కూలిపోయింది.

స్పృహవచ్చేసరికి ఆస్పత్రిలో ఉన్నాడు. ఎదురుగా స్టూలు మీద వరలక్ష్మి కూర్చుని ఉంది.



"ప్రసాద్ ?" అని నీరసంగా ప్రశ్నించాడు సన్యాసిరావు.

"క్షేమంగా శైలజగారి దగ్గరున్నాడు" అని చెప్పింది వరలక్ష్మి.

"శ్రీరామ్ ?"

"ఆయనా క్షేమమే !" ప్రైవేట్ బల్క్స్‌ని విమర్శించిన శ్రీరామ్ ముందు తన క్షేమం చూసుకొన్న విషయం గుర్తుకు వచ్చింది వరలక్ష్మికి.

తాము ఇంటికి ఎలా చేరుకున్నారో, వాళ్ళని పోలీసులు ఎలా ఉండనివ్వలేదో చెప్పింది.

"పోలీసులు మంచి పని చేసారు మిమ్మల్ని ఇంటికి జేర్చిన పుణ్యాత్ములకి థాంక్స్ చెప్పాలి" అన్నాడు మనస్ఫూర్తిగా సన్యాసిరావు.

"అందరు మగ వెధవల్ని నమ్మి స్కూటర్ ఎక్కి రావటమేనా ?" అని శ్రీరామ్ తనని, శైలజని అతను మర్యాదా మన్ననా మరిచి పోయి కేకలు వెయ్యటం వరలక్ష్మికి గుర్తుకు వచ్చింది.

స్త్రీలు, పిల్లలు ముందు

"కనీసం తనతో ఆడవాళ్ళున్నారని, వాళ్ళని క్షేమంగా ఇంటికి జేర్చాల్సిన బాధ్యత ఉందని తట్టలేదా అతనికి, "నా నుంచి దూరం అయ్యారుగాని లేకపోతే మీకు ఎవరి స్కూటర్లో పడ్తే వాళ్ళని ఎక్కి రావల్సిన పరిస్థితి రానిద్దునా ?" అని శ్రీరామ్ సన్యాసిరావుని విసుక్కున్నట్లు వరలక్ష్మి చెప్పలేదు సన్యాసిరావుకి.

"మీ క్లోజ్ ఫ్రెండ్ ఇంటిదాకా ఆగకుండా పరిగెత్తాడు. ఇంటి దగ్గరగాని అతనికి భార్య, స్నేహితుడి భార్యా పిల్లలు గుర్తుకు రాలేదు" అని కూడా చెప్పలేదు.

"ముందర సన్యాసిరావుగారి గురించి వాకబు చెయ్యండి" అని శైలజ అంటే అప్పుడు గాని శ్రీరామ్ ఆ విషయం పట్టించుకోలేదు.

గాయపడినవారిని, మృతులైనవారిని ఏ ఆస్పత్రికి తీసికెళ్లారో తెలుసుకుని కొందర్ని మిలిటరీ క్యాంప్‌లోని కె.సి జి కి జేర్చారని విని ముందర అక్కడ వెతికారు సన్యాసిరావు కోసం అతని వాళ్ళు. అదృష్టం కొద్దీ వాళ్ళకతను అక్కడే కనిపించాడు. ఎంతమందికో ఎన్ని చోట్ల తిరిగినా కావలసినవారు కనిపించ లేదుట. వందల సంఖ్యలో స్త్రీలు, పిల్లలు చనిపోయారుట అని విన్న వరలక్ష్మి భర్తకి ప్రమాదం జరిగినా బ్రతికి బయట పడ్డందుకు సంతోషించింది.

"నా క్లోజ్ ఫ్రెండ్ ఎంతో మంది స్త్రీలకి, పిల్లలకి సాయం చేసి క్షేమంగా ఇంటికి జేరుకొన్నాడన్న మాట" అన్నాడు సన్యాసిరావు. ఆపైన "నాకేదీ సరిగ్గా చెయ్యటం రాదు. అతను అన్నీ పర్‌ఫెక్ట్‌గా చేస్తాడు" అన్నాడు.

తనకి పూర్వం మనసులో కలిగిన తప్పు భావం భర్త నోట్లో నుంచి వస్తుంటే "కాదు" అని అతన్ని వారించలేక అవునన్నట్టు ఏడిచిన నయనాలతో తలూపింది వరలక్ష్మి.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వెంకట్ — ఉరవకొండ

ప్రేమానురాగాలు వ్యక్తి సంపాదన మీదా, సమాజ పరిస్థితుల మీదా వేటి మీద ఎక్కువగా ఆధారపడి వుంటాయి ?

వ్యక్తి సంపాదన మీదా, సమాజపు పరిస్థితుల మీదా ఆధారపడి ఉంటూ ఊగేవి ప్రేమానురాగాలు. కాదు. అవసరావసరాలు ! వ్యక్తి సంస్కారం మీద ఆధారపడి వుంటాయి అవి.

మానవ జీవితం శాశ్వతం చేయ లేని దేవుడు మనిషికిచ్చిన వరం ఏమిటి?

మృత్యువు! ముగింపు లేకుండా సాగిపోతూనే వుంటే— ఈ జీవితాన్ని భరించగలరా? వూహించి చూడండి!

పి. డి. — పెకసెట్స్పాలెం

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆమె పెళ్లికి ఒప్పుకొంది. మా ఇరువురి తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. అన్నీ అయ్యాయి. ఇక పెళ్లి నాల్గు రోజులు వుండనగా నా మనస్సు మారి పోయింది...

చూశారా ? చూశారా? పై పెద్ద 'క్షణం క్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అంటారు. క్రియ మీది, పేరు మాది! అన్యాయం.

జి. ఎస్. ఆర్. — నేలకొండపల్లి

ఆడది ప్రకృతి లాంటిదంటారు. మరి మగవాడు ?

ప్రకృతిని చూసి మురిసి పోయే అర్భకుడు అందామా ?

హెచ్. వి. ఎమ్. — హైదరాబాదు

ఆనందం పంచుకోమంటారే గాని, డబ్బు పంచుకోమనరేం ?

ఆనందం పంచుకుంటే — రెట్టిస్తుంది. దుఃఖం పంచుకుంటే— సగం అవుతుంది. డబ్బు పంచుతే— దాయాదులే తయారవుతారు.

విజేంద్ర — ఆదోని

కూకటి వేళ్ళు అనే నవలను ముగించడమే మా జీవితాశయం అని ఎక్కడో చదివినట్టు గుర్తు. ఆ నవల ఎక్కడిదాకా వచ్చింది ?

'కూకటి వేళ్ళు' ఎక్కడిదాకా వచ్చింది? అనే పలకరిస్తారు నన్ను ఆర్. ఎస్. సుదర్శనంగారు కూడా ! రాస్తున్నాను.

ప్రశ్నలు వేయడం సులభమా ! జవాబులు చెప్పడమా ?

ప్రశ్నలు వేయడమే కష్టం... ఏంవెయ్యాలి? అన్న మీమాంస వుంటుంది. జవాబుకేముంది ? ఏదైనా చెప్పవచ్చు.

వై. పి. ఎల్. — పెండేకల్లు

రచయితలు రచయిత్రులు సృష్టిస్తున్న పాత్రలన్నీ ఒకేసారి నిద్ర లేస్తే?

అంతా వెళ్లి సంపాదకుల కాళ్ల మీద పడతారేమో! రక్షించుమని.. అయనే ఆపగలడు కనుక !

జి. కె. ఎస్. కె. — కుప్పం

పలుగురి చేత సెబాష్ అనిపించుకోవాలంటే ఎటువంటి కార్యాలు సాధించాలి?

ఎలాంటివి సాధించినా అంతా సెబాష్ అంటారన్న ఆశ వుండకూడదు. పదిమంది అవునసే వాళ్ళు వుంటే ఎప్పుడూ పది మంది కాదనే వాళ్ళూ వుంటారు.

వేణి — విజయవాడ

కొన్ని పువ్వులు దేవుడి పూజకు గాని కనీసం జడలోకి కూడా ఉపయోగపడకుండా రాలిపోతూ వుంటాయి.

చూడు చిట్టి తల్లీ. ఆడ పిల్ల పువ్వనీ, వివాహం చేసుకోడం, పిల్లల్ని కనడం ఆమె జీవితానికి సార్థకత అనీ అనుకోడం— చాలా అర్థం లేని పని. ఆడ పిల్ల ఈ రోజు ఏ మగవాడికీ తీసిపోని రీతిగా— రూపొందింది. ఆమె కిష్టమైతే పెళ్లి చేసుకుంటుంది. లేదా ఆర్థికంగా తన కాళ్లపై తాను నిలబడి సుఖంగా బ్రతుకుతుంది. పుట్టిన ప్రతి పువ్వూ పూజాకుసుమం, అనుభవైకవేద్యం లాంటి మాటలు మానేయండి. ఆడ పిల్లల్ని వ్యక్తులుగా మనమే అనుకోకపోతే ఎలా ?

బి. వి. డి. డి. — అరసవల్లి

ఆరుద్ర పురుగు రంగు అంటే ?

అందమైన ఎరుపు!

ఎమ్. కె. ఆర్. — విశాఖ

మంచి వాడు అనిపించుకోడానికి ఒక సామాన్యుడు చేయగల్గిన దంతా చేసి, సమాజంలో అడుగడుగునా వినిపించే, కనిపించే చెడు కోసం ఆలోచిస్తూ పది సంవత్సరాలుగా తల నొప్పితో బాధపడుచూ జుట్టు పీకుట్టుకున్నాను. ఈ రోగానికి మందేమైనా చెప్తారా ?

ఏం లేదు! ఒక్క పదేళ్ల బాధకే ఆలోచనకే మీలా అయిపోతే దేశంలో నూటికి అరవై మందికి నున్నటి గుండు వుండాలి ? అంచేత అసలు కారణం ఏ విటమినుల లోటో, డాక్టర్ని అడగండి.

టి. వి. ఎస్. ఆర్. — ఇల్లెందు

మీరు పరమ గయ్యాళి కారని నా స్నేహితుడు, కాదని నేను వాదించుకుంటున్నాం. ఎవరు కరెక్టు ?

వాదించుకోకండి? మీ స్నేహితుడే రైటని నా అనుమానం ! (కాస్తైనా గయ్యాళితనం లేకపోతే ఆడదానికి అందం లేదంటారు పెదరావు)

పి. ఆర్. బి. — పత్తిపల్లి


వాట్ ఈజ్ దపురి?


దట్ మనీ యు డిమాండ్ టు మారి ఎ గిరల్!

మధు — కొటాల

అమ్మాయి చిరునవ్వులకు లొంగని మగవాడు ఇండియా మొత్తం మీద దొరకడు. మరి మగవారు నవ్వితే, నవ్వరు సరికదా, మూతి మూడు వంకరలు తిప్పుకుంటారెందుకు !

పళ్లికిలించే మగవాడిని ఏమని గౌరవించాలి ? పలకరింపుగా నవ్వడం వేరు, ఆడ దాని చూడగానే పళ్లికిలించడం వేరు. తెలియని ఆడదాని చిరునవ్వులో అందం వుంటుంది. తెలియని మగవాడి నవ్వులో అల్పత్వం కనిపిస్తుంది. ●





అర్హత

శ్రీమతి ప్రాళ్ల సీతాదేవి

"రాధా! ఈ నెల జీతంలో వందరూపాయలు తరిగిందే?" చేతిలో వున్న నోట్లను లెక్కపెట్టుకుంటూ అడిగాడు శంకరం.

రాధ క్షణకాలం భర్తవేపు చూసి తలొంచుకుంది. ఇటువంటి ప్రశ్న వస్తుందని ముందే వూహించింది! భర్త ఈ ప్రశ్న వేస్తే ఏటువంటి జవాబు చెప్పాలో కూడా ఆలోచించి వుంచుకుంది! కానీ తీరా శంకరం అడిగేసరికి ఏదో జంకు కలుగుతోంది. నోట్లోంచి ఒక్క మాట కూడా రాలేదు.

"నిన్నే అడిగేది? ఏమయింది మిగతా డబ్బు?" శంకరం తీవ్రంగా అడిగాడు.

"అది... అది...!"

"ఊ... అది?"

"తమ్ముడికి పంపాను!" అంది వీలాగో గొంతు పెగల్చుకుని! ఆ జవాబు వినగానే శంకరం రెచ్చిపోయాడు.

"ఏమిటి? నీ తమ్ముడికి పంపావా? ఎవర్నడిగి పంపావ్! అంతా నీ ఇష్టమేనా? ఈ మధ్య నీకు మరీ పొగరెక్కిందిలే!" కోపంగా అరిచాడు.

రాధ కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"నేనీ నెల ఒక సూటు కుట్టించుకోవాలనుకున్నాను. నువ్వు నాకు చెప్పకుండా వంద రూపాయలు నీ తమ్ముడికి పంపావుగదూ! ఇక నా జీతంలో ఇంట్లోకి పైసా కూడా ఇవ్వను. ఏలా గడుపుతావో గడుపు!" అంటూ రాధ ఇచ్చిన జీతాన్నంతా జేబులో పెట్టుకున్నాడు!

రాధ ప్రాణం విలవిలలాడి పోయింది.

"ఎలాగండీ?" అంది దీనంగా.

"ఏమో నాకేం తెలుసు? మీ తమ్ముడ్ని అడుగు!" అంటూ చెప్పులు వేసుకున్నాడు.

"ఇదిగో: ఇదే లాస్ట్ వార్నింగ్. ఇకనుండీ జీతం అంతా నా చేతిలో పెట్టాలి. లేకపోతే నీకీ ఇంట్లో స్థానం వుండదు. గుర్తు పెట్టుకో!" అనేసి బయటికెళ్ళి పోయాడు.

రాధ స్థాణువులా నిలబడిపోయింది.

*　　*　　*

రాత్రి పదకొండు గంటలయింది.

సాయంత్రం ఆరు గంటలకి బయట కెళ్ళిన శంకరం ఇంకా ఇంటికిరాలేదు.

రాధ కిటికీ దగ్గర నిలబడి బయటికి చూస్తోంది. చెంపలమీద నుండి జారుతోన్న కన్నీరు వెన్నెల వెలుగులో ముత్యాల సరంలా మెరుస్తోంది.

శంకరం అన్న మాటలే ఆమె మనస్సులో మెదులుతున్నాయి.

"ఇకనుండీ జీతం అంతా నా చేతిలో పెట్టాలి. లేకపోతే నీకీ ఇంట్లో స్థానంలేదు"

శంకరం నోటినుండి ఇటువంటి మాటలు వినడం తన కలవాటే. కానీ ఇవ్వాళ మనస్సెందుకో విపరీతంగా బాధ పడుతోంది.

తన పెళ్ళయి రెండేళ్ళవుతోంది. ఈ రెండేళ్ళల్లోనూ శంకరం కేవలం ఒక అధికారిగానే ప్రవర్తించేడు. కానీ భర్తగా ఒక్క క్షణం కూడా ప్రేమ, ఆప్యాయతల్ని చూపలేదు. తన కిష్టం లేకపోయినా వుద్యోగం చేయిస్తున్నాడు.

సాయంత్రం అయిదవగానే ఇంటిదగ్గ రుండాలి. ప్రతినెలా జీతమంతా అతని చేతిలో పెట్టాలి. తనవేపు వాళ్ళెవరూ గడప తొక్క కూడదు. వాళ్ళకి తను పైసా కూడా ఇవ్వ కూడదు. ఇక ఇంట్లో ఏ కూర వండాలో దగ్గర్నుంచి అన్నీ అతనిష్టంమీదే జరగాలి.

ఇవి శంకరం తనకు విధించిన నియమాలు ఇందుకేమాత్రం విరుద్ధంగా జరిగినా ఇక ఆ రోజు ఇల్లు నరకంగా మారిపోతుంది. అందుకే అతనిష్ట ప్రకారమే నడుచుకుంటోంది.

వారం రోజుల క్రితం తమ్ముడు ఉత్తరం వ్రాశాడు—

"అక్కా! అయిదో తారీఖు లోపల పరీక్ష ఫీజు కట్టాలి! నాన్న ఎంతో ప్రయత్నించారు. కానీ ఎక్కడా అప్పు దొరకలేదు. పరీక్ష ఫీజు కట్టకపోతే ఈ సంవత్సరం వృధా అయి పోతుంది నిన్ను అడుగుతానంటే నాన్న వద్దన్నారు. అందుకే నాన్నకు తెలీకుండా రాస్తున్నాను. అక్కా! ఈ ఒక్కసారికి ఒక్క వంద రూపాయలు పంపించు. ఇంకెప్పుడూ అడగను. అక్కా! నీ డబ్బు నేనే ఎలాగోలా నీకు పంపిస్తాను. అక్కా! ఈ ఒక్క వుపకారం చెయ్యి. నీ తమ్ముడి జీవితాన్ని దానితోపాటు ఈ కుటుంబాన్ని రక్షించు."

ఆ వుత్తరం చదవగానే తన మనస్సు నీరయిపోయింది. నాన్న, అమ్మ, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు కళ్ళముందు మెదిలారు.

నాన్న ఎంతో కష్టపడి తనని చదివించారు. అతి కష్టంమీద వుద్యోగం వచ్చింది తనకి. వుద్యోగంలో చేరిన ఆరు నెలలకి పెళ్ళయింది. వెంటనే శంకరం తననిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించాడు. ఇక ఆ తరువాత తన వాళ్ళకి తను ఏ విధంగానూ సహాయం చేయలేకపోయింది. తన చదువుకి, పెళ్ళికి అయిన అప్పు పాపంలా పెరుగుతోంది! దానికి తోడు తమ్ముళ్ళు, చెల్లెళ్ళు చిన్నవాళ్ళు. అందరూ చదువుకుంటున్నారు. నాన్న ఎలా గడుపుతున్నారో! ఏమో!

తమ్ముడి ఉత్తరం చూసి ఇక ఆగలేక పోయింది. వెంటనే డబ్బు మనియార్డరు చేసింది. దానికి ఇంత గొడవ జరిగింది. ప్రస్తుతం తన చేతిలో పైసా లేదు నెలంతా గడవాలి! ఎలా!

ఇక ప్రతి రోజూ ఈ ఇంట్లో నరకాన్నే సృష్టిస్తాడు శంకరం.

పెళ్లి కాక ముందు సంసారాన్ని గూర్చి, భర్త గూర్చి ఎన్నో కలలు కంది. కాని జీవితం ఇంత హీనంగా వుంటుందని కలలో కూడా అనుకోలేదు.

ఇన్నాళ్ళూ ఎలాగో భరించింది.

ఇక తన వల్ల కాదు.

రేపట్నుంచీ అతడు పెట్టే బాధలకు తను తట్టుకోలేదు.

అయినా తనకేం తక్కువ ?

వుద్యోగం వుంది.

ఆర్థికంగా స్వతంత్రురాలు. తను మెత్తగా వూరుకుంటుంటే మరీ దౌర్జన్యం చూపుతున్నాడు.

అతడు తనకి కొన్ని రూల్సు పెట్టాడు గదా! తనూ అతనికి కొన్ని నియమాలు పెడుతుంది. దానికతడు ఒప్పుకుంటేసరి! లేక పోతే ఈ ఇంట్లోంచి వెళ్ళిపోతుంది. వెళ్ళి పోయి హాయిగా జీవిస్తుంది. అంతేకానీ తన కీ బానిసపు బ్రతుకు వద్దు! బాధలు వద్దు.

అలా అనుకోగానే రాధకి ఎంతో ధైర్యం వచ్చింది.

అవును. స్త్రీ అంటే అబలకాదు. సబల. ఆమె ఎంతటి ప్రేమను చూపగలదో, అంతటి ప్రళయాన్ని సృష్టించగలదు.

అర్హత

ఈ పురుష దౌర్జన్యాల్ని స్త్రీ ఇక సహించబోదు. ఎదిరించి నిలబడతుంది.

అంతేకాదు. తనలా పురుషాహంకారానికి బలౌతున్న స్త్రీలకు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తుంది. మార్గదర్శకురాలౌతుంది— అనుకుంది రాధ తృప్తిగా.

* * *

కథ పూర్తిచేసి— ఒక్కసారి చదువుకుని సంతృప్తిగా తలూపింది నీరజ.

తను రచయిత్రిగా పేరు తెచ్చుకుంటున్న దగ్గర్నించీ తన కనేకమంది అభిమానులు ఏర్పడ్డారు.

వాళ్ళు తనకు రాసే వుత్తరాలు చాలా తమాషాగా వుండేవి.

వాళ్ళల్లో కొందరు—

"నీరజగారూ! మీరు కూడా ఎక్కువ ప్రేమ కథలే రాస్తారే! ఆడవాళ్ళ సమస్యలు ఎన్నో వున్నాయి గదా! వాటిని కథా వస్తువులుగా తీసుకుని వ్రాయండి." అనేవారు.

వాళ్ళ మాటలు తనకూ నచ్చాయి.

ఇన్నాళ్లకి మొదటి ప్రయత్నంగా ఈ కథ రాసింది.

ఈ కథని పాఠకులు మెచ్చుకుంటే ఇటువంటి స్త్రీలని గూర్చే కథలు రాస్తాను—

అనుకుంటూ కాగితాలు బొత్తిగా పెట్టి దానిమీద పేపర్ వెయిట్ పెట్టింది.

లేచి వంటింట్లోకి వెళ్ళి వంట పూర్తి చేసింది. స్నానం చేసి ఇస్త్రీ చీర కట్టుకుంది.

ఇంతలో పిల్లలు ఆటల నుండి వచ్చారు. వాళ్ళకు అన్నాలు పెట్టింది. వాళ్ళు కాసేపు చదువుకుని పడుకొన్నారు.

నీరజ భర్త కోసం ఎదురు చూస్తూ వార పత్రిక తిరగేస్తూ కూర్చుంది.

పది దాటుతుండగా ప్రకాశం వచ్చాడు. తలుపు తీసిన నీరజకి గుప్పున సారా వాసన కొట్టింది.

"మళ్ళా తాగొచ్చారన్నమాట!" అనుకుంటూ చిన్నగా నిట్టూర్చింది.

ప్రకాశం సరాసరి వచ్చి బెడ్‌రూమ్‌లో వున్న బెడ్ మీద కూర్చున్నాడు. నీరజ అతని వెనకే వచ్చింది.

"భోజనం చేస్తారా?" అనడిగింది.

"వద్దు! మంచినీళ్ళు తెచ్చిపెట్టు!" అన్నాడు.

నీరజ తెచ్చి ఇచ్చింది. ఒక గుక్క తాగి—

"ఏమిటింత చేదుగా వున్నాయి?" అని గ్లాసు విసిరికొట్టాడు.

నీరజ భర్త వేపు నిర్లిప్తంగా చూస్తూ వుండిపోయింది

ప్రకాశం బెడ్‌మీద వాలి—

"ఏయ్! ఇలారా?" అన్నాడు.

నీరజ దగ్గరగా వెళ్ళింది.

"విన్న పత్రిక నుండి డబ్బు వచ్చిందన్నావు గదా! ఏదీ!" అనడిగాడు.

"దేనికి?"

"అదేం ప్రశ్న! నాకు కావాలి! ఇవ్వు!" అన్నాడు.

కానీ దానితో నీరజ కూతురికి చెవి రింగులు చేయించాలనుకుంది.

ప్రకాశం జీతం మూడొంతులు అతని తాగుడికి, పేకాటకి ఖర్చయిపోతుంది. ఆ మిగతా డబ్బుతోనూ, తన కథలమీద వచ్చే డబ్బుతోనూ అతి కష్టంమీద ఇల్లు గడుపుతోంది.

ఎన్నాళ్లనుండో కూతురికి రింగులు చేయించాలని అనుకుంటోంది. విన్న సీరియల్ కథకి డబ్బు రాగానే ఆ డబ్బుతో చేయించాలని నిర్ణయించుకుంది!

పళ్ళ జబ్బుల్ని కనిపెట్టే పరికరం!

దంత వ్యాధులను తొలి దశలోనే గుర్తించేందుకు పశ్చిమ జర్మనీలోని సీమెన్స్ సంస్థ ఒక క్రొత్త విధానాన్ని రూపొందించింది. దీని కోసం పెరియాట్రిన్ యూనిట్ అనే క్రొత్త పరికరాన్ని తయారు చేశారు. మొదట ఒక ఫిల్టర్ కాగితాన్ని దంతాల మధ్య వుంచుతారు. చిగుళ్లలో వ్యాధి వలన ఏర్పడే ద్రవాన్ని యీ ఫిల్టర్ కాగితం పీల్చుకుంటుంది. దీనిని పెరియాట్రిన్ యూనిట్ నందు వుంచితే 20 సెకన్లలో వ్యాధి వివరాలు అందగలవు. ఈ విధంగా దంత వ్యాధులను తొలి దశలోనే, దంతాల రంగు మారటం లేక రక్త స్రావం ఏర్పడక ముందే కనుగొనవచ్చు.



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

డి. బి. ఆర్. — పెనుమూరు

నాకు ఏదైనా చదివితే తల నెప్పి వస్తుంది. తల విదిలించితే కూడా వస్తుంది. ఎందువలన ఈ తలనెప్పి వస్తుంది? దీనికి నివారణ ఏమిటి? విద్యార్థిగా నాకు చాలా బాధగా వున్నది.

దృష్టిలోపం ఉన్నవారికి తలనెప్పి తరచు రావచ్చును. తల విదిలించే సమయంలో చెవులలో ఉన్న ఎండోలింఫ్, పెరిలింఫ్‌ల కదలిక మూలంగా మెదడుకి వెళ్లే నరాలు ప్రేరేపింపబడి తలనెప్పి రావచ్చును.

మీరు కళ్ళు, చెవులు పరీక్ష చేయించుకొని చికిత్స పొందటం మంచిది.

కె. ఎల్. — కుప్పం

నా వయస్సు 23 సంవత్సరములు. నాకు ఒక ఏడాది క్రితం, పంటినొప్పివచ్చి చిగురు వాచింది. 4 పెన్సిలిన్ ఇంజక్షనులు వాడాక తగ్గింది. కాని చిగురు దగ్గర వాపు మాత్రం అలాగే వున్నది. ఇప్పుడు అక్కడనొక్కితే కాస్తనొప్పిగా ఉంటుంది. ఒక నెల రోజుల ముందు ఆ చిగురు దగ్గరే చీము రావటం ప్రారంభించింది. మళ్లీ ఇంజక్షన్‌లు రెడాక్సాన్ మాత్రలు వాడాక తగ్గినది. మళ్లీ అక్కడే చీము వస్తోంది. ఇలా ఎందుకు వస్తోంది? దీనికి ఏమి మందులు వాడలి?

దీనినే పయోరియా అల్వియోలారిస్ అని అంటారు. చిగుళ్ల క్రింద ఉండే ఎముకకి చీము పట్టడమే ఈ రోగమునకు కారణం.

ఆ భాగం ఎక్సరే తీసిచూసి, యాంటిబయాటిక్ మాత్రలు— టెర్రామైసిన్, యాంపిసిలిన్ వంటివి వైద్యుల సలహామేరకు వాడవలసి ఉంటుంది. రెడాక్సాన్ మాత్రమే వాడటంవల్ల లాభం ఉండదు.

ఆర్. పి. యస్. — మద్రాసు

నా వయస్సు 17 సంవత్సరములు. నేను పది సంవత్సరముల వయస్సునుండి సన్నగా ఉన్నానట. ఆహారంలో లోపం లేదు. ప్రతిదినము పాలు త్రాగుతాను. అయినా లావు కావటం లేదు.

లావు, సన్నం అనే కొందరి శరీర తత్వాన్ని బట్టి, వంశపారంపర్యంగా వచ్చే కొన్ని లక్షణాలని బట్టి తీర్మానించబడతాయి. కొందరికి ఏ కారణం లేకుండానే సన్నగా ఉండటం జరుగుతుంది.

పాలు త్రాగటంవల్ల మాత్రమే లావవుతా ననుకోవటం పొరపాటు.

కె. టివి. — విజయనగరం

నాకు చాలా రోజుల నుంచి తొడల సందుల్లో మచ్చలు ఏర్పడినాయి. గోకితే పొట్టులా వస్తోంది.

ఫంగస్ ఇన్‌ఫెక్షన్ ఉండటంవల్ల ఇలా రావటం జరుగుతుంది. పై పూతగా కెనలాగ్—ఎస్ వంటి ఆయింట్‌మెంటు వాడి, లోనికి గ్రైసోవిన్ వంటి ఆంటీఫంగల్ మాత్రలు వాడవలసి ఉంటుంది.

పి. హెచ్. కె. జె. — రేపల్లె

నాకు ఈ మధ్యనే వివాహం అయినది. మేము నిరోధ్ వాడదలచుకుంటున్నాము. నిరోధ్ వాడటం వల్ల గర్భం రాకుండ వుంటుందా? బహిష్టు క్రమంగా వస్తుందా? ఏమైనా హాని వుంటుందా?

నిరోధ్ వాడకంవల్ల గర్భంవచ్చే అవకాశంలేదు. బహిష్టు రావటానికి నిరోధ్ వాడటానికి ఏ సంబంధమూలేదు. ఏ విధమైన హానీ నిరోధ్‌వాడటంవల్ల ఉండదు.

జి. ఆర్. ఆర్. — కరీంనగర్

సిగరెట్లు త్రాగటం హిప్నాటిజం ద్వారా మాన వచ్చునని విన్నాను. అది సాధ్యమేనా?

సిగరెట్లు త్రాగటం స్వతహాగా మానాలి గాని ఏ విధమైన మందులవల్లగాని వేరే ఇతరవిధాలుగా "చికిత్స" చేయుటం వల్లగాని మానటంఅసాధ్యం, మానాలి అనే మానసిక దృఢత్వం ఉండాలి.

టి. ఆర్. ఎన్. — తిరుపతి

హెమాంజియోమా అంటే ఏమిటి? ఎలా వస్తుంది? ఎందుకు వస్తుంది? అది పోతుందా?

హెమాన్‌జియోమా అంటే చిన్న చిన్న రక్తనాళాలు ఎక్కువగా పెరిగిపోయి ఒకదానిలో ఒకటి కలిసిపోయి ఎర్రని మచ్చలాగా నో బుడిపెలాగా నో అవటమే!

పుట్టుకతో నే ఈ అవలక్షణం ఏర్పడుతుంది. ఆల్కహాల్ ఇంజక్షన్లవల్ల లేక శస్త్రచికిత్స ద్వారా తీసివేయుటం వల్ల ఈ హెమాన్‌జియోమాలు పోయే అవకాశం ఉన్నది.

"ఏం మాట్లాడవే ?" ప్రకాశం రెట్టించాడు. "వాటితో పాపకి రింగులు చేయిస్తా వండీ !" అంది నీరజ మెల్లగా.

ప్రకాశం చటుక్కునలేచి కూర్చున్నాడు — "దానికి ఇప్పుడు రింగులేం అక్కర్లేదులే! నాకు కొన్ని అప్పులున్నాయి తీర్చాలి. ఇవ్వు !"

ప్రకాశానికి ఇంటి సంగతి అక్కర్లేదు! భార్యా పిల్లలు అవసరాలు అతనికి పట్టవు! డబ్బంతా పేకాటలో చేసిన అప్పులు తీర్చుకోడానికే సరిపోతుంది

"ఏం ఇంకా దెయ్యంలా నిలబడ్డావే! వెళ్లి డబ్బు తెచ్చిపెట్టు! ఫో" అరిచాడు.

అతడు అడిగినప్పుడు డబ్బు ఇవ్వకపోతే ఇల్లెంత నరకంగా మారుతుందో తనకు తెలుసు.

మాట్లాడకుండా వెళ్లి డబ్బుతెచ్చి అతని కిచ్చింది.

ప్రకాశం దాన్ని జేబులో పెట్టుకుని — "వెరీగుడ్! నువ్వు చాలా మంచిదానివి నీరజా!" అన్నాడు.

హుషారుగా ఈల వేసుకుంటూ బట్టలు మార్చుకుని పడుకున్నాడు.

నీరజకి నిద్ర రాలేదు.

మంచం మీద కూర్చుని శూన్యంలోకి చూడసాగింది.

ఇంతలో—

కిటికీలో నుండి వీచిన గాలికి టేబిల్ మీద వున్న కాగితాలు రెప రెప లాడాయి. ఆ చప్పుడికి నీరజ తల తిప్పి టేబిల్ వేపు చూసింది. తన కథ తాలూకు కాగితాలు కన్పించాయి.

లేచి టేబిల్ దగ్గరకెళ్లి ఆ కాగితాల్ని తన చేతిలోకి తీసుకుంది

"నా కిటువంటి కథలు రాసే 'అర్హత' లేదు" అనుకుని ఆ కాగితాలు చింపి ముక్కలు చేసింది.

రివ్వున వీచిన గాలికి ఆ కాగితాలు కిటికీలో నుండి బయటికి ఎగిరిపోయాయి!

కార్టూనిస్టులకు సూచనలు!

★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ ఇంకుతో గీసి పంపాలి.

★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.

★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!

★ వ్యాఖ్య చిన్నదిగా క్లుప్తంగావుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీద పేరూ వూరు అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.

★ సొంత చిరునామా గల తపాలాబిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పిపంపడంజరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యతలేదు.

★ వచ్చినకొన్ని కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది పరిశీలనకి ఐదారువారాలు పట్టవచ్చు.

★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరు మీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.

★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.

★ మా కార్యాలయానికి స్వయంగావచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు,

— సం॥

వారఫలం

16-4-1982 శుక్రవారం మొదలు 22-4-1982 గురువారం వరకు

★మేషం:— గట్టి ప్రయత్నంతో కార్య రంగములో దిగవలసిన వారం. అంటే అంతకు ముందు లేదని గాదు. అనేక విధాల రావలసిన ధనం అక్కడక్కడ నిలిచి పోవటం గమనించాలో లేదో. కొంతభాగం మోసకృత్యంతో కూడా పోయి ఉండవచ్చు. స్త్రీలకు: గృహ కార్యభారం, ఏదో పోగొట్టుకొన్నట్లు బాధ.

★వృషభం:— మీ స్వకార్యం ఎలాగున్నా పరులకై ప్రాకులాడ వలసి వస్తుంది. మీకు డబ్బుతెచ్చి ఈ వారంలోనే ఇబ్బంది చేకూరగలదనే చెప్పాలి. గోచార గ్రహానుకూలత చెప్పదగినంత హాయిగా లేదనడంలో ఆక్షేపణ లేదు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు, ఆదాయమందు ప్రశాంతతచిక్కుతుంది.

★మిథునం:— ధనాదాయం గలవారం. అప్రయత్నంగా మీకు మేలు కలగటంలో ఆక్షేపణ లేని వారం, వారం వారం ఇంతేనా! అని అనుకొనని అవసరం లేని అంత ఆనందముంటుంది. క్రీడావనిలో కొందరకు, రాజకీయంగా కొందరకు మేలు చేకూరగలవారం. స్త్రీలకు: కుటుంబానందానికి లోపం లేదు. ఆదాయానికి అంతకన్నా లోపం లేదు.

★కర్కాటకం:— ఆదాయమున్న దినాలు. అనుకోకుండా వృత్తి మూలాన గాని, కళా సాహిత్య రంగానుభవం వలన గాని, మీకు ఆదాయం అనుకొన్నంత లభ్యమని చెప్ప వీలున్నది. ఈ వారం ముఖ్యంగా భూముల మూలాన ఆదాయం ఆశించవచ్చు. స్త్రీలకు: ధనలబ్ధి, సభా గౌరవం, కొందరకు రచనా మూలంగా లభింప గలదని గ్రహించాలి.

★సింహం:— రాజకీయంగా, క్రీడారంగ పరంగా సాంఘికంగా, బంధు మిత్రుల మూలంగా, మీకు అనుకొనని విధంగా మేలు సంభవమని వేరుగా చెప్పనవసరం లేదు. వ్యాపారంలో ఆశించినంత కన్న అధికంగా లాభార్జన చేయగలరు. స్త్రీలకు: నాల్గు విధాల వృద్ధి, ఆదాయం, గౌరవం గల దినాలే.

★కన్య:— ఉద్యోగంలో ఏదో ఇబ్బంది ఏర్పడే అవకాశమున్నది. కొందరు ట్రాన్స్‌ఫరు ఆశింపదగిన సమయం. కొందరు ఉద్యోగమే వదలుకోవలసిన పరిస్థితులుండ గలవు. స్త్రీలకు: ఉద్యోగరీత్యా, వ్యాపార రీత్యా, కుటుంబ మూలంగా సుఖసంతోషాలుండ గలవు.

★తుల:— గోచార గ్రహానుకూలత గలవారం. ఈ రాశివారు అనేక విధాల మేలు జరుగబోవు సమయంగా గుర్తించి, శ్రమించి, లాభం పొంది ఆనందించండి. మీ వలన లాభం పొందిన వారు మీకు మేలు చేయనున్నారు. స్త్రీలకు: సభా గౌరవం, పత్రికా గౌరవం లభించే వారం.

★వృశ్చికం:— ధనాదాయమున్నది. సుఖశాంతులుండగలవు. అవకాశవాదులు వెంటబడతారు. గమనించటం న్యాయం. నూతన విషయాలు తెలిసికోనున్నారు. భూ విషయమై, గృహ విషయమై గల వ్యవహారాలు ఒక రేవునకు రాగలవు. క్రీడావనిలో మీకు అవకాశలుండ గలవు. స్త్రీలకు: నాల్గు విధాల అవకాశాలుంటాయి. రాజకీయంగా, వ్యాపార పరంగా మీకు మేలు సంభవమే.

★ధనుస్సు:— గ్రహించండి. వారమంతా అనుకూలమే. క్రయ విక్రయ లాభం చేకూరే అవకాశమున్నది. నూతన విషయాలు తెలిసికొనే అవకాశమున్నది. మీ ఇంట శుభం జరిగే అవకాశమున్నది. స్త్రీలకు: ఆదాయం ఉండటమేగాక రాజకీయంగా చాలా మందికి విజయ సూచన గలదు.


★మకరం:— దూర ప్రాంతాలనుండి శుభ వార్తలు వినటం గాని, ముఖ్య వార్తలు గాని అందగలవు. నూతన విషయాలు కూడా తెలిసికొనే అవకాశమున్నది. క్రీడావనిలో కొందరకు అంతర్జాతీయ సంబంధమైన అవకాశాలుంటాయి. స్త్రీలకు: ఆదాయమే గాక, సాహితీరంగములో నూతనావకాశాలుండ గలవు.

★కుంభం:— శ్రద్ధగా పనులు జరుపుకోవాలి ఓపికతో చిక్కిన అవకాశాలు సద్వినియోగం చేసుకోండి. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడ గలదు. నటకులకు, కథకులకు, చిత్ర రంగంలో ప్రసిద్ధి గలవారికి సదవకాశాలుండ గలవు. స్త్రీలకు: బంధు వినోదమో, మిత్రుల మూలాన ఇబ్బందియో కలిగే అవకాశముంటుంది.

★మీనం:— రాజకీయ వాదులకు సదవకాశాలుండ గలవు. క్రీడావనిలో మీకు సదవకాశాలుండగలవు. భూవిషయంగా మీకేదో మేలు సంభవించనున్నది. సభా గౌరవం కొందరకు, పత్రికా గౌరవం కొందరకు సంభవం. స్త్రీలకు: గౌరవం, ఆదాయం గల వారం. అప్పులు ఋణాలు కావటం కొందరి విషయంలో గమనింపదగిన అంశం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

వేడి మీ శక్తిని పిండి పీల్చేస్తున్నప్పుడు...



ఇది మీరు నమ్మిన గ్లాక్సోజ్-డి యొక్క కొత్త పేరు


గ్లూకోన్-డి ® తీసుకోండి

అదనపు శక్తి కోసం—అలా మీకు కావలసినప్పుడల్లా.

అలసట కలిగించడంలో వేడిని మించిందిలేదు. అలా వేడి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు అలసట, దాంతో పాటే నీరసం వచ్చేస్తుంది. అప్పుడే మీకు కావాలి ఉత్సాహాన్నిచ్చే, చల్లదనాన్నిచ్చే గ్లూకోన్-డి. అది మీకు అదనపు శక్తిని ఇస్తుంది. అలా మీకు కావలసినప్పుడు.

గ్లూకోన్-డి, లక్షలాది మంది 30 ఏళ్ళుగా విశ్వసిస్తూ వస్తున్న గ్లాక్సోజ్-డికి కొత్త పేరు. పళ్ళరసం, పాలు, టీ, కాఫీ, నీళ్ళు—దేనిలోనైన అలా దాన్ని కలుపుకు తాగండి లేక దేనితో కలపకుండా అలాగే తాగండి. శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే అనుభూతిని పొందండి.

గ్లూకోన్-డి మీ కుటుంబంలో నివారందరి కోసం. పనుల్లోనూ, ఆటల్లోను వారికి చురుకుదనం కోసం. గ్లూకోన్-డి—అందరికీ పరిచయమున్న అదే పచ్చ ప్యాక్‌లో వస్తుంది.





విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్‌తో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడర్ — గ్లాక్సో సమర్పణ

HTB-GLL-6737-TG

శ్రీమతి

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ - 7 : ఢిల్లీ కాన్ఫరెన్స్‌కని వెళ్ళిన శివప్రసాద్ అక్కడికి వెళ్ళకుండానే తన ఫ్రెండ్ శరత్‌బాబుతో తిరిగొచ్చిన భర్తను చూసి ఆశ్చర్యపోతుంది సుజాత. తమ కాన్ఫరెన్సుకు వెళ్ళి తిరిగొచ్చే వరకు శరత్ ఇక్కడే వుంటాడని చెప్తే ఏం చెప్పాలో తోచక ఆలోచనల్లో పడిపోతుంది. ప్రసాద్ ఢిల్లీ వెళ్ళకపోవడానికి గల కారణమేమిటో చెప్పకపోవడంతో, ఏమేమో వూహించుకొంటుంటుంది. నిద్రపట్టక వెర్రి ఆలోచనలు చేస్తున్న సుజాతతో కాంపోజ్ టాబ్లెట్ మింగించి నిద్రపుచ్చుతాడు శరత్. ఇంట్లో జరిగిన కొన్ని సంఘటనలవల్ల న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌ను కూడా శరత్‌బాబే పేల్చి వేశాడన్న అనుమానంతో అతన్ని పోలీసులకి పట్టివ్వాలని నిర్ణయించుకొంటుంది. తను వేసుకున్న ప్లాన్ అడ్డం తిరగటంతో చేసేదిలేక తన స్నేహితురాలు సునీత రాకకోసం ఎదురు చూస్తుంటుంది. పరిచయాలయ్యాక సునీతను తన గదిలోకి తీసుకువెళ్తుంది సుజాత. శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వట్టి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది.

10

"ఏమండీ! ఏమండీ! మిమ్మల్నే!"

శివప్రసాదు ఉలిక్కిపడి లేచి కూర్చున్నాడు.

కళ్ళు నులుపుకొని చూశాడు.

సుజాత వణికిపోతూ భర్తమీదకు వంగి చూస్తున్నది. ఆమె చేతివేళ్ళ అతని చేతిమీద చర్మంలోకి గుచ్చుకుపోతున్నాయి.

"ఏమైంది సుజాతా!" అన్నాడు ఆమె చేతి వేళ్లను చిన్నగా తొలగించుకుంటూ ప్రసాదు.

"మీరు లేవండి త్వరగా!" అంటూ సుజాత భర్త చెయ్యి పట్టుకొని గుంజింది.

ప్రసాదు పక్కమీది నుంచి కిందకు దూకాడు.

జారిపోతున్న లుంగీ బిగించుకుంటూ సుజాత ముఖంలోకి చూశాడు.

ఆమె ఉద్రేకంతో ఊగిపోతున్నది.

కంటిపాపలు ఒకచోట నిలవడంలేదు.

"ఇటు రండి! ఇటు రండి!" సుజాత భర్తను హాల్లోకి లాక్కొచ్చింది. హాల్లో ట్యూబు లైటు వెలుగుతున్నది.

"అటు చూడండి!" సోఫాంమీదగా గోడకేసి చూపించింది.

ప్రసాదు గోడకేసి చూశాడు. తిరిగి భార్య ముఖంలోకి అయోమయంగా చూశాడు.

"ఏమిటే? అక్కడేముంది? ఏమీలేదే?"

"అదేనండీ అక్కడలేదనే నేనూ అంటున్నది."

ప్రసాదుకు పిచ్చిగా జుట్టుపీక్కోవాలనిపించింది.

"ఏమిటి సుజా నువ్వనేది? నాకు అర్థం కావడంలేదు."

"అయ్యో! అదేనండీ – మన పెళ్లి ఫొటో! ఏదండీ అక్కడ?"

శివప్రసాదు బుర్రను చుట్టేసిన మబ్బులు విడిపోయాయి.

కళ్ళు బాగా తెరిచి గోడకేసి చూశాడు.

బోసిగా ఉన్న గోడమీద, ముందుకు పొడుచుకొచ్చిన మేకు కన్పిస్తోంది. అది చూసిన ప్రసాదుకు ఆ మేకు తన గుండెకు గుచ్చుకుంటున్నట్టు అన్పించింది.

"ఆ ఫొటో ఏమైందీ?" ప్రసాదు సుజాత కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

"ఆ దుర్మార్గుడు ..." ఉద్రేకంలో ఉన్న సుజాత కంఠం నుంచి ఆ పైమాటలు బయట పడలేదు.

"ఏ దుర్మార్గుడూ?" అంటూ శివప్రసాదు సోఫా వెనకా, కిందా ఫొటో కోసం వెదకసాగాడు.

"అక్కడ వెతుకుతారేమండీ? తోటలోని బావిలో పడేశాడు."

"బావిలో పడేశాడా?" అన్నుబట్టిపోయాడు శివప్రసాదు.

"రండి! చూపిస్తా!" సుజాత భర్తను బరబరా లాక్కువెళ్లింది.

పెరటి తలుపు బార్లాగా తెరిచే ఉంది.

సుజాత భర్తను తీసుకొని తోటలోకి వచ్చింది.

ఇంకా తెల్లవారలేదు.

నెలవంక కొబ్బరి ఆకుల్లోనుంచి తొంగి చూస్తున్నది. కొబ్బరిచెట్ల మధ్యన ఉన్న కాలి బాటలోనుంచి బావి దగ్గరకు వచ్చింది సుజాత.

భార్య అడుగుజాడల్లోనే యాంత్రికంగా నడిచి వచ్చాడు భర్త.

"ఇదుగో చూడండి. మీరే చూడండి. ఈ బావిలోకి విసిరేశాడు."

ప్రసాదు వంగి బావిలోకి తొంగి చూశాడు. వెన్నెలతాగి మత్తుగా నిద్రపోతూ నిశ్చలంగా ఉన్నాయి బావిలో నీళ్ళు.

"అక్కడేమీలేదే? నువ్వే చూడు!" భార్యను చూస్తూ కటువుగా అన్నాడు ప్రసాదు.

"నేను కళ్ళారా చూశాను. ఇదుగో, ఇక్కడ, ఈ రాయిమీద నిలబడి ఉన్నాడు ఫొటో చేత్తో పట్టుకొని. నేను వెనక నుంచి బిగ్గరగా అరిచాను. నా కేక విని ఫొటో బావిలోకి విసిరేసి, నన్ను పట్టుకున్నాడు. నన్ను కూడా బావిలోకి తోసెయ్యడానికి ప్రయత్నించాడు. అతని చెయ్యి కొరికి నేను తప్పించుకొని పరిగెత్తాను" రొప్పుతూ చెప్పింది సుజాత.

భార్యకేసి విస్మయంగా చూశాడు ప్రసాదు.

"నిజమండీ! నా మాట నమ్మండి. ఇటు వంటిదేదో చేస్తాడని రాత్రంతా నాకు అనుమానం గానే ఉంది. బాత్‌రూంకి వెళ్దామని లేచాను. హాల్లో లైటు వెలగడం కన్పించింది. హాల్లో కొచ్చాను. గోడమీద ఫొటోలేదు. ఇదిగో ఆ రాయిమీద నిలబడి ఫొటో బావిలోకి విసరబోతుండగా వెనకనుంచి అరిచాను. ఫొటో బావిలో పడేసి నన్ను పట్టుకున్నాడు. కొద్దిలో గండం తప్పింది. లేకపోతే..." సుజాత దుఃఖాన్ని ఆపుకోలేకపోతున్నది.

వెక్కి వెక్కి ఏడవసాగింది.

ప్రసాదు ఆమెను రెండు చేతులతో పొదివి పట్టుకొని దగ్గరకు తీసుకున్నాడు. ప్రేమగా నిమిరాడు.

బుజ్జగించాడు.

ఓదార్చాడు.

"సుజీ! నీ కేదో పీడకల వచ్చినట్టుంది."

"పీడకలా?" కళ్లరెప్పలు టపటపలాడించింది. కళ్ళలో ఉబికిన నీరు చెంపలమీదకు చిందింది.

"అయితే ఆ ఫొటో ఏమైందంటారు?"

"మరి ఈ బావిలో కన్పించడంలేదుగా?"

"మునిగిపోతే ఎలా కన్పిస్తుందండీ?"

"ఫొటో నిలువుగా గోడున పడితే మునిగి పోదా?"

"అడ్డంగా పడితే?"

ప్రసాదు తెరిచిన నోరు అలాగే ఉండిపోయింది.

"మునగకపోవచ్చు!"

ప్రసాదుకు కళ్ళమీద నుంచి చీకటి పొరలు పూర్తిగా తొలగిపోయాయి.

కళ్ళల్లో మెదిలిన వెలుగులు మెదడు దాకా పాకాయి.

హైడ్రాలిక్స్ ప్రిన్సిపుల్!

నీటిభారమూ – ఉపరితలమూ –

ప్రసాదు సుజాత ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు.

"సుజాతా! తెల్లవారేక మనిషిని పిలిపించి వెతికిద్దాం! లోపలకి వెళ్దాం పద!" అంటూ ప్రసాదు ఆమెను చెయ్యి పట్టుకొని నడిపించాడు.

ఆమె రెండడుగులు వేసి ఆగింది.

"నాకు భయంగా ఉందండి ! అతను ఇంట్లోనే ఉన్నాడో ఏమో ?"

"నీకేం భయంలేదు. నేమున్నాముగా పద !"

"తెల్లవారేలోగా అతడ్ని మనింట్లోనుంచి పంపించివెయ్యాలి."

"అట్లాగే !"

"అసలు ఈపాటికి పారిపోయే ఉంటాడు. లేకపోతే ఎన్ని గుండెలుంటే మళ్ళీ ఇంట్లో అడుగు పెడ్తాడు ? పిల్లిని చంపాడు. న్యూక్లియర్ కాంప్లెక్సు పేల్చివేశాడు. ఇప్పుడేమో నన్ను చంపడానికి ప్రయత్నించాడు. మీరు స్నేహితుడని ఉపేక్షించారు. చివరకు నా ప్రాణాలు తియ్యడానికే సిద్ధం అయ్యాడు. మనీల భర్తకు ఫోన్ చేసి అన్నీ చెప్పెయ్యండి. అతడు ఎక్కడకు పారిపోయినా వెతికి పట్టుకుంటాడు." సుజాత కొబ్బరిచెట్ల మధ్య బాటలో భర్తతో నడిచిపోతూనే చెప్పుకుపోతున్నది.

ప్రసాదు సుజాతను తీసుకొని పెరటి గుమ్మం ద్వారా ఇంట్లోకి వచ్చాడు.

పెరటి తలుపు మూసి, వంట గది దాటి, గెస్టు రూం ముందుకు రాగానే సుజాత ఆగిపోయింది.

గెస్టు రూం తలుపులు ఓరగా తెరిచి ఉన్నాయి.

"ఆ గదిలో ఉన్నాడేమో చూడండి."

ప్రసాదు తలుపు బార్లాగా తోసి చూశాడు.

గదిలో అతనులేడు.

సుజాత నిట్టూర్పు విడిచింది.

గుండెల నిండుగా గాలి పీల్చుకుంది.

మనసు తేలిక పడింది.

బెడ్‌రూం వైపుదారి తీస్తున్న భర్తను ఆపి "హాల్లో లైటు వెలుగుతున్నది తీసి వస్తామండండి" అన్నది సుజాత.

హాల్లో అడుగుపెడుతూనే 'గావుకేక' పెట్టి చెక్కిన శిలా శిల్పంలా నిలబడిపోయింది సుజాత !

సోఫాలో కూర్చుని తడిసిన ఫోటోను టవల్‌తో అద్దుతూ వున్న శరత్‌బాబు తలెత్తి చూశాడు.

శివప్రసాదు పరిగెత్తుకొచ్చి సుజాతను పట్టుకొన్నాడు.

ఫోటో ఫ్రేమూ, ఊడతీసిన అద్దమూ సోఫా ముందున్న బల్లమీద ఉన్నాయి.

అంచులు వంకర్లు తిరిగిపోయి ముడతలుపడి ఉన్న పెళ్ళినాటి ఫోటో శరత్‌బాబు చేతిలో ఉంది. రెండో చేత్తో టవలు పట్టుకొని తడి అద్దుతూ లేచి నిలబడ్డాడు.

అతని చేతిమీద పళ్ళగాట్లను ట్యూబ్‌లైటు వెలుగులో స్పష్టంగా చూడగలిగింది సుజాత. గాయాలనుంచి ఇంకా రక్తం చిమ్ముతూనే ఉన్నట్టుంది. ఎర్రటి రక్తం నీటిలో కలిసి అరచేయి వెనక భాగమంతా అలుముకొని ఉన్నది.

చెయ్యి ముందుకు చాచి, చూపుడు వేలుతో శరత్‌బాబు గాయపడ్డ చేతికేసి చూపిస్తూ సుజాత "చూశారా" అన్నది భర్తకేసి తిరిగి.

శరత్‌బాబు ముఖంలో రంగులు మారాయి.

అతని పెదవులు కదిలాయి.

చూపులు తేలిపోతున్నాయి.

చిన్నగా, చల్లగా, మెల్లగా చిరునవ్వు నవ్వాడు.

ఆ నవ్వు నవ్వులాలేదు.

అతడ్ని చూస్తుంటే హత్య చేసి పట్టుబడిన వాడిని చూస్తున్నట్టు అన్పించింది సుజాతకు.

ఆమె వళ్ళు ఝల్లుమన్నది.

చెమట్లు పట్టసాగాయి.

"మీ పెళ్ళినాటి ఫోటో కదూ–అందుకని..."

"శరత్ !" ప్రసాదు అతనికేసి నడిచాడు.

"అమ్మో ! ఆగండి ! అతని దగ్గరకు వెళ్ళకండి." వెనకనుండి అరిచింది సుజాత.

అప్పటికే ప్రసాదు శరత్‌బాబును సమీపించాడు.

అతని చేతుల్లో ఉన్న ఫోటో తీసుకొని బల్లమీద పడేశాడు.

"దీని సంగతి తర్వాత చూద్దాం ! పద !" అంటూ శివప్రసాద్ శరత్‌బాబును చెయ్యి పట్టుకొని గెస్టు రూంలోకి తీసుకెళ్ళాడు. గడపలో ఆగి వెనక్కుతిరిగి "సుజాతా ! నువ్వెళ్ళి పడుకో ! లైట్ తీసేయ్ ! నేను ఇప్పుడే వస్తాను" అన్నాడు శివప్రసాద్.


శివప్రసాద్ శరత్‌తో గదిలోపలకు వెళ్ళాడు.

సుజాత లైట్ తీసేసింది.

మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళి బయట తలుపు పక్కగా నిలబడి గెస్టు రూంలోనుంచి వచ్చేవాళ్ళ మాటల్ని వినడానికి ప్రయత్నిస్తుంది సుజాత.

"బయటే నిలబడటం ఎందుకూ ? అతన్ని కూడా లోపలికే రమ్మను."

గదిలోనుంచి శరత్‌బాబు గొంతు విని ఉలిక్కిపడింది సుజాత. ఒక్కసారిగా అక్కడ్నుంచి పరుగు తీసి తన పడక గది ముందు ఆగింది. ఊపిరి బిగబట్టి భర్తకోసం ఎదురు చూడసాగింది.





ఐదు నిముషాల తర్వాత శివప్రసాదు వచ్చాడు.

"ఏమండి ! ఆ గది తలుపులు బయటినుంచి లాక్ చెయ్యండి ! ఎందుకైనా మంచిది. ఎప్పుడొచ్చి ఏం చేస్తాడో ! తెల్లవారేదాకా అతడ్ని ఆ గదిలో బంధించి ఉంచడం మంచిది" అన్నది సుజాత గాబరాగా. అయినా గొంతు చిన్నదిచేసి రహస్యం చెబుతున్నట్లు చెప్పింది.

"కీ లోపలే ఉంది. మళ్లీ లోపలకు వెళ్తే ?"

"వద్దు ! వద్దు ! ఆ పని మాత్రం చెయ్యొద్దు. బీరువాలో డూప్లికేట్ కీ ఉంది. ఉండండి తెస్తాను" సుజాత పడక గదిలోకి వెళ్ళి బీరువా తెరిచి, కీ తీసుకొని బయటికివచ్చి, భర్త చేతికి కీ ఇచ్చింది.

"జాగ్రత్త ! చిన్నగా అతను వినకుండా వెయ్యండి ! అసలే ఆ మనిషివి పాము చెవులు. గద్ద చూపులు ... " భర్తను హెచ్చరించింది సుజాత.

ప్రసాద్ శరత్‌బాబు పడుకొని ఉన్న గది తలుపులను బయటినుంచి లాక్ చేసి, కీ తీసుకొని వచ్చాడు.

"లాక్ పడిందో లేదో లాగిచూశారా ?" అడిగింది సుజాత.

"ఆ. లాగిచూశాను. పడింది" చెప్పాడు భర్త.

"థ్యాంక్ గాడ్ !" గుండెల నిండా గాలి పీల్చుకుంది సుజాత.

ఇద్దరూ పడక గదిలోకి వెళ్లారు.

"ఏం చేద్దామనుకుంటున్నారూ ?"

"సుజాతా! నువ్వు కాసేపు పడుకో. రాత్రంతా నిద్రలేదు" అని పక్కకు వత్తిగిలి పడుకున్నాడు ప్రసాదు.

"నిద్రెలా పడుతుందండీ, అట్లాంటి మనిషి నట్టింట్లో తిష్టవేస్తేనూ ?"

సుజాత మెదడులో మెరుపు మెరిసినట్లు అయింది.

చివ్వున లేచి బెడ్‌మీద కూర్చుంది.

"మీ తెలివి నా తెలివి మండినట్టే ఉంది. ఆ తలుపు లాక్ లోపలనుంచీ, బయటినుంచీ కూడా తియ్యొచ్చు గదండీ ? ఒక కీ లోపల అతని దగ్గరే ఉందికదండీ ?"

"అవును ! నిజమే సుమా ?" అన్నాడు భర్త రెండోవైపుకు తిరిగి పడుకొని.

మ న సు క థ

"మెల్లగా అంటారేమిటండీ ? ఈపాటికి బయటికి వచ్చే ఉంటాడు. లేవండీ ! ఇంకా పడుకొనే తాపీగా చెబుతారేం ?" అంటూ సుజాత పక్కమీదనుంచి కిందకు దూకినట్టు దిగింది.

కర్టెన్లు తొలగించి గది కిటికీ రెక్కలు తెరిచింది.

తెలతెలవారుతోంది.

పాలవేన్ రోడ్డుమీద ఆగి ఉంది.

పనిమనిషి పాల సీసాలు పట్టుకొని గేటు తెరుచుకొని లోపలకు వస్తూ కన్పించింది.

"మిమ్మల్నేనండీ ! లేవండీ ! తెల్లగా తెల్లవారిపోయింది. లేచి మూర్తిగారికి ఫోన్ చెయ్యండి."

"ఇప్పుడతడికి ఫోన్ చెయ్యడమెందుకూ ?"

"ఎందుకేమిటండీ ? హంతకుణ్ణి ఇంట్లో పెట్టుకొని ఎందుకంటారేమిటండీ ?"

"పిల్లిని చంపాడని ఫోన్ చెయ్యమంటావా ?"

"మనుషుల్నే చంపడానికి ప్రయత్నం చేశాడు. నన్ను బావిలో పడెయ్యడానికి ప్రయత్నించాడు. త్వరగా లేచి ఫోన్ చెయ్యండి. అసలీపాటికి పారిపోయాడో ఏమో ! ముందు మీరు లేవండీ ! వెళ్ళి ఆ గదిలో ఉన్నాడో లేడో చూడండీ !"

"ఎక్కడికీ పోడు !"

"ఏమిటి నమ్మకం ? అలా నమ్మే ఇంత వరకూ తీసుకొచ్చారు. ప్రాణంమీదకే తెచ్చారు. స్నేహితుడని తీసుకొచ్చి ఇంట్లో పెట్టారు. కొంపకే ఎసరు పెట్టాడు."

"సుజాతా వాడిప్పుడే లేవడు. మూడు నిద్ర మాత్రలు ఇచ్చి పడుకోబెట్టాను."

సుజాత భర్తవైపు ఆశ్చర్యంగా చూసింది.

ఈయనను తను ఏమో అనుకుంది. అన్నీ కనిపెడుతూనే ఉన్నారు ? ఎంత తెలివైన పని చేశారూ ?

"మంచి పని చేశారండీ ! అయితే ఇదే మంచి సమయం ! మూర్తిగారికి ఫోన్ చేద్దాం ! అతను నిద్ర లేచేవరికి పోలీసులొస్తారు మన పీడ విరగడై పోతుంది."

"సుజాతా !"

"అయ్యో ఇంకా మంచం దిగరేమండి? సునీత భర్త పొద్దున్నే లేచి ఎటయినా వెళ్ళిపోతాడేమో నేనే వెళ్ళి ఫోన్‌చేసి వస్తానుండండి" అంటూ సుజాత డోర్ దగ్గరకు వచ్చింది.

"ఆగు ! సుజాతా !"

ప్రసాదు మంచంమీద నుంచి ఒక్క దూకు దూకి సుజాత చెయ్యి పట్టుకున్నాడు.

సుజాత నెత్తిన పిడుగుల వర్షం కురిసినట్టు అయింది.

మళ్లీ ఈ మనిషి ఇలా మారిపోయాడేమిటి ?

ఇంత జరిగాక కూడా ఇలా ప్రవర్తిస్తున్నాడేమిటి ?

సుజాతకు భర్తమీద మింగెయ్యాలన్నంత కోపం వచ్చింది.

భర్తమీద అనుమానం కలిగింది.

అనుమానంతోపాటు — అపనమ్మకం — అసహ్యం — అసహ్యంలోనుంచి భయం — ఆమె గుండెల్లో ముప్పేట గొలుసులా ఒకదాన్నొకటి పెనవేసుకున్నాయి.

సుజాతను బలవంతంగా లాగి మంచంమీద కూర్చోపెట్టాడు ప్రసాదు.

"సుజాతా ప్లీజ్ ! నేను చెప్పేది శాంతంగా విను. స్థిమితంగా ఉండు."

సుజాత ఉద్రేకాన్ని అణచుకోవడానికి ప్రయత్నించింది.

భర్త మాటలు వింతగా తోచాయి.

ఆమె అతని కళ్ళల్లోకి గుచ్చి చూసింది.

"నువ్వు నాకో సహాయం చెయ్యాలి ప్రామిస్ చెయ్యి."

"సహాయమా ? హంతకుడ్ని వదిలివేసే సహాయమా ? అందుకు ప్రామిస్‌కూడా చెయ్యాలా?"

మనసులోనే అనుకుంది సుజాత భర్తముఖంలోకి మౌనంగా చూస్తూ.

"ప్లీజ్ ! వాగ్దానం చెయ్యి – యూ మస్ట్ హెల్ప్‌మీ."


తన భర్త ప్రాధేయపడుతున్నాడు.

అతను ఎప్పుడూ తనతో ఇలా మాట్లాడలేదు ఇప్పుడు ఇలా .. ఇలా. అంటే..

సుజాతలో ఆలోచించే శక్తి మందగించి పోయింది.

తల బరువుగా వాలిపోయింది


చెమటతో వళ్ళు పేలినప్పుడు...



జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడర్ మీకు ఎండనుంచి తక్షణమే ఉపశమనాన్ని యిస్తుంది, ఎందుకంటే దానిలో 3 రకాలుగా ప్రభావితంగా పనిచేసే, ఋజువైన ఔషధీయుక్తమైన ఫార్ములా ఉంది.

- అది క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది.
- చెమటను పీల్చుకుంటుంది.
- దురదనుంచీ, మంటనుంచీ ఉపశమనం యిస్తుంది—తక్షణమే.

జాన్సన్స్*
ప్రిక్లీ హీట్ పౌడర్‌తో ఉపశమనాన్ని పొందండి.




చందనపు సువాసనలో గూడా దొరుకుతుంది.

ఎండలో తక్షణమే ఉపశమనం!

Johnson & Johnson*



''తిండి పోటీలో ఫస్టు ప్రైజు నీకే వస్తుందని
నువ్వు బయల్దేరినప్పుడే అనుకున్నా చెల్లాయ్ !''



మ న సు క థ

''సుజీ ! ఒక మనిషి నిండు జీవితం నీ చేతుల్లో ఉన్నది. నా స్నేహ ధర్మానికి ఇది అగ్నిపరీక్ష. నీ సహాయం లేకపోతే నేను నిలబడలేను. సుజీ ! నా బాధ ఏమిటో కాస్త అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. నీ సహాయం నాకు కావాలి. ప్లీజ్ ! ప్రామిస్ చెయ్యవూ ?'' అంటూ ప్రసాదు భార్య రెండు చేతులూ పట్టుకొన్నాడు.

సుజాత కరిగిపోయింది.

కదిలిపోయింది.

''అయ్యో అదేమిటండీ ?''

ఆమె కళ్ళల్లోకి నీరు చిమ్మింది

సుజాత భర్తను అమాంతం కౌగలించుకున్నది.

''ప్రామిస్ ! మీరేం చెయ్యమంటే అది చేస్తాను.'' ఆమె కంఠంలో దుఃఖం గరగరలాడింది.

''థ్యాంక్యూ ! నువ్వేమీ చెయ్యొద్దు. నేను చెప్పేది తాపీగా విని అర్థం చేసుకో. సానుభూతితో ఆలోచించు ఓపికపట్టి నీ సహాయాన్ని నాకు అందించు.''

''అలాగేనండీ ! అలాగే !'' సుజాత కళ్ళు తుడుచుకున్నది.

''వాడికి మతి స్థిమితంలేదు.''

''ఎవరికీ ?''

''నా స్నేహితుడు శరత్‌బాబుకు. అతను ఉన్మాద అవస్థలో ఉన్నాడు. అప్పుడప్పుడు మరీ ఇన్‌బాలెన్స్ అయిపోతాడు.''

సుజాత బరువుగా నిట్టూర్చింది.

''అదా అసలు విషయం ? రెండు రోజులుగా నా ప్రాణాలు ఇద్దరూ కలిసి తోడేశారు కదండీ ? ముందే ఎందుకు చెప్పలేదూ ?''

తలమీద నుంచి పెద్ద బరువును దించినట్టు అయింది సుజాతకు.

''ఇంతవరకూ వస్తుందనుకోలేదు. వాడా స్థితిలో ఉన్నట్టు అతడికి తెలియకూడదు. నీకు చెప్పాననుకో నువ్వు అతన్ని పిచ్చివాడిని చూసినట్టు చూస్తావ్. అందుకే భయపడి చెప్పలేదు. వాది పొరపాటే. ముందే నీకు అసలు సంగతి చెప్పి, జాగ్రత్తగా మసలుకోమని చెప్పి ఉండాల్సింది. అయితే కథ ఇంత దూరం వస్తుందని అనుకోలేదు. ఈ రెండురోజులుగా అతడి పరిస్థితి బొత్తిగా బాగా లేదు. ఎప్పుడూ ఇలా ఉండడు. చాలావరకు మామూలుగానే ప్రవర్తిస్తాడు. ఉన్మాద లక్షణాలు బొత్తిగా ఉండవు. మధ్య మధ్య 'ఆటూ-పోటూ'లా అతని మానసిక స్థితి దిగజారిపోతూ ఉంటుంది. అది చాలా అరుదుగా జరుగుతుంది. అటువంటి స్థితికి గురైనప్పుడు వారం పదిరోజులు వింతగా ప్రవర్తిస్తాడు. వింత పనులు చేస్తాడు. ఆ తర్వాత మళ్ళీ మామూలు మనిషి అవుతాడు. కొన్ని నెలల పాటు నార్మల్‌గానే ఉంటాడు.''

''అయ్యో పాపం ! అతన్ని గురించి చాలా అన్యాయంగా ఆలోచించాను. చాలా ఘోరంగా ఆలోచించాను. మతిలేని మనిషిని ఓ హంతకుడిగా చిత్రించుకున్నానండీ ! అతనిపట్ల చాలా కఠినంగా కూడా ప్రవర్తించాను. నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించాను. ఏదేదో అన్నాను. ఇప్పటికైనా చెప్పి మంచి పని చేశారు.''

''నాకు తెలుసు సుజా ! నువ్వు అర్థం చేసుకోగలవని ! అతను నా బాల్య స్నేహితుడు ! ప్రాణ మిత్రుడు. నిజం చెప్పాలంటే వాడికి నేను ఎంతో రుణపడి ఉన్నాను.''

''ఎందుకండీ మరీ అంత ఇదైపోతారూ ? మీ బాధ నా బాధ కాదా ? మీ స్నేహితుడి కోసం ఏం చెయ్యమన్నా చేస్తాను.''

''నువ్వలా అంటావని నాకు తెలుసు.''

''అనడమే కాదండీ...''

''చేస్తావని కూడా తెలుసు. నాకు నీమీద ఆ నమ్మకం ఉంది.''

''మెంటల్ ఆసుపత్రిలో ఉంచి ట్రీట్‌మెంటు ఇప్పిస్తే బాగుంటుంది కదండీ ?''

''అదీ అయింది. దానివల్ల వ్యాధి ముదిరింది. అదో ప్రత్యేకమైన మానసిక రుగ్మత. వాడికి అన్నీ తెలుస్తూనే ఉంటయ్. అర్థం చేసుకుంటాడు. అక్కడే వచ్చింది అసలు చిక్కు. హాస్పటల్‌కుగానీ, సైకియాట్రిస్టు దగ్గిరకుగానీ తీసుకెళ్తే వాడికి అంతా అర్థం అవుతుంది. తన మానసిక స్థితి బాగా లేదనీ, అందుకు చికిత్స చేస్తున్నారనీ అర్థం అవుతుంది. దాంతో వాడికి ఆ వ్యాధి ముదురుతుంది. ఇలా ఎన్నోసార్లు అవస్థలు పడ్డాం !''

''పిచ్చివాళ్ళకు తమకు పిచ్చి అని తెలుస్తుందంటారా ?'' సాలోచనగా అడిగింది సుజాత.

''తెలిస్తే పిచ్చి లేనట్టేగా ?''

''మరి శరత్‌బాబుకు అలా తెలుస్తుందంటున్నారుగా ?''

''తెలుస్తుంది అనడంలేదు. ట్రీట్‌మెంటు ఇవ్వడానికి ఎలాంటి ప్రయత్నం చేసినా అర్థం చేసుకుంటాడు తనకు పిచ్చి ఉందనీ, అందుకే ట్రీట్‌మెంటు ఇస్తున్నారనీను -- తనకు పిచ్చి ఉందనే ఆలోచన అతని మెదడులో నాటుకోగానే ఆ పిచ్చి ముదురుతుంది. వాడి మానసిక స్థితి మరీ అధ్వాన్నం అయిపోతుంది. అందుకని ...''

''అయితే పిచ్చివాళ్ళకు తమకు పిచ్చి ఉందని తెలుస్తుందన్నమాట !''

''తెలియదు. అలా తెలిస్తే ఇంకా పిచ్చేమిటి?''

''మరి మీ స్నేహితుడు శరత్‌బాబుకు అలా తెలుస్తుందని మీరే అంటున్నారు గదండీ ?''

తలగోక్కున్నాడు ప్రసాదు.

భార్య ప్రశ్నకు ఏం సమాధానం ఇవ్వాలో తెలియలేదు.

''అదికాదు సుజాతా! మరేమో...శరత్‌కు...''

''అది అలా ఉంచండి. అసలు మీ స్నేహితుడికి ఈ వ్యాధి ఎప్పట్నుంచి మొదలైంది ?''

''అది చాలా పెద్ద కథ !''

''అమ్మగారూ ! అమ్మగారూ !''

బయట పనిమనిషి తలుపు కొడుతున్నది.

సుజాత లేచింది

క్రొత్త ప్రెస్టీజ్




గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ కలిగిన క్రొత్త ప్రెస్టీజ్ అత్యంత భద్రమైన ప్రెషర్ కుక్కర్

100% భద్రత

అహార పదార్థములచే వెయిట్ వాల్వ్ మూయబడినచో ప్రెషర్ కుక్కర్‌లో హెచ్చు ఒత్తిడి కలుగును మామూలు కుక్కర్లలో అలాంటప్పుడు ప్రేలిపోకుండా నివారించగల శక్తి ఒకేఒక సేఫ్టీ ప్లగ్ మీద మాత్రమే అధారపడియుండును. కానీ అ సేఫ్టీ ప్లగ్ నకిలీదైతే-అప్పుడేమౌతుంది? సేఫ్టీ ప్లగ్ నకిలీదో, అసలైనదో మీరు గుర్తించలేరు. అందువలనే ప్రెస్టీజ్ వారు పూర్తి భద్రత కలిగిన ప్రెషర్ కుక్కర్‌ను రూపొందించినారు. సేఫ్టీ ప్లగ్ నకిలీదైనాకూడా ఫరవాలేదు.


క్రొత్త ప్రెస్టీజ్ పూర్తి భద్రత కొరకు రూపొందించ బడింది.

వంటగదిలో ప్రమాదాల నివారణకు సేఫ్టీ ప్లగ్ పై మాత్రమే ఆధారపడవలసిన అవసరములేని ఏకైక ప్రెషర్ కుక్కర్ "క్రొత్త ప్రెస్టీజ్". అందువలన నకిలీ విడిభాగాల విషయమై మీరు చింతించాల్సిన అవసరమేలేదు. మౌలికంగానే "కొత్త ప్రెస్టీజ్" పూర్తి భద్రతతో తయారుచేయబడినది. ఎలాంటి పరిస్థితిలోనైనా అత్యంత భద్రత కలిగిన దానిగా అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ దానిని తీర్చి దిద్దుతుంది.




అద్వితీయమైన గేస్కెట్ రిలీజ్ సిస్టమ్ ఎలా పనిచేస్తుంది.

ఏ హెచ్చు ఒత్తిడి మిగతా కుక్కర్లను ప్రమాదకరమైనవిగా మారుస్తుందో, అదే ఒత్తిడి క్రొత్త ప్రెస్టీజ్‌లో రూపొందించబడిన సేఫ్టీ సాధనాన్ని పనిచేయిస్తుంది. ప్రెషర్ కుక్కర్ మూతలో అమర్చబడిన 'గేస్కెట్ రిలీజ్ సిస్టమ్' రబ్బర్ గేస్కెట్‌ను సాగేలాచేసి, అధికమైన ఒత్తిడిని వదిలివేస్తుంది. కుక్కర్ బ్రద్దలవడం చిందర వందర కావడం ఏమీ ఉండదు.



క్రొత్త ప్రెస్టీజ్ మీకు ఎక్కువ సౌకర్యము నిచ్చును

గేస్కెట్ ఆవిరిని వదిలి పెట్టగానే మీరు చేయవలసింది దాని స్థానములోనికి దానిని తోయడము మాత్రమే. అప్పుడు మీ కుక్కర్ తిరిగి. వాడకానికి కొన్ని క్షణములలో సిద్ధము.



క్రొత్త ప్రెస్టీజ్ ఎంతో మన్నిక కలది



ఆవిరి ఒత్తిడి సమయమునైనను అపాయకరమైన స్థితికి చేరదు కనుక, కుక్కర్‌కు అరుగుదల చాల తక్కువ అందుచేతనే మిగతా మామూలు కుక్కర్లకన్న క్రొత్త ప్రెస్టీజ్ చాలాకాలము మన్నును.

క్రొత్త ప్రెస్టీజ్ వల్ల ఎన్నో అధిక లాభములు

* ఎక్కువ మన్నికైన దళసరి అడుగు.
* మన్నికైన స్టెయిన్‌లెస్ స్టీలు స్క్రూలతో బిగించిన దృఢమైన పిడులు
* ఎప్పుడు వేడెక్కని, పట్టునిచ్చు క్రొత్త "అక్సులరి" పిడి
* పటుత్వము, దృఢత్వము కలిగిన క్రొత్త "ట్రివేట్"

మరియు ఏ లాభములవలన భారతదేశములో 30 సంవత్సరములకు పైగా ప్రెస్టీజ్ కుక్కర్ అందరికి కావలసిన కుక్కర్ అయినదో ఆ లాభములన్నీ ఇందులో వున్నాయి.

TI తయారి.

Prestige



భారతదేశములో ప్రెషర్ కుక్కర్‌ను ప్రవేశపెట్టినవారు

మ న సు క థ

"ఉండండి ! నర్సమ్మ వచ్చింది. ఇంకా ఏం పడుకుంటారు ? బాగా తెల్లవారిపోయింది. కాఫీ చేసుకొస్తాను. ముఖం కడుక్కోండి" వదులైన జడను విప్పుకుంటూ అన్నది సుజాత.

ప్రసాదు పక్కమీద నుంచి లేచాడు.

"పాపం ! ఆయన ఎలా ఉన్నాడో ? ఓసారి వెళ్ళి చూడండి. ఆయన కూడా నిద్రలేస్తే వచ్చి చెప్పండి, కాఫీ పంపిస్తాను."

"ఇంకో గంటా, రెండు గంటల వరకూ లేవకపోవచ్చు. అయినా చూసివస్తాను."

"ముందు ఆ లాక్ తియ్యండి. అన్యాయంగ ప్రవర్తించాను. లాక్ చేసి లోపల పడేశాం. మీ కసలు మతి లేదండీ ?" భర్తమీద విసురుకొంది.

"అంతా నువ్వు చెయ్యమన్నట్టే చేశాను."

"ఘనకార్యం చేశారులెండి. నాకు ఆయనకు మతి సరిగ్గా లేదని తెలియక చెప్పాను. మీకు తెలిసి కూడా చేసిన నిర్వాకం ఏమిటి ? ఆ స్థితిలో ఉన్న మనిషిని మనం కనిపెట్టుకొని ఉండాలి. అంతేగాని ఆ స్థితిలో ఉన్న ఆయన్ను ఆయనపాటికి ఆయన్ను వదిలెయ్యడం అన్యాయం కదండీ ?"

ప్రసాదు తల వంచుకున్నాడు.

"ఇప్పుడు తల వంచుకొంటే ఏం లాభం ? ఐతే ముందు జరగవలసిందేదో జాగ్రత్తగా ఆలోచించి చేయండి."

"నువ్వీమాత్రం సహకరిస్తావనుకుంటే ..."

"ఏం ? నేను మాత్రం మనిషిని కానా ? నాకు మనసు లేదా ?"

ప్రసాదు మౌనంగా ఉండిపోయాడు.

"సరే ! వెళ్ళి ముందాయన్ని చూడండి. ఎలా ఉన్నాడో ఏమో పాపం !" అంటూ సుజాత పడక గదిలోనుంచి బయటికి వచ్చింది.

తలుపు తెరిచింది. పనిమనిషి పాలసీసా మెట్ల మీద పెట్టి వాకిలి ముందు ఊడుస్తూ కన్పించింది.

వీపును పైకెత్తుకొని, వంచిన నడుం పైకెత్తకుండానే, తల మాత్రం పైకెత్తి యజమానురాలిని చూసింది నర్సమ్మ.

"అదేంటమ్మగారూ ! అట్టున్నారేంటి ? మళ్లీ రాత్రి ఏమన్నా అయిందా ?"

"ఏమీ కాలేదులే ! రాత్రి నిద్రలేదు."

"అంతేగందా ? నిన్నకు మల్లే. ఏ పిల్లో బల్లో మళ్లీ ..."

"నీ బొంద ! అదేం లేదులేవే! పిల్లి కాలుజారి తొట్లో పడిచస్తే, నువ్వు నన్ను గాభరా పెట్టేశావ్. అది సరే ! మూడుకు బదులు రెండు పాలసీసాలే తెచ్చావేమే ?" పాలసీసాలను చూస్తూ అడిగింది సుజాత.

"ఆడేందో గొడవ జరిగిందంటమ్మా ! పాల సీసాల్లో బొద్దింకలుంటే శానా శీసాలు తీసేశారంట! అందుకని రెండే దొరికినాయ్ !"

"పాలసీసాల్లో బొద్దింకలా ?"

సీసాలు ఎత్తి, తిప్పి తిప్పి చూసుకుంది సుజాత.

(ఇంకా వుంది)

ఎక్స్‌ప్రెస్ రైల్లో యాభై గంటల ప్రయాణం గడచింది.

రాత్రి బెర్తుపైన పడుకొని నిద్రపోతున్న సమయంలో యెప్పుడో యెక్స్‌ప్రెస్ రైలు తెలుగు రాష్ట్రంలోకి అడుగుపెట్టింది. తెలుగు భాష తెల్లారాకగానీ అతడి చెవినబడలేదు.

"వీరగిరికోటకెళ్లాలంటే రేపు వుదయంవరకూ యెక్స్‌ప్రెస్ రైలులేదు. మధ్యాహ్నం మూడు గంటలకు పాసెంజరుంది. ఎక్స్‌ప్రెస్‌లో నయితే పన్నెండు గంటల ప్రయాణం. పాసెంజరులో వెళ్తే కోటీలో మారాలి. మొత్తం ట్వంటీ అవర్సు జర్నీ ..." అన్నాడు బుక్కింగ్ క్లర్కు.

"పాసెంజరులోనే వెళ్తాను. టికెట్టివ్వండి" అన్నాడు తాను.

పాసెంజరు రైలు యెద్దుల బండిలా మెల్లగా ప్రయాణం సాగిస్తోంది. అయినా అతడు విసుగు చెందడంలేదు. కంపార్టుమెంటులో రకరకాల గొంతుకలు కబుర్లు చెప్పుకుంటున్నాయి. ఆ మాటలు వింటూ, కిటికీలోంచీ అవతలికి చూస్తూ అతడు ప్రతి అయిదు నిముషాలకూ వోసారి పులకించి పోతున్నాడు.

రైలు యేదో స్టేషన్లో ఆగింది.

కిటికీలోంచీ తల వొంచి చూశాడు.

పెద్ద స్టేషనేమీగాదు.

స్టేషను మాష్టరు కొక రూము. ప్రక్కనే చిన్న వెయిటింగు రూము.

ఒక ఫర్లాంగు దూరంలో వూరు కనిపిస్తోంది.

ఊరినుంచీ స్టేషనుదాకా సిమెంటు రోడ్డున్నట్టుంది. రోడ్డుపైన సందడిగా వుంది.

క...మ...లా...పు...రం... పసుపుపచ్చని బోర్డుపైన నల్లటి అక్షరాలు.

"పేపర్... సిగరెట్స్... అరటిపండ్లూ... కమలాలూ... ఆపిల్స్..." తోపుడు బండిని లాక్కొస్తున్న అబ్బాయి కేకలు...

"ఇదిగో అబ్బాయ్ .. ఆ వీక్లీ యివ్వు..." జేబులోంచీ వొక రూపాయినోటు తీసి అతడి చేతి కిచ్చాడు కరుణాకరరావు.

పత్రిక నందుకొని పేజీలు తిప్పసాగాడు.

"ఈ పత్రికలే గనుక లేకపోతే తాను మాతృ భాషనే మరచిపోయి వుండేవాడేమో!..." అనుకున్నాడు.

రెండు నిముషాల్లో రైలు కదిలింది,

"ఇదిగో... నిన్నే... ఆ సూట్‌కేసు తీసి పైన బెట్టు...' మేంగూడా టికెట్లు తీశాం... కూర్చోవాలి..."

రావు తల పైకెత్తి చూశాడు.

నలుగురైదుగురు కుర్రాళ్లు... పదిహేడుకూ యిరవైకీ మధ్య వయస్సు. టీనేజ్ అన్నమాట! చిన్నపిల్లలని చెప్పడానికీ వీల్లేదు. యువకుల్లోకి చేర్చడానికీ కుదరదు. నూనూగు మీసాలు...పొడుగ్గా జుట్టు... జానపద చిత్రాల్లో ముగివేషాలేసుకుని తిరిగే కథానాయికలల్లే కనిపిస్తున్నారు.

"వినిపించడంలే? నీకే చెప్తున్నాను... ఆ సూట్‌కేసు తీసి పైన పడేయ్..." గులాబీ రంగు చొక్కా తొడుక్కున్న అబ్బాయి గద్దించాడు.

అతడికేసి విస్మయంగా చూశాడు రావు. ముఖంలో పాలబుగ్గల జాడయినా మాసిపోలేదు. చెంపలపైన బోడగడ్డిలా అక్కడక్కడా పిల్లి జుట్టు... రావుకు తన చిన్నకొడుకు జ్ఞాపకం వచ్చాడు. అతడి పెదవులపైన నవ్వొకటి వుదయించింది. "అంత కోపం యెందుకూ? నేను తీసి పెట్టనని చెప్పానా యేమిటి? రా బాబూ, యిలా కూర్చో! మీరూ రండి... అందరూ సర్దుకో వచ్చు... ప్లీజ్ సిడౌన్ హియర్..." సూట్‌కేసు తీసి పైనపెట్టి వాళ్లను ఆహ్వానించాడు.

నోటు పుస్తకాలమీ, టిఫెన్ కారియర్లనూ ఆ సూట్‌కేసు పక్కనే పడేసి వాళ్లు అయిదుగురూ బెంచీపైన సర్దుకుని కూర్చున్నారు.

"సినిమా యెలా వుందిరా?" తెల్లరంగు చొక్కా వేసుకున్న అబ్బాయి అడిగాడు.

"పరమ బోర్... సుత్తి కొట్టేసింది..."

"పాటలు బాగాలేవా?"

"ఒకటే డ్యూయెట్టు..."

"ఫైటింగు...?"

"ఫైటింగా పాడా? అంతా సంగీతం... సా...పా...సా..."

అందరూ పగలబడి నవ్వసాగారు.

"ఏం చదువుతున్నావు బాబూ!" రావు పలకరించారు.

"ఇంటర్ ..." గళ్లచొక్కా అబ్బాయి సమాధానం చెప్పాడు.

"కమలాపురంలో జూనియర్ కాలేజీ వుందా?"

"లేకపోతే...యింటర్మీడియట్ హైస్కూల్లో చదువుతారా యెక్కడయినా?" రోజా రంగు చొక్కా అబ్బాయి కిమక్కున నవ్వాడు.

అతడి మిత్రులందరూ శ్రుతి కలిపారు.

రావు కూడా స్పోర్టింగ్‌గా తీసుకుని నవ్వసాగాడు.

స్టూడెంటు కుర్రాళ్లు అతడివైపోసారి విస్మయంగా చూసి మళ్లీ కబుర్లలో పడిపోయారు.

అణు గడియారాలు!

జపానులోని తపాలా, టెలికమ్యూనికేషన్ల ప్రయోగశాలలో పరమాణు శక్తి గడియారాలను నిర్మించడానికి సన్నాహాలను చేస్తున్నారు. లేసర్ కిరణాలను వుపయోగించే యీ క్రొత్త గడియారాలు తయారీకి ఐదు సంవత్సరాలు పట్టవచ్చు. ప్రమాణాలను సాధించడంలో యీ గడియారాలు అత్యుత్తమైనవి అని చెప్పవచ్చు. ఈ గడియారాల్లో 30 లక్షల సంవత్సరాలలో ఒక సెకను మాత్రం వ్యత్యాసం రావచ్చు. జపానుదేశం లేసర్ టెక్నాలజీ, డిజిటల్ టెలికమ్యూనికేషన్లలో సాధిస్తున్న అద్భుత ప్రగతి యీ క్రొత్త గడియారాల తయారీని సాధ్యపరుస్తున్నాయి. ప్రస్తుత సీసియం పరమాణువుల నుపయోగించి పని చేస్తున్న గడియారాలు వున్నాయి. వీటికి ఇన్‌ఫ్రారెడ్ లేసర్ కిరణాలను కలపడం వలన ఇంతకంటే పదిరెట్లు మెరుగైన గడియారాలు తయారు కాగలవని భావిస్తున్నారు.

"నువ్వేమో మాట్నీకి చెక్కేశావ్! కాలేజీలో యేం జరిగిందో తెలుసా?"

"ఏం జరిగింది?"

"సురేష్‌గాడు గాంగును తీసుకొచ్చి మన రంగిణ్ణి కొట్టించాడు."

"నిజంగా!?"

"అవును ... మేమంతా పరిగెత్తుకొచ్చేశాం లేకపోతే మా పనిగూడా అయ్యేదే!"

"మొన్న వొక కోటింగిచ్చి చూపించాంగదా! వాళ్లేదటనా?"

"ఏదేమో! రేపు వుదయం లోపల నీ రక్తం కళ్లజూస్తానన్నాడట! ప్రతిజ్ఞగూడా చేశాడట!"

"వాడి మొహం! వాళ్ల తాత దిగిరావల్సిందే.. చూస్కో ... రేపు మధ్యాహ్నానికంతా నా తడాఖా చూపిస్తాను. దొంగవాయాలు ..."

రావు వులిక్కిపడి అతడివైపు చూశాడు.

ఆ అబ్బాయి మంత్రాలు చదువుతున్నట్టుగా యేవేవో బూతు మాటల్ని వల్లిస్తున్నాడు.

"కాలేజీ వుదయమే మూసేశారుగదా! మధ్యాహ్నం వీడెందుకెళ్లాడక్కకి?"

"బీవో ఫారం కోసం వెళ్లాడులే! వాళ్లక్కడ మనవాళ్లెవరైనా కనిపిస్తారా అని కాసుక్కూ మున్నార్ట!"

"ఒంటరిగా దొరికాడని మీసం తిప్పారన్న మాట! ఆ సూరిగాడికి అంతధైర్యం ఎక్కడినుంచీ వచ్చింది? చూస్తాను. వాడి ముక్కొలిరిచేస్తే సరిపోతుంది. ఒకసారి పుత్తూరు కెళ్లాలని వుందేమో!"

మళ్లీ బూతులు ...

వీళ్లేనా తనవాళ్లు?

ఇదేనా తనభాష?

ప్రతిమాటా ఒక బాణంగా మారి హృదయంలోకి దూసుకుపోతున్నట్టుగా రావు విలవిల లాడిపోసాగాడు.

"అయినా నువ్వింత పూలిష్‌గా బిహేవ్ చేస్తావనుకోలేమరా కిరణ్! వాళ్లు కాలేజీకి బదులుగా థియేటర్ దగ్గరికొచ్చి వుంటే?"

"వస్తే తెలిసేది! నేనేమీ అజాగ్రత్తగా లేము. ఇలా చూడు..." రోజా రంగు షర్టును పైకెత్తి చూపాడు. లోపల బెల్టుకు బదులుగా సైకిల్ చైనొకటి వ్రేలాడుతోంది.

"అంతేగాదు! ఇలా చూడు.." జేబులోంచీ పేనాకత్తి పైకొచ్చింది.

"మీరగూడా జాగ్రత్తగా వుండండి. ఈసారి అటో యిటో తేలిపోవల్సిందే! ఖూనీలు జరిగాల్సి వచ్చినా భయపడేది లేదు..." కోపంతో పిడికిలి బిగించాడతను.

"రేయ్... చైను లాగిసెట్టున్నారు..." తెల్ల చొక్కా అబ్బాయి లేచి డోర్ దగ్గరికి పరిగెత్తాడు.

ఇనప చక్రాలకు బ్రేకులు తగులుకుంటున్న చప్పుడు... తుపాకీ దెబ్బతిన్న గద్దలా రెక్కలు కొట్టుకుంటున్న ఫాను గోల... నట్టాడిపోయిన లైట్‌షేడ్ గొడవ...

కంపార్టుమెంటులోని వ్యక్తులందరూ స్టూడెంట్లకేసి చూస్తూ విస్మయంలో మునిగి పోయారు.

తల్లి నేల

"రేయ్ కిరణ్... వాళ్ళొచ్చేశార్రా!" తెల్ల చొక్కా అబ్బాయి గసలుబోస్తూ వచ్చేశాడు.

"ఎవర్రా ?..."

"ఎవరు ?..."

"వాళ్లేనా ?..."

అయిదుగురు కుర్రాళ్లూ కిటికీల దగ్గరికి పరిగెత్తారు.

రావు కూడా కిటికీలోంచీ తొంగిచూశాడు.

రైలు వారి కిరువైపులా రెండు మూడు మీటర్ల పొడవున్న మట్టిగుట్టలు... పైన మామిడి తోటలు... తోటకు మూరెడెత్తున్న కల్లు...

బ్రేకులు తన్నుకున్నాయి. రైలు పెద్దగా నిట్టూరుస్తూ నిలబడిపోయింది.

ఇంజను దగ్గర పెద్దగా అలజడి...

మెడ సారించి చూశాడు రావు.

యాభై అరవై మంది కుర్రాళ్లు... ఎవరి వయస్సూ యిరవైని సమీపించివుండదు. కొందరి చేతుల్లో వెదురుకర్రలు... మరికొందరి చేతుల్లో యినపకడ్డీలు... నలుగురయిదుగురు అబ్బాయిలు చొక్కాలు విప్పేసుకున్నారు. వాళ్ల మెడల్లో సైకిలు చైన్లు వ్రేలాడుతున్నాయి.

ఎగురుతూ, దుముకుతూ, పడుతూ, లేస్తూ, బిగ్గరగా కేకలేస్తూ రైలు ప్రక్కనే పరిగెత్తుకుంటూ ముందుకొచ్చేస్తున్నారు.

"ఏమిటండీ గొడవ ?..." ఎదుటి బెంచీలోని యువకుడు కంగారుగా ప్రశ్నించాడు. అతడి భార్య భయంతో ముడుచుకుపోతోంది.

"నాకూ తెలియదండీ..." అన్నాడు రావు.

"నేను లావెట్రీలో దాక్కుంటాను..." తెల్ల చొక్కా అబ్బాయి లావెట్రీలోకి దూరి తలుపేసుకున్నాడు.

"ఏమండీ! మీరు కాళ్లు పైకెత్తితే నేను సీటు క్రిందికి దూరేస్తాను..." గళ్లచొక్కా అబ్బాయి యేడుపు మొహం పెట్టాడు.

బ్లూ చొక్కావాడు సామాన్ల చెక్కపైకెక్కి కూర్చున్నాడు.

"ఇక్కడున్నాడ్రా వాడు..." బయటినుంచీ కేక...

"కిరణ్ గాడి పెట్టెలో వున్నాడ్రా!"

"పట్టుకోండి..."

"పట్టుకోరా వాణ్ణి ..."

"కొట్టండి వాయాల్ని ..."

"రేయ్ బుజ్జీ! యెక్కడా వా వైపు ..."

"దొంగవాయాలు ..."

"చంపేయండి ... తర్వాత చూసుకుందాం."

కుర్రాళ్లు కంపార్టుమెంటులోకి దూసుకొచ్చేస్తున్నారు.

రోజారంగు చొక్కా అబ్బాయి నిలువునా వణికిపోసాగాడు.

బెంచీల క్రింద స్థలం లేదు.

పైన ఖాళీలేదు.

కిటికీల కవతల జనం మూగిపోయారు.

అచేతనుడై బెంచీపైన కూలబడిపోయాడు.

"ఏరా వాయాలా!" చొక్కా విప్పుకున్న కుర్రాడొకడు అతడి షర్టు కాలరు పట్టుకొని పైకి లేవదీశాడు.

"ఏమ్రిటా కిరణ్‌గా! నన్ను కొడ్తానని సవాల్ చేశావటగదా! కొట్టుచూద్దాం" యింకో వ్యక్తి ముందుకు తోసుకొచ్చాడు.

"వాడు కొట్టేదేమ్రిటా? యింకా మాట లెందుకు వాడితో ... ఎయ్‌రా ముందు."

"తలాఒక దెబ్బ ... పైకి రక్తం కనిపించ గూడదు. కుమ్మిపారేయండి."

"ఏ కీలుకాకీలు విరిగిపోవల్సిందే."

"ముందు ఆ నోటిమీద యెయ్యండ్రా ఒక ధర్మేటు."

"మనవాడు పెద్ద బ్రూస్లీలే!"

కిరణ్ చొక్కా చినిగిపోయింది. ఒకరిమీద ఒకరు. ఒకర్ని తోసుకుంటూ మరొకరు అందరి చేతులూ కిరణ్ వీపుపైన్నే.

"అమ్మోయ్ ... నాన్నోయ్ ... బాబోయ్ .. అయ్యయో! సారీ! నన్ను వదిలేయండి" కిరణ్ గొంతుక స్పష్టంగా వినిపించడంలేదు. మాటల కంటే ముందుగా యేడుపే వినిపిస్తోంది.

రావు చూస్తూ వూరుకోలేకపోయాడు.

"బాబూ! నాయనా! చాలు చాలు...ఇకచాలు బిడ్డ అన్యాయంగా చచ్చిపోతాడు. వదిలేయండి" కిరణ్ చుట్టూ చేరిన కుర్రాళ్ల నందరినీ రెండ చేతులతో దూరంగా లాగేయసాగాడు.

"ఈయనెవర్రా!"

"నీకెందుకయ్యా యీ గొడవ ... దూరంగా వడు."

"పెద్ద హీరో బయల్దేరాడు. వందిట్లో పారెగాడు."

"దార్లో పోయేవాడివి, నీకు దీంతో యేంపని? వెళ్తావా లేదా ?"

రావు వీపుపైన కూడా నాలుగయిదు దెబ్బలు తగిలాయి.

అయినా అతడు తన ప్రయత్నాన్ని మానుకోలేదు.

బెల్లం చుట్టూ ఈగల్లా చుట్టుకున్న కుర్రాళ్ల నందరినీ దూరంగా లాగిపారేసి, కిరణ్‌ను అక్కున చేర్చుకున్నాడు.

"వదిలేయండి ... బాబ్బాబూ...చిన్నవాడు.. అన్యాయంగా చచ్చిపోతాడు" ఆక్రోశించసాగాడు.

"వెళ్తావా? నీకూ నాలుగు తగిలించమంటావా ?..."

"ఎవడో పిచ్చోడులాగున్నాడు. వాణ్ణి దూరంగా లాగేయండి ముందు."

వెనకనుంచీ బూతుల శతకం..

రావ్ కిరణ్‌కేసి చూశాడు. అతడి కళ్లల్లో కన్నీళ్లు ప్రవహిస్తున్నాయి. పెదవి చిట్లింది.. చెంప పగిలింది... తలలోంచీ నెత్తురు కారుతోంది

రావుకు తన చిన్నకొడుకు జ్ఞాపకం వచ్చాడు పిల్లల్ని రెక్కల క్రిందికి చేర్చుకునే తల్లికోడిలా హృదయానికి అదుముకున్నాడు.


కుర్రాళ్లలో పొంగు తగ్గింది.


"మాడూ, పెద్దాయినా! మర్యాదగా దూరంపో..."


"ముసలాయనకు గూడా పూజ కావల్సొచ్చుందిరా..."

"వీడిది గూడా వాడి కాస్టేనేమోరా!..."

అందరిలోకీ పొడుగ్గా కనిపిస్తున్న కుర్రాడి రెండు చేతులూ గట్టిగా పట్టుకున్నాడు రావు - "చూడు బాబూ! నాకంటే చిన్నవాడివి! అయినా







రండి
డిపీలాండ్
Dipy's
Dipy's

చేతులు జోడిస్తున్నాను. కుర్రాడు నజ్జుగుజ్జయి పోయాడు. చూడు యెలా యేడుస్తున్నాడో! నువ్వు బుద్ధిమంతుడిలాగున్నావు. వదిలిపెట్టేసెయ్యండి."

"నీకు తెలియదయ్యా! నువ్వొదిలిపెట్టు... వీడు పెద్ద హీరోలే! ఖూనీలు చేస్తాడట! పెద్ద మగాడు బయల్దేరాడు."

"ఖూనీలు చేసినవాళ్లకే పురిశిక్షలు వెయ్యడం లేదు. బాబ్బాబూ! మీ తమ్ముడిలాంటివాడు. కావలిస్తే పెద్దలముందు విచారిస్తే చాలదా? అంతగా అయితే ఫైన్ వేస్తే సరిపోతుంది గదా!"

"ఫైనా?! వీడెక్కడ కడ్తాడు?"

"వీడు గాకపోతే, వీడి నాన్న..."

"వీడి నాన్నా?!... సరెలెండి! ఆయన చేసిన నిర్వాకమే యిది! వాడే ఈ కొడుక్కు మద్దతు."

"మా నాన్నను వాడూ వీడూ అంటే వూరుకునేది లేదు. రేపు తెలుస్తుందిలే మీ కథ!" ఏడుస్తూనే అడ్డు తగిలాడు కిరణ్.

గిరుక్కున వెనుదిరిగి చూశాడు రావు. అతడికి చెప్పలేనంత కోపం వచ్చింది. "నోర్ముయ్యరా ముందు, చేసిన నిర్వాహం చాలదా యేమిటి?" అంటూ విసుక్కున్నాడు. మళ్లీ కుర్రాళ్లకేసి తిరిగి "చిన్నపిల్లవాడు! మంచీ చెడూ తెలియదు. ఏదో వాగుతున్నాడు. పోతేపోనీ వదిలేయండి" అంటూ నచ్చజెప్పబోయాడు.

"గురువుగారికి యింకా పొరు తగ్గలేదురా!" అంటూ వొకడు ముందుకురికాడు.

"ఎయ్‌రా! ఆ నోటిమీదనే యెయ్..." మరొకడు దూసుకొచ్చాడు.

"తన్నరా"

మళ్లీ అందర్నీ కిరణ్‌కు దూరంగా లాగేసరికి పది నిముషాలు పట్టింది.

మిగిలిన కంపార్టుమెంటులలోని ప్రయాణీకు లంతా దిగి చుట్టూ చేరుకున్నారు. డ్రైవరూ, ఫోర్మేనూ తమకేమీ పట్టనట్టుగా వో రాతిపైన కూర్చుని బీడీలు తగలేస్తున్నారు. గార్డూ, అండర్ గార్డూ కుర్రాళ్లతో మంతనాలు సాగిస్తున్నారు.

"నీకు తెలియదు నువ్వుండవయ్యా స్వామీ! మర్యాదగా చెప్తుంటే వినవ్వేం? వీడు దొంగ నాయాలు. ఏ కాలుకా కాలు ... ఏ కీలుకా కీలు ... అంతే!"

రావులో శక్తి సన్నగిల్లింది. రెండు చేతులూ జోడించి కిరణ్‌కు అడ్డంగా నిలుచున్నాడు.

"అయితే దెబ్బకు దెబ్బ కొట్టడం కంటే మరో మార్గమేలేదా? కావలిస్తే ఫైన్ వేయండి. అందరూ వెలివేసేయండి. అంతగా అయితే అపాలజీ రాయించుకోండి."

"రేయ్ ... వొక అయిడియా!" గడక్కర లాంటి అబ్బాయి ముందుకొచ్చాడు. "అందరూ ఆగండి...వొక అయిడియా! ఆయన చెబుతున్నాడు గదా! అపాలజీ రాయించుకుందాం."

"అపాలజీ యెందుకురా సుబ్బరాయుడూ! నీకేమైనా పిచ్చి పట్టిందా?" ఎవరిదో ఒక కంఠం హెచ్చరించింది.

"కాదేస్తే యేమొస్తుందిరా? 'నేను వెధవను... నా బుద్ధి గడ్డి తిన్నది. నేను అడ్డగాడిదను' – అని వాడే రాసివ్వాలి. ఎలావుంది నా అయిడియా ..."

"భలే భలే!"

"చూడు నాయనా! నువ్వు తెలివైన వాడివి లాగున్నావు. కావలిస్తే నేనే వ్రాస్తాను. సంతకం మాత్రం ఆ అబ్బాయే పెడ్తాడు" రావు అతణ్ణి ప్రాధేయపడసాగాడు.

"నువ్వెందుకు రాయడం? ఆ వెధవే రాయాలి."

"ఈ రోజుకీ శాంతి చాలు! అపాలజీ రాయించుకొని వదిలిపెట్టేద్దాం"

"ఇదిగో కాగితం ... పేనా యెక్కడ?"

"నా దగ్గరుందిలే!" కిరణ్‌ను కిటికీ ప్రక్కన కూచోబెట్టి ప్రక్కనే కూచుంటూ కేకేశాడు రావు.

వణుకుతున్న చేతులో కలమూ కాగితమూ చేతికి తీసుకున్నాడు కిరణ్.

"క్రిందికి అట్ట తీసుకోరా నాయాలా!"

ఒక అట్ట ముందు కొచ్చింది.

అతడు అందుకున్నాడు. కానీ అతడి చేయి ముందుకు కదల్లేదు.

"రాయి... నేను వెధవను ... అడ్డగాడిదను... స్టుపిడ్‌ను ... ఫూల్‌ను ... యిడియట్‌ను ... కుక్కను... నక్కను..." నవ్వులు... కేరింతలు.

రావు, కిరణ్ ముఖంలోకి చూశాడు – 'లాభం లేదు! చావనైనా చస్తాడేమోగానీ వీడు అపాలజీ రాసిచ్చేటట్టు లేదు' అనుకున్నాడు.

"అలా రాసే బావుండదు! రేపు యెక్కడయినా చూపిస్తే అందరూ జోక్‌గా తీసుకుంటారే తప్ప దీన్ని నమ్మరు. అపాలజీ అలాగాదు రాయడం! ఎందుకూ? నేను రాసి చూపిస్తాను గదా!" అంటూ కాగితాన్ని తన చేతికి తీసుకున్నాడు. 'ఐయామ్ సారీ! తప్పు నాదే! మరోసారి యిలా చేయను. భగవంతుడి సాక్షిగా చేయను. మా అమ్మపైన వొట్టు ... ఈ భూమిపైన ప్రమాణం చేసి చెప్తున్నాను' గబగబా నాలుగక్షరాలు గిలికి కిరణ్ చేతికిచ్చాడు. "సంతకం పెట్టేయరా తండ్రీ! లేకపోతే వాళ్ళు చంపేస్తారు" అన్నాడు.

"పెట్టరా నాయాలా!"

'మిత్రీ మిత్రీ చూస్తాడు చూడు."

"సంతకం పెట్టు...లేకపోతే వీళ్లు వూరుకోరు. తప్పించుకునే మార్గమే తెలియని వాడివి. నీకీ గొడవలెందుకు? మీ అమ్మా నాన్నా యెలా విలవిలలాడిపోతున్నారో యేమిటో! సంతకం చేసేయ్."

కిరణ్ అంత యేడుపులోనూ రావుకేసి పురిమి చూశాడు. అంతలో యేమనుకున్నాడో యేమిటో – కాగితంపైన సంతకాన్ని బరికేశాడు.

"దొంగనాయాలు... అక్షరాలు గూడా వొంకరే!..." నవ్వుతూ వో కుర్రాడు కాగితాన్ని చేతికి తీసుకున్నాడు.

"ఇక పదండ్రా! గార్డుగారు యేడుస్తున్నారు."

"బాబూ వెళ్లండి!" ప్రయాణీకులు కొందరు వేడుకున్నారు.

"టైమయిపోయిందయ్యా నాయనా!" గార్డు ప్రాధేయపడుతున్నాడు.

"పదండ్రా! మళ్లీ తోకాడిస్తే ఈసారి కాళ్లూ, గళ్లంతే!"

"గురుంచుకోరా యిడియట్..."

ఇక యిలా కుదరదన్నట్టుగా గార్డు విజిల్ వేసి పచ్చజెండా వూపేశాడు.

కుర్రాళ్లు వొకరివెంట వొకరుగా క్రిందికి దూకసాగారు.

ఇంజను గొట్టంలోంచి ఆవిరి బుసలు కొట్టింది.

కీచుమన్న కూత...

రైలు కదిలింది.

ప్రయాణీకులందరూ సర్దుకుని కూర్చున్నారు.

తెల్లచొక్కా అబ్బాయి లావెటరీలోంచి బయటి కొచ్చాడు. గళ్లచొక్కా కుర్రాడు బెంచీ క్రిందినుంచీ యివతలి కొచ్చేశాడు. బ్లూచొక్కావాడు పైనుంచీ కిందికి దిగాడు.

మిత్రుల్ని చూడగానే యేడుపునాపేసి ముంగి మూతి పెట్టుకుని కూర్చున్నాడు కిరణ్.

"బంగారంలాంటి చొక్కా... తుక్కుతుక్కయి పోయింది గదరా!"

"ప్చ్... బనీను గూడా క్లోజ్..."

"పాంటు మాత్రం... చింపిపారేశారే!"

"రేయ్ తల్లోంచి నెత్తురొస్తోంది..."

"రాక్షసులు! పెదవులు చిట్లిపోయాయి."

"రోగ్స్! వీపుపైన సైకిలు చైను గీసుకుపోయింది."

ఒకరి తరువాత వొకరు పరామర్శ చేయసాగారు.

"అయినా మంచి ఫ్రెండే దొరికాడు మీకు! దెబ్బలయినా తింటానంటాడుగానీ సంతకం చేయనంటాడే!" అంటూ చిరునవ్వు నవ్వాడు రావు.

కిరణ్ రివ్వున తల పైకెత్తి రావుకేసి పురిమి చూశాడు. చివాలున పైకి లేవబోయాడు. కానీ "అబ్బా!" అంటూ కాలు పట్టుకుని కూలబడిపోయాడు.

"ఏమయిందిరా? కాలు విరిగిందా యేమిటి?" బ్లూచొక్కా కంగారుపడ్డాడు.

"లేదుగానీ యిలా రా" – అంటూ అతణ్ణి దగ్గరికి పిలిచి, అతడి భుజాలపైన చేతులేసుకుని పైకి లేచాడు కిరణ్. నలుగురూ మెల్లగా డోర్ దగ్గరున్న స్థలంలోకి వెళ్లి నిలబడి మంతనాలు చేసుకోసాగారు

"చూశారా సార్! మాన్నర్స్ లెస్ బ్రూట్స్... మీరెంత కష్టపడి కాపాడారు వాణ్ణి! మిమ్మల్నే మింగేసేటట్టు చూస్తాడేమిటి వాడు?" ఎదుటి బెంచీలోని బుష్షర్టు యువకుడు కారాలు మిరియాలూ నూరసాగాడు.

"పోనీలెండి! కుర్రతనం! ఆవేశం యెక్కువ" రావు నవ్వేశాడు.

"ఇంతకూ ఈ గొడవకంతా కారణమేమిటండీ?" బుష్షర్టు యువకుడి భార్య ప్రశ్నించింది.

"తెలియదమ్మా నాకు" అన్నాడు రావు.

"మీకూ తెలియదా?" ఆమె ఆశ్చర్యచకితురాలైపోయింది. "ముక్కూ మొహం తెలియని కుర్రాడిపైన అంత అక్కరెందుకండీ మీకు?"

"నిజంగా నాకేమీ తెలియదమ్మా! నేనూ మీలాంటి పాసెంజర్నే! సిరగిరికోటకు వెళుతున్నాను. అయినా గొడవెందుకయితే మనకేమిటి చెప్పు? అంతమంది వొక్కటై ఆ కుర్రాణ్ణి కుమ్మేసారే

స్తుంటే యెంతటి వాడికైనా గుండెల్లో దేవినట్టుండదా చెప్పు!"

"అసలు కారణమేమిటంటే ..." అవతలి వైపు కిటికీ దగ్గర కూర్చున్న వ్యక్తి గొంతు సవరించుకున్నాడు — "మామూలు సంగతే లెండి! అన్నిచోట్లా జరుగుతున్న విషయమే! మరేమీలేదు, వారం రోజుల క్రితం కమలాపురంలో స్టూడెంటు యెలక్షన్లు జరిగాయి. అక్కడ రెండు కాస్టులు ఒక దాన్నొకటి డామినేషన్ చేసేయాలని కత్తులు నూరుకుంటూ వుంటాయిలెండి! చిన్నపిల్లలనుకుంటున్నారేమో, వీళ్ల పెద్ద వాళ్లకేమీ తీసిపోరు. ఇద్దరు కాండిడేట్లకూ తలా పాతికైదు వేలు ఖర్చయిందట! పోలీసు ప్రొటెక్షనులో పోలింగు జరిగింది. ఎవడో వొకడు గెలిచాడు. ఓడినవాడు వూరుకుంటాడా చెప్పండి? కొట్లాటలూ, దొమ్మీలు... ఎదుటి పక్షంలోనివాడు వొంటరిగా కనిపిస్తే వాడిపని గోవిందా! కాలేజీకి సెలవులు డిక్లేర్ చేసి వారం రోజులయింది. రెండు మూడురోజులు నన్నాట్ ఫోర్ సెక్షను గూడా విధించారు. మీరు క్రొత్తగా వస్తున్నారు కాబట్టి మీకు తెలియదుగానీ మాకీ స్టూడెంటు లీడర్ల పేరు బాగా పరిచితమే! ఈ కిరణ్‌ది సోమన్నపాలెం. అంటే వచ్చే స్టేషనన్న మాట! రోజూ ఈ రైల్లోనే కాలేజీకి వెళ్లివస్తాడు. ఆ సురేష్‌దేమో చింతపల్లె! చైను లాగారు చూడండి — అక్కడికి రెండు ఫర్లాంగుల దూరంలో వొక పల్లెటూరు. వాడి గాంగులోని వాడెవడో కమలాపురం నుంచీ రైల్లోనే వచ్చాడు. అంతా ప్రీప్లాన్‌డ్ మాట! వీళ్లిక్కడ కాసుక్కూచున్నారు. వాడు చైనులాగి రైలు నాపేశాడు. ఈ రైల్లో నయితే వీడు వొంటరిగా దొరుకుతాడని నమ్మకం."

"ఈ సంగతి వాళ్ల అమ్మా నాన్నకు ..." రావు అడ్డుతగిలాడు.

"అందరికీ తెలుసు ... కిరణ్‌గాడి నాన్న పెద్దలాండు లార్డు. ఎలెక్షన్లకని కొడుకడిగితే నాలుగు వేలిచ్చాడట! ఇక సురేష్‌గాడి సంగతీ అంతే!"

"గొడవ జరుగుతుందని తెలిసినప్పుడు డ్రైవరు రైలు నాపకుండా తీసుకెళ్లిపోతే బావుంటుంది గదండీ ..."

"చైనులాగారుకదా! గబగబా వ్యాక్యూమ్ సరిజేసుకుని బయల్దేరారనుకోండి! మళ్లీ చైను లాగుతారు. ఒక్కసారి చైనులాగితే నూర్రూపాయలు బొగ్గు వేస్టవుతుందట. డ్రైవరు గొణుక్కుంటూ వుంటే విన్నాను."

"అయినా మీరు చాలా రిస్క్ తీసుకున్నారు సార్!" ప్రయాణీకుడొకడు సానుభూతి చూపాడు.

"ఈ టీనేజ్ కుర్రాళ్లున్నారే — వీళ్ళు అటు పెద్దవాళ్లూ గాదు, యిటు చిన్నవాళ్లూగాదు. ఈ వయస్సులో అందరూ కోతుల్లా ప్రవర్తిస్తారట! ఎక్కడో చదివాన్లేను ... అన్నట్టు మీ షాక్కు గూడా కాలర్ దగ్గర చినిగినట్టుంది. చూసుకున్నారా సార్ మీరు ..." బుష్ షర్టు యువకుడు అడిగాడు.

మెడతిప్పి షర్టునోసారి చూసుకుని "పోతే పోనీలెండి! ఆ అబ్బాయి బతికిపోయాడు. అంతే చాలు!" అంటూ చిరునవ్వు నవ్వాడు రావు.

"సోమన్నపాలెం వచ్చేసిందండీ! ఇక్కడ రైలుకు వాటరింగ్ వుంటుంది. అయిదు నిముషాలు ఆగుతుంది రైలు... ఇదే మా వూరు..." అవతలి వైపు కిటికీ దగ్గర కూర్చున్న నడివయసాయన పైకిలేచాడు.

రైలు స్టేషన్లో ఆగింది. కంపార్టుమెంటు సగానికి పైగా ఖాళీ అయింది.

"నేమా వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటాను" అంటూ పైకి లేచాడు రావు.

"ఇదిగో... యింకా యిక్కడే వున్నార్రా వీడు" కిరణ్ కంఠం ఖంగున మ్రోగింది.

"చూస్తారేమిటి? వడ్డించండి తలా నాలుగు... రైలు కదులుతుందేమో! త్వరగా కానీ..." మరో కంఠం.

కుర్రాళ్ల గుంపుకు మధ్యలో రావెక్కడ వున్నాడో కనిపించడంలేదు. అతడి కేకలు సైతం వినిపించడంలేదు.

"ఏమిటిది? యేమిటీ అన్యాయం!" బుష్‌షర్టు యువకుడు ఆక్రోశించాడు.

"నోర్మూసుకుని కూర్చో! లేచావంటే నీకూ పూజవుతుంది." ఒక కుర్రాడు హుంకరించాడు.

బుష్‌షర్టు యువకుడి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అతడి భార్య కళ్లు రెండూ గట్టిగా మూసుకొంది.

"అందరూ వొకటిగా వద్దాం వుండమంటే మీరంతా తొందరగా వచ్చేశారెందుకు? ఇదేనా ఐకమత్యమంటే?" కిరణ్ గొంతుక మళ్లీ వినిపించింది.

"ఇలా అవుతుందని మాకేం తెల్సు..."

"అయినా అపాలజీ యెందుకు రాసిచ్చావురా నువ్వు? ఆ సూరిగాడు దానికి ప్రేమ గట్టిగా కాలేజీలో తగలేస్తున్నాడట..."

"నేనెక్కడ రాసిచ్చాను? వీడే బలవంతంగా నాచేత సైన్ చేయించాడు. దొంగనాయాల్ని.. ఎముకలొక వరస యిరిచేయండి."

"మహా అయితే స్పృహ తప్పేటట్టు కొట్టేవాళ్లేమో! అంతేగదా? ఇప్పుడు చూడు! ఎంత అవమానం! ఇంతకంటే చావే మేలు!"

"ఖూనీలు చేసేంత ధైర్యమా ఆ వెధవలకు?"

"వాళ్ల సంగతేమిటో రేపు చూద్దాం."

"అన్నింటికీ వీడే కారణం... అదిగో రైలు కదులుతోంది... తలా నాలుగు వడ్డించండి."

చిన్న జర్క్‌తో రైలు ముందుకు కదిలింది. కుర్రాళ్లందరూ కిందికి దిగసాగారు.

కిరణ్ రావు శరీరానికి దగ్గరగా వచ్చాడు కాండ్రించి ముఖంపైన వుమ్మి, బూతులు చదవసాగాడు.

"ఇక చాల్లే రారా! రైలు స్పీడు హెచ్చింది."

కిరణ్ ప్లాట్‌ఫాం పైకి దూకేశాడు.

"సార్... సార్... ఎలా వున్నారండీ..." బుష్‌షర్టు యువకుడు యేడుపు గొంతుకతో పలకరిస్తూ కుదిపి చూశాడు.

"బాబాయిగారూ! మీకేమయ్యిందండీ" అతడి భార్య యేడ్చేస్తోంది.

"అయ్యో! బట్టలు నాశనమయ్యాయి ఒళ్లంతా రక్తమే!..."

"కాస్త జరగండి నాయనా! నోట్లో కాసిని మంచినీళ్లయినా పోద్దాం" ఒక ముసలావిడ అతడి తలనుతీసి వొళ్లో పెట్టుకుంటూ హెచ్చరించింది.


పెదవుల్ని బలవంతంగా విడదీసి గ్లాసుతో నీళ్లు పోయసాగింది. ధార ... ఈ గడ్డలోంచీ పైకొచ్చిన జలధార ... పెదవుల్లోంచీ కారుతున్న రక్తంతో కలిసి గొంతులోకి జారింది.


బలవంతంగా కళ్లు తెరిచి చూశాడు అతను. అంతా మసకగా కనిపిస్తోంది.

'ఎవరీమె! ముసలిది ... వొళ్లంతా ముడతలే! ముగ్గుబుట్టలాంటి తల ... కళ్లల్లో నీళ్లు. శరీరమంతా వొణుకు ..."

"అమ్మా!" ముద్దగా వొక కేక బయటికొచ్చింది.

కరుణాకరరావుకు మళ్లీ స్పృహ తప్పింది. ●


విమల్ ప్రవేశపెడ్తున్నారు
భారత దేశపు హై-ఫ్యాషన్
షర్టింగ్‌ల అతి
విస్తృత శ్రేణి
ప్లెయిన్స్·ప్రింట్స్·ప్యానెల్స్·చెక్స్·స్ట్రైప్స్
1600కు పైగా


VIMAL
A RELIANCE PRODUCT
షర్టింగ్‌లు



'పన్నీరు పుష్పాలు'లో ప్రతాప్ పోతన్, రాధిక

సినిమా విశేషాలు

-జి. వి. జి.

"ఊరంతా సంక్రాంతి"

'ప్రకృతి సౌందర్యానికీ, పవిత్రతకూ ప్రతీకగా ఉన్న గ్రామసీమల సౌభాగ్యంతో అన్యోయుతలు. అనేకులున్నారు అనుభూతులతో ఎన్నో ఆశలున్నాయి, ఎన్నో ఆశయాలున్నాయి వీటన్నింటి మధ్య మంచికి చెడుకి జరిగే సంఘర్షణే ఈ చిత్రం ఇతివృత్తం," అన్నారు కోటగిరి ఫిలింస్ వారి పై చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాసి, దర్శకత్వం వహించే దాసరి నారాయణరావు మార్చి 1 నుంచి 10 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది ఎ ఎన్ ఆర్, కృష్ణ, జయసుధ, శ్రీదేవి, సత్యనారాయణ రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, నాగేష్, సాక్షి రంగారావు, రమాప్రభ, రాజసులోచన పాల్గొంటున్నారు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం సంగీత దర్శకుడు వి ఎస్ ఆర్ స్వామి ఛాయ, భాస్కర రాజు శిల్పం, కోటగిరి కూర్పు, నందం హరిశ్చంద్రరావు మన్నె రాధాకృష్ణ సహ దర్శకత్వం నిర్వహిస్తున్నారు కోటగిరి గోపాలరావు నిర్మాత

దుర్గా నాగేశ్వరరావు దర్శకత్వంలో సత్యనారాయణ ప్రొడక్షన్స్ చిత్రం

"మురళీమోహన్, రాధిక, మోహన్‌బాబు ప్రధాన భూమికలు నిర్వహిస్తారు," అన్నారు పై సునీల్ చౌదరి ఈయన సమర్పించే సత్యనారాయణ ప్రొడక్షన్స్ వారి చిత్రానికి పై శ్రీనాథ్ నిర్మాత కాశీ విశ్వనాథ్ సంభాషణలు, ఎం ఎస్ విశ్వనాథం సంగీతం, కె ఎస్ హరి ఛాయ, సత్యంకూర్పు, భాస్కరరాజు శిల్పం నిర్వహిస్తారు "చిలకలూరిపేటలో ఏప్రిల్ 28 నుంచి మే 10 వరకు, మే 20 నుంచి జూన్ 6 వరకు షూటింగ్ పూర్తి చేసాం," అన్నారు శ్రీనాథ్, దర్శకత్వ బాధ్యతలు వహించే దుర్గా నాగేశ్వరావు

రామకృష్ణ, గీతాంజలి నిర్మించిన "శ్రీనివాస కళామందిర్" ప్రివ్యూ థియేటర్

"చలన చిత్ర నిర్మాణ సంస్థల కేంద్రస్థానంలో, అందరికీ అనువైన ప్రదేశంలో ఒక చక్కని ఆధునాతనమైన ప్రివ్యూ థియేటర్ నిర్మించాలని మేం ఎంతోకాలంగా అనుకుంటూ వచ్చాం అది ఇప్పటికి నెరవేరింది", అన్నారు హీరో రామకృష్ణ ఈయన, ఈయన సతీమణి గీతాంజలి కలిసి పాండీ బజార్ దగ్గరగా పానగల్ పార్క్ పక్కన నిర్మించిన ఎ సి థియేటర్‌కు ఫిబ్రవరి 28న ఎన్ టి ఆర్ ప్రారంభోత్సవం చేశారు

చిన్నారి మనసులు

"మనస్సులను ఏకం చేసే ప్రేమను ఎన్నో తారతమ్యాలు వేరు చేయడానికి ప్రయత్నిస్తాయి రెండు విభిన్న వయస్సుల జీవితం సమాంతర రేఖలా మారుతుందా ? ఇద్దరి 'చిన్నారి మనసుల' కలలూ, కల్పనలూ ఊహల నుంచి వాస్తవికతను చవి చూస్తాయా ? పిల్లల పెంపకంలో పెద్దలు వహించవలసిన జాగరూకతలను కూడా అంతర్గతంగా గుర్తు చేస్తూ, నేటి యువతరానికి కనువిప్పు కలిగించే ఇతివృత్తం," అన్నారు అశ్విని కార్తిక చిత్రవారి "చిన్నారి మనసులు" చిత్ర నిర్మాణతను చేపట్టిన పాత్రికేయుడు బి ఎ వి శాండిల్య శరత్‌బాబు, రూప, రాణీ పద్మిని, మదన్, దిలీప్ పాత్రధారులు బి వెంకటేశ్వరరావు సంభాషణలకర్త శ్రీమతి లలితారమణ సమర్పణలో శ్రీమతి డి సీతా పద్మరాజు ఈ చిత్ర నిర్మాత "ప్రముఖ తమిళ దర్శక నిర్మాత స్వర్గీయ ఎ ఎల్ శ్రీనివాసన్ కుమారుడు ఎ ఎల్ ఎస్ కన్నప్ప తొలిసారిగా దర్శకత్వం వహించిన ఈ చిత్రం దర్శకుని భావుకతకు, సృజనాత్మక శక్తికి మచ్చుతునకగా నిలిచిపోగలదు," అన్నారు నిర్మాత

'చిలిపి చిన్నోడు'లో మాధవి



'ప్రేమ మూర్తులు'లో





'గోపాల కృష్ణుడు'లో ఒక సన్నివేశం


ఎం. ఎస్. రెడ్డి చిత్రం "ఏకలవ్య"లో పాత్రలు - పాత్రధారులు

కృష్ణ—ఏకలవ్య, గుమ్మడి—ద్రోణాచార్యులు, శరత్‌బాబు—అర్జునుడు, మురళీమోహన్ శ్రీకృష్ణుడు, సుధాకర్ — అశ్వత్థామ, జె. వి. సోమయాజులు — భీముడు, నూతన్ ప్రసాద్—చెన్నుదొర, హరిబాబు—ధర్మరాజు, విజయ్ — నకులుడు, లక్ష్మీకాంత్ — సహదేవుడు, ప్రసాద్‌బాబు—దుర్యోధనుడు, రవికాంత్. కర్ణుడు, సి. హెచ్. కృష్ణమూర్తి—కృపాచార్యులు, మాడా—చిన్నా, మాస్టర్ వెంకటేశ్వర్లు—రంగ, జయప్రద—గౌరి, సుజాత—లలితాంబ, కృష్ణవేణి—కావేరి, ఆదోని లక్ష్మి కృపీదేవి, కవిత—రాజనర్తకి, ద్రుపదుడు — గిరిబాబు. మార్చి 13న ప్రసాద్ స్టుడియోలో సెట్స్‌కు వెళ్లిన కౌముది పిక్చర్స్‌వారి ఈ చిత్రం షూటింగ్ మార్చి 15నుంచి 26వరకు మదుమలై అడవి ప్రాంతాల్లో జరిగింది. కొండవీటి వెంకటకవి, ఆప్పలాచార్య సంభాషణలు, మల్లెమాల పాటలు, పద్యాలు రాశారు. కె.వి. మహదేవన్ సంగీతం, ఎస్. ఎస్. లాల్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, మార్తాండ్‌కూర్పు, శేషు నృత్యాలు, జయంపుకృష్ణ—గణేశ్ సహకార దర్శకత్వం, శ్రీనివాసరెడ్డి సహదర్శకత్వం నిర్వహిస్తున్నారు. "మే నెలకు షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు డైరెక్టర్ విజయారెడ్డి.

[40వ పేజీ చూడండి]



రాధ, శోభన్‌బాబు



'టెంగు రంగడు'లో చిరంజీవి

ఊహాల ఊయ్యాల - 3

రంగుల బొమ్మల కథ బాపు




[ఇంకా ఉంది]

మహాబలుడు దారాసింగ్ అంటున్నారు: "బలంగా ఎదగండి, న్యూట్రముల్ మొనగాడవండి."



ప్రసిద్ధ మల్లయుద్ధ వీరుడు దారాసింగ్ అభిమానాన్ని న్యూట్రముల్ చూరగొందంటే ఆశ్చర్యం ఏముంది! అముల్ వారి న్యూట్రముల్‌లో శరీర ఆరోగ్యానికీ, బలానికీ కావలసిన ఎన్నో పోషక తత్వాలు పుష్కలంగా ఉన్నాయి—అతి శ్రేష్ఠమైన మాల్ట్, రుచికరమైన కోకో, మీగడ కట్టిన అముల్ పాలు, శక్తితో నిండిన ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజ పదార్థాలు. పైగా, న్యూట్రముల్ రుచి కూడా అద్వితీయం! ఇవన్నీ కూడా బోర్న్‌విటా, బూస్ట్, మాల్టోవాల కంటే ఎంతో తక్కువ ధరకే!



మార్కెట్ చేయువారు:
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్
మార్కెటింగ్ ఫెడరేషన్ లి.
ఆనంద్ 388 001 గుజరాత్



'పగబట్టిన సింహం'లో జ్యోతిలక్ష్మి

కోరుకున్న మొగుడులో కానిస్టేబుల్ మొగుడు!

చిట్టి (రమాప్రభ) శోభనం పెళ్ళికూతురిలా ముస్తాబై, గదంతా అలంకరించి, మంచంమీద మల్లెపూలు చల్లుతూండగా ఆమె భర్త కానిస్టేబుల్ దుర్ముహూర్తం (సత్యనారాయణ) వచ్చాడు 'ఈ డెవలప్‌మెంట్‌లన్నీ చూస్తూంటే, ఈ వేళ మన శోభనం రాత్రి గుర్తొస్తున్నదే!'' అన్నాడు

''ఆ రోజులాగ ఇవ్వాళ కూడా నువ్వు నైట్ డ్యూటీకి వెళ్ళిపోనంటే – ఓ సంగతి చెబుతాను ఇవ్వాళ మన పెళ్ళిరోజు తెల్సా ?'' అని చిట్టి మురిసిపోతూండగా వీధి తలుపు తట్టిన చప్పుడైంది వెంటనే ఎవరో ''ఏమండీ, దుర్ముహూర్తంగారూ! తలుపు తీయండి! దొంగ పడ్డాడండీ – దొంగ!'' అంటూ బయటనుంచి కేకలెట్టారు

సినిమా

[37వ పేజీ తరువాయి]

''మీరు వెళ్లకండి! అరిచీ అరిచీ వాళ్లే వెళ్ళిపోతారు వెధవగోల!'' చిట్టి విసుక్కుంది

దుర్ముహూర్తం అటెన్షన్‌లో నిలబడ్డాడు 'ఈ దుర్ముహూర్తం ఈ వీధిలో ఉండగా – ఆ దొంగ రాస్కెల్ ఈ వీధికి రావడానికి వాడికెంత ధైర్యం ? ఉండు వాడి సంగతి తేల్చేస్తాను,'' అంటూ వెళ్లి తలుపు తీశాడు

ఇద్దరు వ్యక్తులు రొప్పుతూ రోజుతూ, ''మా ఇంట్లో ఓ దొంగ పడ్డాడండి పట్టుకున్నామండి,'' అన్నారు.

''అయితే, వాడ్ని తిన్నగా స్టేషన్‌కి తీస్కెళ్ళడం మానేసి, ఇక్కడికెందుకొచ్చారు ? ఈయనిప్పుడు డ్యూటీలో లేరు,'' అంది చిట్టి

'నటన'లో శ్రీవల్లి



''లేకపోతే మాత్రం – దొంగ పడ్డాడని తెలిశాక ఇమ్మీడియట్‌గా పరుగెత్తుకెళ్ళి, వాడ్ని పట్టుకుని స్టేషన్‌కు అప్పజెప్పాలి అదీ రూలు,'' అన్నాడు దుర్ముహూర్తం

''ఏమిటండీ రూల్సు మాట్లాడుతున్నారు ? పోలీసుగా మీరు డ్యూటీ చేయడం రూలైతే, నాకు తాళి కట్టిన భర్తగా నాతో కాపురం చేయడం రూలు కాదా ?''

''నువ్వేన్ని చెప్పు నాకు డ్యూటీ ఫస్టు పెళ్ళాం నెక్స్టు ఆ లాటీ అందుకో''

''మీరు లాటీకి ఇచ్చే విలువ పెళ్ళానికి ఇవ్వరన్న మాట. చేస్కుంటే పోలీసునే చేస్కోవాలని కోరి కోరి మిమ్మల్ని చేసుకున్నందుకు – నా బ్రతుక్కి ముద్దూ ముచ్చటా లేకుండా చేస్తున్నారు లోకంలో ఇంతమంది పోలీసులున్నారు వాళ్ళందరూ ఇలాగే పెళ్ళాల్ని వదిలేసి డ్యూటీ చేస్తున్నారా ?''



''దీని డాన్సు ఇప్పుడు చూశావుగదా! నువ్వు హీరోతో అట్లా డాన్సు చెయ్యాలి!''

''చూడు, చిట్టీ! శోభనం అన్నది శుభ కార్యమే కాని, దొంగోడ్ని పట్టుకోవడం ఘనకార్యం నేనెన్ని ఘనకార్యాలు చేస్తే, నాకంత వేగంగా ప్రమోషన్ వస్తుంది తప్పకో!'' అంటూ దుర్ముహూర్తం ఎకాయెకీన బయలుదేరేసరికి చిట్టి నెత్తిబాదుకుంటూ కుప్పలా కూలిపోయింది

కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మించే విష్ణుప్రియా ప్రొడక్షన్స్ ''కోరుకున్న మొగుడు''లో ద్విపాత్రాభినయం నిర్వహించే శోభన్‌బాబు సరసన లక్ష్మి, జయసుధ నాయికలు

మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు

సబ్బు - ప్రేమ్

క్రొత్త

సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్.
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
ఆహ్లాదింపజేయును

మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్.



ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.

తార శ్రీమతి-కావాలి

సీరియల్

(గత సంచిక తరువాయి)

వెంకట్ వచ్చాడు !

వస్తూనే రాఘవయ్యగారి మంచం దగ్గరకు వచ్చాడు.

"మామయ్యా !"

'నిద్రలో, కలలో వినిపిస్తున్న పిలుపా' అన్నట్లు మగతగా కళ్ళు విప్పారు.

"మామయ్యా !" మళ్ళీ పిల్చాడు వెంకట్. అతని గొంతులోని గాంభీర్యం, లాలిత్యం, ఆప్యాయత— గబుక్కున రాఘవయ్యగారి కళ్ళల్లోకి నీళ్ళు వచ్చాయి.

మొన్న చిన్న అల్లుడు వచ్చినపుడు నేను సినిమా హీరోని అన్నట్లుగామా, అతని షోకులూ, బడాయిలూ అన్నీ రాఘవయ్యగారికి చూపించటానికా అన్నట్లుగామా రింగులు రింగులుగా పొగలు వదుల్తూ సిగరెట్లు కాల్చటం చేసాడు.

కనీసం "ఎలా ఉన్నారు మామయ్యా ? అసలేమిటి అనారోగ్యం ?" అని మర్యాదకయినా అతను అడగలేదు.

ఒకప్పుడు నీళ్ళను జలగలాగా పట్టి రక్తాన్ని పీల్చేసినట్లుగా ఎంతో డబ్బుని వాడేసుకుని, తీరని నష్టాన్ని కల్గించిన ఆ మహానుభావుడు ఈ రోజు ఆయన కదలలేని స్థితిలో మంచాన ఉంటే—కొంచెం కూడా మానవత్వం చూపలేకపోయాడతను.

అందుకే — అందుకే —

నిద్రలో 'మామయ్యా' అనే మధురమైన పిలుపు వినిపించితే మొట్టమొదట 'చిన్న అల్లుడా' అనే అనుమానం వచ్చినా, వెంటనే 'అతనా ! అతనికి అలా పిలవటం కూడా చేతనవునా!' అనే ఖచ్చితమైన అనుమానంతో 'అతనుకాదు ! ఒకవేళ వెంకట్‌గాని వచ్చాడా' అని ఆశగా కళ్ళు పెద్దవి చేసుకుని మరీ చూసారాయన.

తనమీదికి వంగుని ఉన్న అతన్ని "బాబూ ! వెంకట్ ! నువ్వేనా !" అని అడుగుతూ ఎడమచేతిని ఎత్తి అతని భుజాన్ని పట్టుకోబోయారు. అంతలోనే ఆ చేతికి ఆసరా ఇస్తున్నట్లుగా తన రెండు చేతుల్లోకి తీసుకుని "అవును మామయ్యా ! నేనే ! ఎలా ఉంది మీ ఆరోగ్యం ?" అడిగాడు.

"అలాగే ఉంది బాబూ ! ఏ మార్పులేదు !" కాస్త ప్రక్కకు జరిగి "కూర్చో బాబూ" అన్నారు.

ఆయన ప్రక్కలో కూర్చున్నాడు వెంకట్. రాఘవయ్యగారికి సగం జబ్బు తగ్గిపోయినట్లుగా ఉన్నది.

"అమ్మా, తారా !" మెల్లిగా పిల్చారు.

"నేను లేపనా ?" మంచాల వంక చూస్తూ అడిగాడు వెంకట్.

"లేస్తుంది బాబూ ! ఒక్క పిలుపుకే లేచేస్తుంది. తారా !" మరోసారి మెల్లిగా పిల్చారు.

మంచంమీద తార అటూ ఇటూ కదిలింది.

"తారా !" మళ్ళీ పిల్చారు రాఘవయ్యగారు.

దిగ్గున లేచి కూర్చుంది.

"తారా ! చూడు, బాబు వచ్చాడు." అలాగని ఆయన అంటే చప్పున తారకు అర్థంకాలేదు. అయినా లేచి తండ్రి మంచం దగ్గరకు వచ్చింది. అపుడు గుర్తించింది. ఆ వచ్చింది 'వెంకట్' అని.

"తారా !" ఆమె చేతిని తన ఎడంచేతిలోకి తీసుకుని మెల్లగా, మెత్తగా నొక్కుతూ "కూర్చో" అన్నాడు.

మంత్రముగ్ధలాగా క్రింద అతని కాళ్ళకు దగ్గరగా కూర్చుంది.

వెంకట్ చెబుతున్నాడు – "మామయ్యా! మీ భాగస్వామిని గురించి ఆ చూకీ తీయించాను. వాడు పరమ త్రాష్టుడు మామయ్యా ! ఉత్త ఫకీరు వెధవ! వాడంతటి దుర్మార్గుడ్ని ఊరకే వదలకూడదు ! మిమ్మల్నేకాదు, మీలాటి చాలామంది అమాయకుల్ని మోసం చేయటమే వాడివృత్తి ! ఎంతోమంది పేదల నోళ్ళు కొట్టి, అమాయకుల కడుపులు కాల్చి, వాడు మూట కట్టింది చాలానే ఉంది మామయ్యా ! మొన్నరాత్రి మా వాళ్ళు వాడికి చక్కగా బుద్ధి చెప్పారు. మా రూల్సు ప్రకారం ఆ డబ్బుని విభజిస్తారు. ఆ ప్రకారంగా మీకు రావలసింది బహుశా రెండు మూడు రోజుల్లో అందుతుంది !"

అతను చెప్పేది ఆశ్చర్యంగా వింటున్నారు రాఘవయ్యగారు. ఆయనకు నోటి వెంట మాటలు రాక, కళ్ళవెంబడి ఆనందభాష్పాలు జారిపోతున్నాయి.

"బాబూ, వెంకట్ ! నీ ఋణం ఎలా తీర్చుకోనయ్యా" ఆవేదనగా అన్నారు.

"ఛ! అదేమిటి మామయ్యా! అలా అంటారేమిటి! ఇందులో ఋణాల ప్రసక్తేలేదు ! అది నా బాధ్యత ! నా వల్ల చేయగలిగింది కాబట్టి చేయగలిగాను. పైగా ఈ పని వల్ల మా వాళ్ళని కొన్ని కుటుంబాలను నిలబెట్టగల్గుతాము. అదే మాకు తృప్తి !"

"బాధ్యతలను పంచుకునే మంచి మనసు అందరకూ ఉండదయ్యా !" ఆయన గొంతుక సంతోష భారంతో మూగపోయింది.

"తర్వాత మామయ్యా ! నాకు తెలిసిన ఒకతను కాలికి, చేతికి ఏదో మందునేసి మర్దన చేస్తానన్నాడు ! ఆకులతోనూ, మూలికలతోనూ తయారు చేసిందనుకుంటాను ! ఏదయినా కడుపులోకి పోయేదయితే మనం ఆలోచించాలి, భయపడాలిగానీ పైన రాసేదేగా ! వాడి చూద్దాం ! ఒకవేళ ఫలితం కనిపిస్తే మంచిదే ! లేకపోతే కొన్నాళ్ళు వాడాక మానేద్దాం !"

"ఆః — ఇవి మళ్ళీ వస్తాయనే నమ్మకం నాకు లేదు బాబూ !"

"ప్రయత్నించటంలో నష్టమేముంది మామయ్యా ! చూద్దాం !"

"అలాగే చేద్దాం బాబూ ! నీ మాట ఎందుకు కాదనాలి ! మందుకంటె, నీ మంచి మనసుతో చేయించుతూన్న ఈ పనివల్ల ఫలితం వస్తుందేమో చూద్దాం !"

"ఏ పని అయినా విజయవంతం కావాలంటే— ముందర దానిపై నమ్మకం పెట్టుకోవాలి మామయ్యా ! నమ్మకం లేకుండా వేరొకరి కోసం ఏ పని చేసినా అది వ్యర్థమే !"

"లేదు బాబూ ! నీవు చెప్పిన పనిలో నాకు నమ్మకం లేకపోవటమా ! తప్పకుండా చేయిందు

జరిగిన కథ—18 కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో ఒకడుగా పేరు తెచ్చుకుంటాడు వెంకటరత్నం. ఎవరెన్ని విధాల నచ్చజెప్పినా వినక వెంకటరత్నాన్నే పెళ్ళి చేసుకొంటుంది తార. ప్రకాశం మంత్రివర్గం ఏర్పాటయిన తరువాత కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. తత్ఫలితంగా వెంకట్‌ను పట్టుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తుంటుంది పోలీసుశాఖ. అతనిప్పుడు పూర్తిగా వేషం మార్చేసి తప్పించుకు తిరుగుతుంటాడు. తమకి దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడనే కోపంతో వెంకట్ ఇంటిపై మెరుపు దాడులు చేస్తూ అతని కుటుంబ సభ్యులతో చాల అసభ్యంగా, అమానుషంగా ప్రవర్తించుతుంటారు పోలీసులు. వెంకట్ ఆజ్ఞపై తార పిల్లలతో పుట్టింటికి వెళ్తుంది. భాగస్వామిని నమ్మి మోసపోవడంతో, రాఘవయ్యగారు చాలా కృంగిపోయారు. పిల్లలను ప్రసాద్ తనవెంట తీసుకు వెళ్తాడు. ఇక నాగరత్నమ్మ నోటికి, చేసే పనులకు అదుపు అనేది లేకుండాపోయింది. రాఘవయ్యగారికి పక్షవాతం రావడంతో కుడికాలూ, చెయ్యీ పడిపోతుంది. తారను తీసుకు రమ్మని వెంకట్ మనిషిని పంపితే రాఘవయ్యగారు అంగీకరించకపోవడంతో వెళ్ళలేకపోతుంది. డి. యస్. పి. పళనియప్పన్ 37 మంది విప్లవకారుల ప్రాణాలు తీసాడు. అతని పేరు వింటేనే అందరూ వణికిపోతున్నారు. చంద్రం ఉద్యోగంలో చేరతాడు.



కుంటాను బాబూ! అమ్మా తారా! అబ్బాయిని లోపలకు తీసుకెళ్ళు.''

లోపలకు రాగానే తారను గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు. కౌగిట్లో గట్టిగా బంధించి ఆమె ముఖంమీదా, మెడక్రిందా, వెన్నుపూసకు పై భాగం లోనూ ఎంతో కోరికతో ముద్దులు పెట్టుకుంటూన్న వెంకట్ చేతిలో తార మెలికలు తిరిగి పోతున్నాది. ఆమె శరీరం ఆమె అధీనంలో లేకుండా ఏదో అయిపోవాలనీ, అతనిలో ఐక్యం చెంది, అపురూపమైన అనుభవాన్ని పొంది తరించాలనే తపనలో -- ఆమె అణువణువూ నిర్వచించలేని అవస్థలో అతన్ని అల్లుకుపోయింది.

''తారా'' అతని చేతులు ఆమె శరీరాన్ని వీణగా చేసి సప్తస్వరాలను పలికించుతున్నాయి అతని మెడ చుట్టూ చేతులువేసి, అతని గుండెలపై తల ఆనించి -- అత్యద్భుతమైన పరవశంలో ఓలలాడుతూన్న తార ఏవో లోకాలనుండి పలికి నట్లుగా ''ఊఁ –'' అంది. అంతకంటె ఎక్కువ మాట్లాడలేని దానిలా కళ్ళు అరమోడ్పులుగా చేసి, అదిరే పెదవులతో, కంపించే తనువుతో, అను రాగంతో తన చేతుల్లో ఒదిగిపోయిన, తనకెంతో ఇష్టమయిన, ప్రియాతి ప్రియమైన ఆ అందాల భార్యను ఎంతో జాగ్రత్తగా, అపురూపంగా, పొదివి పట్టుకున్నట్లుగా గుండెల్లో దాచుకున్నాడు.

''ఒక చాపగానీ, దిండుగానీ – ఏమీలేవా ?''

ఉలిక్కిపడింది తార.

అతనికి ఎంత జాగ్రత్తగా పడక అమర్చేది! దుప్పటి మాసినా, నలిగినా అతని కిష్టముండేది కాదు! అందువల్ల రెండురోజులకోసారి దుప్పటిని, దిండ్ల కవర్లనీ తనే ఉతికేది! అలాంటిది – ఇపుడు, అతడు అడిగేవరకూ అతనికి పడక ఏర్పాటు చేయ లేదని గుర్తుకే రాలేదు.

ఆ విషయం గుర్తుకొచ్చేసరికి ఏదో తప్పుచేసిన దానిలా ఖంగారుగా, అయోమయంగా, అమాయకంగా అడిగింది - ''బయట నా పడకమీద పడుకుంటారా?''

నవ్వాడు వెంకట్!

చిన్నగా శబ్దం చేస్తూ నవ్విన అతని నవ్వు తారకు గిలిగింతలు పెట్టింది. ఆమెను ఏవో లోకాల్లోకి తీసుకువెడుతూన్నట్లుగా ఉంది!

''బుద్ధూ! నేను అడిగింది బయట పడుకోవ టానికి కాదు! నీ వడిలో పడుకోవటానికి! నీ కౌగిట్లో కరిగిపోవటానికి! చాలా, ఇంకా చెప్పాలా?''


ఆమె ముక్కుపట్టి అటూ ఇటూ ఊగిస్తూ అంటూన్న అతని నోటిని సుతారంగా తన చేతి వేళ్ళతో మూస్తూ, సిగ్గుగా చూసి మధురంగా నవ్వింది.

ఆ కళ్ళల్లోని భావానికి ముగ్ధుడయ్యాడు వెంకట్.

తార అతని చేతులను మృదువుగా తప్పించుకుని, పెట్టె దగ్గరకు వెళ్ళి, తనది తెల్లని చీరె తీసింది నేలను శుభ్రం చేసి క్రింద పరచింది.

బయటకు వెళ్ళి దిండు తేవాలంటే సిగ్గుగా ఉంది. అందుకని తనవి ఓ నాలుగు చీరలు తీసి





టవలులో చుట్టి తల్కిందకు బొత్తిగా పెట్టింది.

అల్మారాలోంచి మొన్న చంద్రం వస్తూ తెచ్చిన బందరు మిఠాయి తీసి ప్లేట్లో పెట్టింది. గ్లాసుతో మంచినీళ్ళు తీసుకొచ్చింది.

*　　*　　*

కోడికూతకు మెలకువ వచ్చిన తార ఒక్క క్షణం తనెక్కడున్నదో తెల్సుకోలేకపోయింది. తన చుట్టూ ఉన్న బలమైన చేతులను గమనించి నవ్వుకుంది. 'ఇంతటి ప్రేమమూర్తి అక్కడ ఎలా ఉండ గలుగుతాడో, ఏమిటో!' అనుకుంది. అతని నుదుటి పైన మెల్లిగా చుంబించి, మృదువుగా అతని చేతులను తొలగించుకుని లేచింది.

వెంటనే ఆమెకు చప్పున గుర్తుకొచ్చిన విషయం 'వెంకట్ వెళ్ళిపోవాలి కదా!' అని.

అతన్ని మెల్లిగా తట్టి లేపింది.

"ఏమిటి ?" అన్నట్లుగా చూసాడు.

"టైము నాలుగున్నర అవుతోంది."

"పర్వాలేదులే. ఇవ్వాళ పగలంతా ఇక్కడే ఉంటాను. రాత్రికి వెళ్తాను."

ఆ మాటలు వింటూనే ఆమె మానసం విహంగమై ఎగిరింది! మయూరంలా నాట్యం చేసింది!

"నిజమా!" అందంగా కళ్ళు తిప్పుతూ అడిగింది.

"కాదు! అబద్ధంగా." నవ్వుతూ ఆమెని తనపైకి లాక్కోబోయాడు.

"ఉహూఁ—" చిలిపిగా నవ్వుతూ అతన్ని వెక్కిరించి లేచింది.

బయటకు వచ్చి తన మంచం ఎత్తేసి గదిలోకి తీసుకొచ్చి వెంకట్ కిష్టమయినట్లుగా పడక ఏర్పాటు చేసింది. అతన్ని లేపి, అతను పడకపై పడుకున్నాక అతని నుదుటిపై ముద్దు పెట్టుకుని, అతను పిలుస్తున్నాకూడా వెనక్కుతిరిగి చూడకుండా నవ్వుకుంటూ బయటకు వచ్చేసింది. తలుపులు దగ్గరగా లాగి, పనుల్లో మునిగిపోయింది.

గేదెలకు 'కుడితి' కలుపుతూన్న తల్లితో 'ఆయన వచ్చిన విషయం చెప్పాలా, వద్దా' అని తటపటాయించింది.

తార

"ఆవిడే గమనించి అడిగితే అప్పుడు చెప్పొచ్చులే." అనుకుని అప్పటికి ఆ పనిని విరమించుకుంది.

నాగరత్నమ్మ ప్రతిరోజూ లాగానే గేదెల పనిని ముగించుకుని, పాల వ్యాపారం అయిపోయాక, కాఫీ త్రాగి చెల్లెలి ఇంటికి వెళ్ళిపోయింది.

*　　*　　*

తండ్రికి ఉదయం పూట చూడవలసిన పనులు చూస్తుండగ ఆయన అడిగారు. "అమ్మా! వెంకట్ వెళ్ళిపోయాడ తల్లీ ?"

"లేదు నాన్నా, ఇవ్వాళంతా ఇక్కడే ఉంటారుట. చీకటి పడ్డాక వెళ్తారుట."

ఆశ్చర్యంగా చూసారు రాఘవయ్యగారు. ఆయన చూపుల్లో "భయం లేదా ?" అన్న భావం గ్రహించి "పిల్లల్ని చూడాలంటున్నారు. అందుకని చీకటి పడ్డాక వెళ్తారుట."

రాఘవయ్యగారు నిండుగా, సంతృప్తిగా నవ్వుకున్నారు.

'మనిషి మంచివాడే అయినా బాధ్యతలకు దూరంగా పారిపోయినా, బాధ్యతలను విస్మరించినా వాళ్ళను ఎవరూ గౌరవించరు! విలువ ఇవ్వరు!'

స్వప్న స్కూలుకు తయారయినాక కూడా వెంకటరత్నం లేవలేదు. మంచి నిద్రలో ఉన్న అతడ్ని ఎట్లా లేపాలో తారకు అర్థంకాలేదు. కాని, అతను స్వప్నను చూడటానికే ఉన్నాడని తారకు బాగా తెలుసు! అందుకే ఏంచేయాలో తెలియక లోపలకూ, బయటకూ కాలు కాలిన పిల్లిలా తిరుగుతూన్న తారను రాఘవయ్యగారు గమనించారు.

"ఏమిటమ్మా ? ఏమిటి అంత ఆదుర్దాగా ఉన్నావు ?"

విషయం విన్న తర్వాత ఆయన నవ్వుతూ అన్నారు. "దానికి కూడా అంత ఖంగారు పడిపోతే ఎలాగమ్మా, అబ్బాయి సాయంత్రందాకా ఉంటాడు కదా! స్కూలునించి వచ్చినాక చూస్తాడు. ఇప్పుడు లేపబోకు! స్వప్నను స్కూలుకు పంపేసెయ్యి."

"అవునుకదూ! ఛా! నా బుర్ర పనిచేయటం మానేసినట్లుంది." అనుకున్నది తార.

వెంకటరత్నం లేవాక అతనికిష్టమని జీడిపప్పులు ఎక్కువగా వేసి ఉప్మా చేసిపెట్టింది అద్దెకున్నవాళ్ళ అబ్బాయిని మార్కెట్‌కు పంపి 'రొయ్యలు' తెప్పించి కూర వండింది. అతని కిష్టమయినవన్నీ చేసింది తార. మధ్యలో రెండు మూడుసార్లు గదిలోకి తొంగి చూసింది. కాని, అతడు ఏదో దీక్షగా వ్రాసుకుంటూండటం గమనించి గుమ్మంలోనించే బయటకు వచ్చేసింది.

వెంకటరత్నం లేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానం చేసిన తర్వాత టిఫిన్ తిని కాఫీ త్రాగాడు. అప్పటికి రేణుక లేవటం, స్నానం చేయటం, పాలు త్రాగటం, మళ్ళీ నిద్రపోవటం కూడా జరిగిపోయింది. నిద్రపోతూన్న కూతురి దగ్గర కూర్చుని దీక్షగా ఆ పసిముఖాన్ని చూస్తూ గడిపాడు! చిన్నపిల్లాడిలా అటూ ఇటూ తిరుగుతూ 'ఎప్పుడు పదిన్నర అవుతుందా, ఎప్పుడు స్వప్న వస్తుందా' అని ఎదురు చూసాడు. అలా కాసేపు ఎదురుచూసాక గదిలోకి వెళ్ళి వ్రాసుకుంటూ కూర్చున్నాడు.

తార పనులన్నీ పూర్తిచేసుకుని, స్నానం చేసి వచ్చేసరికి పదకొండు అవుతూ ఉంటుంది. అప్పటి వరకూ రేణు నిద్ర లేవదు! రేణు నిద్ర లేచిందంటే ఇంక తార ఏ పనీ చేసుకోలేదు. అందుకని రేణు నిద్రలేచే లోపునే పని అంతా పూర్తిచేసుకుంటుంది. ఆ సమయానికి స్వప్న కూడా స్కూలునించి వస్తుంది!

ప్రతి రోజులాగా ఈ రోజు కూడా స్వప్న స్కూలునించి రాగానే సంచి ప్రక్కన పెట్టి, పల

జీవితం

"జీవితమంటే పులీ — మేకా జూదం
విధి మనతో ఆడుకొనే చెలగాటం
మేక స్థానంలో మనముంటే
పగలబడి పకపక నవ్వుతుంది
పులి స్థానం మనదే కాసుకొమ్మంటే
విరగబడి కుళ్ళి కుళ్ళి ఏడుస్తుంది"

— రమణశ్రీ

తీసుకుని తాతగారి దగ్గరకు వెళ్ళి కూర్చుంది. స్కూల్లో టీచరు చెప్పినవన్నీ చూపించి, అవన్నీ మళ్ళీ వ్రాసి చూపించితేగానీ తాతగారు ఊరుకోరు. అది అయ్యాకనే తార అన్నం పెడుతుంది. తర్వాత మళ్ళీ పుస్తకం తీసుకుని తాతగారి దగ్గర కూర్చుని మాటలన్నీ చదువుతుంది. అది ప్రతిరోజూ జరిగే దినచర్య!

ఇవ్వాళకూడా అలాగే తన దగ్గరకు వచ్చిన స్వప్న వంక చూసి నవ్వుతూ అన్నారు.

"స్వప్నా! లోపలకు వెళ్ళి మనింటికి ఎవరు వచ్చారో చూడు."

"ఎవరొచ్చారు తాతగారూ? మామయ్య వచ్చాడా?" తన పెద్ద కళ్ళను గుండ్రంగా తిప్పుతూ ముద్దుగా అడిగింది.

"చూడు తల్లీ."

లోపలకు పరుగెత్తిన స్వప్న గదిలో వెంకట్‌ను చూసి "నాన్నగారూ!" అంటూ పరుగెత్తుకెళ్ళి ఆయన మెడను వాటేసుకుంది.

"స్వప్నా! నువ్వు వచ్చేసావా తల్లీ!" పెన్ను మూసేసి, తన మెడను వాటేసుకున్న కూతుర్ని ముద్దులతో ముంచేసాడు.

తండ్రిని చూసిన సంతోషంలో స్వప్నకూ ఆకలి తెలియలేదు! కూతురితో కబుర్లు చెప్పించు కోవటంలో అతనికి సమయమూ తెలియలేదు!

తార వచ్చి భోజనాలకు పిలిచేవరకూ వాళ్ళు ఈ లోకంతో సంబంధమే లేనట్లుగా ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

"నేనూ, స్వప్నా, మామయ్యా – ముగ్గురమూ ఒకేసారి తింటాము. ఏం స్వప్నా?"

"అవును! ఒకేసారి తింటాము"

"మీరుకూడా వరండాలోనే తింటారా?" మందలింపుగా అన్నది.

"అవును! అక్కడే తింటాం! ఏరా?" కూతుర్ని అడిగాడు.

తండ్రిని అనుకరిస్తూ అన్నది "అవును! అక్కడే తింటాం."

ముక్క!

నేర్చుకుని పేపరు వ్రాసేవాళ్ళు
ఎక్కించేది నోట్సులో ముక్క.
చూసి పేపరు వ్రాసేవాళ్ళు
ఎక్కించేది నోట్సులో ముక్క!

ఎన్.వి.ఆర్. సత్యనారాయణమూర్తి

నవ్వింది తార. కూతురి తలపై చిన్నగా తట్టి గది బయటకు వచ్చేసింది.

ఒట్టివేళ్ళ తడికెలమీద మరోసారి నీళ్ళు చల్లి, వరండాలోనే ముగ్గురికీ భోజనాలు ఏర్పాటు చేస్తుంటే రాఘవయ్యగారికి మరోమారు కళ్ళు చెమర్చాయి!

"అతడు బాహాటంగా తిరగగలిగినవాడూ, అతన్ని ఆప్యాయంగా రెండు చేతులొట్టే దగ్గరకు తీసుకోగల శక్తి ఉన్నవాడూ–అర్థంలేని పంతాలతో, పట్టుదలలతో అంత మంచి మనసుని తెలుసుకోలేక పోయాను! ఇపుడు – అతని మనసు అర్థం చేసుకుని, అతన్ని దగ్గరకు తీసుకోవాలనే కొండంత ఆశ ఉన్నా, చేయలేని అశక్తుడను!"

భోజనాలు అవుతూండగా నాగరత్నమ్మ వచ్చింది. ఇంట్లోంచి వస్తూన్న ఘుమ ఘుమ వాసనలకు ముఖం చిట్లించింది.


ఆవిడ రావటం గమనించింది తార ఏమి రాద్ధాంతం చేస్తుందో, ఏమిటో అని భయపడింది. 'కొంపలు మునుచుకుపోయినట్లు ఈవిడ ఇపుడే రావాలా! ఇంకాసేపుంటే వీళ్ళ భోజనాలు అయిపోయేవి' అనుకుంటున్నాది తార


నాగరత్నమ్మకు ఇంటికి ఎవరో వచ్చారని తెలుస్తోంది. అయితే ఎవరు వచ్చారో మాత్రం ఆవిడకు తెలియలేదు రాఘవయ్యగారితో కలిసి వరండాలో భోజనం చేస్తున్నారంటే – ఆ వచ్చింది మగవాళ్ళే అనీ, వాళ్ళు రాఘవయ్యగారికి కావలసిన వాళ్ళే అనీ నిర్ధారణ చేసుకుంది. 'ప్రసాదుగాని వచ్చాడా?' అనికూడా అనుకుంది. మొత్తంమీద ఏ శక్తి ఆవిడ నోరు మూయించిందోగానీ ఆవిడేమీ గొడవ చేయకుండా భోజనాల కార్యక్రమం పూర్తి అయింది.


స్వప్నను భుజాలపై ఎక్కించుకుని గదిలోకి వెళుతూన్న వెంకట్‌ను విచిత్రంగా చూసింది నాగరత్నమ్మ. నిజంగా అతనెవరో గుర్తించలేక పోయిందావిడ. కాని, స్వప్న అతనితో చనువుగా ఉండటమూ, ఒకటి రెండుసార్లు నాన్నగారూ అని పిలవటం విన్నాక అతను ఎవరో ఊహించి ఇంకా ఆశ్చర్యపోయింది.

స్వప్న స్కూలుకు వెళ్ళేవరకూ స్వప్నతో కబుర్లు చెప్పించుకుంటూనే ఉన్నాడు. మధ్యలో రేణు లేవాక పాలు పట్టి తీసుకొచ్చి భర్త చేతి కిచ్చింది. ఇద్దరు బిడ్డలతోనూ కాలక్షేపం చేస్తున్న భర్త, వాళ్ళకు కావలసిన అవసరాలు చూస్తూ తానూ – ఓహ్! ఎన్నాళ్ళకు మళ్ళీ ఈ శుభ దినం వచ్చింది! ప్చ్! ఇంతటి అపురూప క్షణాలు మళ్ళీ ఎన్నాళ్ళకు వస్తాయో!

ఆ సాయంత్రం తార వంట గదిలోకి వెళ్ళబోతూంటే "ఈ పూట వంట నేను చేస్తానులే" అంది నాగరత్నం. 'అమ్మ కూడా అర్థం చేసుకుంటోంది' అనుకుంటూ గదిలోకి వెళ్ళింది. రేణుకను పక్కలో పడుకోబెట్టుకుని నిద్రపోతున్నాడు వెంకట్. శబ్దం కాకుండా బయటకు వచ్చింది ఇల్లంతా శుభ్రం చేసి, సర్ది౦చి దొడ్డి అంతా ఊడ్చి, నీళ్ళు చల్లి, సంధ్య ముగ్గు వేసింది స్వప్న రాగానే స్నానం చేయించి, బట్టలు మార్పించింది తండ్రికి వేయవలసిన మందులు వేసింది రేణు లేవాక స్నానం చేయించింది. ప్రతి పనిలోనూ ఒక విధమైన ఉత్సాహం, చురుకుదనం – ఆ మార్పు ఆమెకే తెలుస్తున్నాది







ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

విభిన్న సమాజాలు

తమ తమ మతాలనూ, జాతులనూ ఉద్ధరించడానికే ఆయా మత సిద్ధాంతాలను వ్యాప్తిలోనికి తేవడానికి పలుకుబడి ఉన్న వ్యక్తులు సంఘాలనూ, సమాజాలనూ, సభలనూ ఏర్పాటు చేస్తూ ఉంటారు. హిందూ మహాసభ, ముస్లింలీగు, బైబిల్ సొసైటీ మొదలైనవి మతాలకు సంబంధించినవి. బ్రాహ్మణ సభ, విశ్వబ్రాహ్మణ సభ, నాయీ బ్రాహ్మణ సభ, రజక మహాసభ మున్నగునవి జాతులకు సంబంధించినవి. మత సమాజాలలోనూ, జాతుల సమాజాలలోనూ అంతర్భేదాలు కూడా ఉన్నవి. హిందూ మతంలో వైదిక మహాసభ, బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం మత సంబంధమైన అంతస్సమాజాలు. కొందరు మహనీయుల భక్తులు, గురువుల ఆశయాలను ప్రచారం చెయ్యడానికి సంఘాలు స్థాపించి తమ్మాత్మంగా పనిచేస్తూ ఉంటారు. షిర్డీసాయిబాబా శిష్యులు, సత్యసాయిబాబా శిష్యులు, వరల్డ్ టీచర్ ట్రస్టు వారు ఈ కోవకు చెందినవారు. వెలనాటి మహాసభ, తెలగాణ్య సభ, నియోగి మహాసభ, యాజ్ఞవల్క్య మహాసభ మొదలైనవి బ్రాహ్మణులలో ఆయా శాఖలకు సంబంధించిన మహాసభలు.

విశ్వమానవ సౌభ్రాత్రం, సర్వమత సమానత్వం కోరేవారు తమది ఉదార దృష్టి అనీ, పయివిధంగా జాతిమతాలకు సంబంధించిన సంఘాలు దేశానికి అనర్థాన్ని కలిగిస్తాయనీ, పరస్పర విరోధాన్ని పెంచుతాయనీ అనుకుంటారు ఇవి సంకుచిత భావాలను వ్యక్తం చేస్తున్నాయని తలుస్తారు. వారి అభిప్రాయం సరికాదని చెప్పవలసి ఉన్నది.

తమ తమ జాతుల, మతాల అభివృద్ధికి మార్గాలు అన్వేషించడానికీ, లోపాలు తెలిసికొని వాటిని సరిచెయ్యడానికీ గట్టి కృషి చెయ్యడమే ఆయా సంస్థల ప్రధానోద్దేశం. ఇతర జాతిమతాలను ఎదుర్కోవడం వీటి లక్ష్యం కాదని వాటి నిర్వాహకులు చెప్తూనే ఉన్నారు. కాని, అప్పుడప్పుడు సంఘర్షణలు జరగడానికి కారణం ఉద్రిక్తవాదులు, దురహంకారులు మాత్రమే! వారి అక్రమ చర్యల వల్ల జాతి మతాల అభివృద్ధి కుంటుపడుతుందేకాని సరియైన మార్గంలో నడవదు. సంకుచిత దృష్టి విడిచి తమ తమ మతాల ప్రాశస్త్యాన్ని వెల్లడిస్తూ జాత్యభ్యున్నతికి సర్వవిధాలా కృషి చెయ్యడంలో తప్పేమీలేదు. ఇలా చేస్తూ ఇతరులకు కూడా అన్ని రంగాలలోనూ సహకరించడం వారి ధర్మం. అందుకే మన ప్రాచీనులు ''స్వయం తీర్త్వా పరాం స్తారయతి'' అన్నారు. అంటే మొదట్లో తమ అభివృద్ధిని చూచుకుని, ఆ తర్వాత ఇతరులకు తోడ్పడాలని దీని అంతరార్థం.

తార

రాత్రిపూట రాఘవయ్యగారు రెండు రొట్టెలు మాత్రమే తింటారు. ఇవ్వాళ అవికూడా నాగరత్నమ్మే చేసింది.

స్వప్నకు భోజనం కూడా ఆమే పెట్టింది. మధ్యాహ్నం నిద్రపోనందువలన స్వప్న త్వరగా నిద్ర పోయింది.

వెంకట్ రాఘవయ్యగారితో మాట్లాడు తున్నాడు. వెంకట్‌కు భోజనం వడ్డించుదామని వంట గదిలోకి వెళ్ళింది తార.

''నేను పెడతానులే'' అంటూన్న తల్లిని ఆశ్చర్యంగా చూసింది.

''సరే'' అనేసి యాంత్రికంగా చూస్తూ బొమ్మలాగా నిలబడిపోయింది. మధ్య గదిలోకి పీట తెచ్చి వేసింది. పళ్ళెం తీసి, అన్నం పెట్టి, ప్రక్కన గోంగూర పచ్చడి వేసింది. పళ్ళెం తీసుకెళ్ళి పీట ముందర పెట్టింది. ఒక గ్లాసు, మంచినీళ్ళ చెంబు పెట్టింది. తార కళ్ళు పెద్దవి చేసుకుని చాలా ఆశ్చర్యంగా చూస్తున్నాది. చిన్న నేతిగిన్నెలో నీళ్ళు పట్టి అన్నం దగ్గర పెట్టింది. మరో గిన్నెలో కొద్దిగా మజ్జిగ పోసి, నిండా నీళ్ళు పోసి కంచం దగ్గర పెట్టింది.

అర్థంకాక అయోమయంగా చూస్తున్న తార ''అమ్మా!'' అంది.

''ఏం! ప్రొద్దున రొయ్యలు అయ్యాయిగా. ఇపుడు ఏ చేపలో, కోడినో వండుదామనుకున్నావా? ఇదేమీ ధర్మసత్రవ కాదు! ఎవరికి ఎలా పెట్టాలో నాకు బాగా తెలుసు!'' రుసరుసగా అంటూన్న నాగరత్నమ్మకు ఏమని జవాబివ్వాలో తెలియలేదు తారకు. అదే సమయంలో బయటనుంచీ రాఘవయ్యగారు పిలిచారు. చటుక్కున బయటకు వచ్చింది. వెంకట్ వరండా చివర నిలబడి ఎవరితోనో ఏదో మాట్లాడుతున్నాడు. అతను ఏమిటో చెబుతున్నాడు తలవంచి శ్రద్ధగా వింటూన్న వెంకట్ గబుక్కున తల ఎత్తి అతనితో గబగబా ఏమో చెప్పి, వాచీ చూస్తూ ఏమో అంటున్నాడు. అతను తల ఆడిస్తూ, చిన్నగా నవ్వి వెళ్ళిపోతున్నాడు.

వెంకట్ రాఘవయ్యగారి మంచాన్ని సమీపించి, ఆయన ప్రక్కలో కూర్చుంటూ అన్నాడు. ''నేను అర్జెంటుగా వెళ్ళిపోవాలి.''

''మరి, భోజనం?'' సంశయంగా అడిగింది.

''భోజనమా! నో! వద్దోయ్! ప్రొద్దున తిన్నదే ఇంకా అరగలేదు. సరి, వచ్చిన దగ్గర్నుండీ చెబుదామని అనుకుంటూనే ఉన్నాను. వీలు కానేలేదు.'' అంటూ వివరించాడు. అతడు 'మునగాల పరగణా'కు వెళ్తున్నట్లుగా చెప్పాడు. అక్కడ పార్టీ చాలా వెనుకబడి ఉన్నట్లూ, అందుకే అక్కడకు వెళ్తున్నట్లూ చెప్పాడు. 'పిల్లలు జాగ్రత్త' అని హెచ్చరించాడు. రెండు మూడు రోజుల్లో ఆయుర్వేద వైద్యుడొకాయన వస్తాడనీ, అతనితో జాగ్రత్తగా వైద్యం చేయించమనీ చెప్పాడు. 'ఇంక ఇప్పట్లో రావటానికి వీలుకాకపోవచ్చు' అన్నాడు. అలా వాళ్ళతో చెబుతూనే తెల్లటి జుట్టుతో ఉన్న విగ్గును తలపై పెట్టుకుని, తెల్లటి మీసాలూ, తెల్లటి గడ్డమూ పెట్టుకున్నాడు. రాఘవయ్యగారు ఆశ్చర్యంగా చూస్తుంటే, తార ఫక్కున నవ్వింది. ''మీరు ముసలివాళ్ళైతే చాలా అందంగా ఉంటారండి.'' తండ్రి అక్కడే ఉన్నాడని తాత్కాలికంగా మర్చిపోయింది. చిన్నగా నవ్వాడు వెంకట్. తార కళ్ళల్లోకి కొంటెగా చూసాడు. రాఘవయ్యగారితో అన్నాడు- ''చూడండి! మీ అమ్మాయి ఎలా అంటోందో! అంటే నేనిప్పుడు అందంగా లేనని కాబోలు!''


వెంకట్ అలా చమత్కరిస్తుంటే రాఘవయ్యగారు చాలా రోజుల తర్వాత హాయిగా పకపకా నవ్వారు:

''ఒక గ్లాసు మంచినీళ్ళు తెచ్చిపెట్టవోయ్.''

అపుడే వెంకట్ వెళ్ళిపోయాడు.

'అతను భోజనం చేయకపోవటం కూడా మంచిదే అయింది' అనుకుంది తార

(ఇంకా వుంది)


LIFEBUOY
for health
LIFEBUOY SOAP
ఎక్కడ
లైఫ్‌బాయ్
ఉన్నదో అక్కడ
ఆరోగ్యము ఉన్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేస్తే మీకు పరిశుభ్రంగా ఉంటుంది. తాజాగా, హాయిగా వుంటారు. లైఫ్‌బాయ్ వాడకం మీకు ఆరోగ్య ప్రదమైనది. జ్ఞాపకం వుంచుకోండి.
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

నాకూ ఒక మనసుంది

ఇమంది రామారావు



పెళ్ళికూతుకులా ఒక్కొక్కరూ ముస్తాబయ్యారు. అందరూ నవ్వుతున్నట్టు కనిపించడానికి తెగ పయత్నాలు చేస్తున్నారు. కొందరు కావాలని కళ్ళు చ కాల్లా తిప్పుతూ, విరక్ష్యవైఖరిని ప్రదర్శిస్తున్నారు. అందరూ నాకేసి మింగేసేలా చూస్తున్నారు. అసలు "సెట్"లో ఉండవలసిన వాళ్ళు అయిదుగురు. పదిమందిని తీసుకొచ్చాడు జూనియర్ఆర్టిస్ట్స్ సప్లయిర్ చెంగయ్య. అయిదుగుర్నీ వేలుపెట్టి చూపించాను. తతిమా వాళ్ళని వెళ్ళిపోమని చెప్పేను సప్లయిర్‌తో.

సారధీ స్టూడియోస్‌లో 'పెళ్ళిచూపులు' సీన్ షూట్ చేస్తున్నాం. పెళ్ళికూతుర్ని చూడ్డానికి పెళ్ళికొడుకు వస్తాడు. పెళ్ళికూతురు బాగా రిచ్ - తండ్రి కోటీశ్వరుడు. కట్నానికి ఆశపడి పెళ్ళికొడుకు తండ్రి, ఇష్టంలేని కొడుకిని బలవంతంగా తీసుకువచ్చాడు. పెళ్ళికూతురు ఫ్రెండ్స్‌తో వచ్చి పెళ్ళికొడుకు అలవాట్ని అభిరుచుల్నీ కనుక్కుంటుంది. పెళ్ళికొడుకు సిగ్గుపడతాడు. పెళ్ళికూతురు ఫ్రెండ్సంతా వేళాకోళం చేస్తారు. యిదీ సీను. అందరూ హీరోయినుతో బాటు కాలీగ్స్‌లాగా వుండాలి. లైటింగ్ సెటప్ జరుగుతుంది. డైరెక్టరుగారు సీరియస్‌గా ప్రొడ్యూసర్‌తో బిజినెస్ వ్యవహారాలు మాట్లాడుతున్నారు. ప్రొడక్షను మానేజరు నన్ను బయటికి పిలిచాడు.

"మీకు గుర్తున్నానా ?" అంది అపరిచితమయిన ఆమె-అయిదు నిముషాలు క్రితం

'ఆమె'ని సెలక్ట్ చేయని వర్గంలో చూశాను. గొంతు విప్పడో విన్నట్లుంది. ఒక ప్రక్క షూటింగు టెన్షన్ – మరో ప్రక్క టైము ఫేక్టర్–ఆమె చాలా దీనంగా చూస్తోంది. మాట్లాడ్డానికి ప్రయత్నించి ఫెయిలయిపోతుంది. ప్రయత్నంమీద "మీరు రఘురావ్ గారు కదూ ?" అడిగింది. అవునన్నట్లు తలూపేను గతంలోకి చూస్తూ.

"మీరు 'కాకినాడ'లో వుండేవారుకదూ?" రెండో ప్రశ్న కాస్త చనువుగా వేసింది. యాంత్రికంగా తలూపేను. ఆమె నవ్వింది. బుగ్గమీద సొట్ట పడింది. క్షణం క్రిందట లేని అనూహ్యమయిన 'కాంతి' ఆమె మొహంలో చోటు చేసుకుంది. "కృష్ణవేణి" స్వగతంగా అనుకున్నాను. "చూశారా! వింత తొందరగా మరచిపోయారో" గలగలానవ్వింది. ఆ 'నవ్వు' నన్ను గతపు తెరల్లోకి తీసుకుపోయింది.

* * *

"కృష్ణా!" నా పిలుపు కృష్ణవేణి తప్ప మరొకరు వినలేదు. అంత నిర్మానుష్యంగా వుంది కాకినాడ సముద్రతీరం. అలలు లేవు. దుడుకుతనం అంతకంటే లేదు. మమ్మల్ని ప్రకృతి కూడా డిస్టర్బ్ చేయకుండా సహకరించింది. కృష్ణవేణి అందంగా నవ్వింది. ఆమె బుగ్గమీద విరిగిన సొట్ట– పెదవుల్ని పులుముకున్న వెలుగులు. వింతసేపు చూసినా మరింత చూడాలనిపించేలా పిచ్చెక్కిస్తున్నాయి.

"రఘూ! నాకెందుకో భయంగా వుంది" అంది సుతారంగా గుండెల్ని మీటుతూ. చక్కిలిగింతలు ఫీలయ్యాను. అలా నేను కిలకిల నవ్వుతుంటే చూడాలని వరదాపడుతుంది.

"ఎందుకూ భయం" నవ్వుతూనే అడిగాను.

"పరీక్షలయిపోయాయి. వైజాగ్ వెళ్లిపోతావు. ఉద్యోగంలో జాయినయిపోతావు. ఆ తరువాత పెళ్ళి. ఆ తరువాత పిల్లలు. ఆ తరువాత యింకేవుంది. వయసయిపోతుంది. 'కృష్ణ' కృష్ణానదిలో కలిసిపోవలసిందే– అంతే కదూ?" బాధని వ్యక్తపరచకుండా, దున్నితంగా, సూటిగా అడిగింది.


"లేదు కృష్ణా! నిన్ను ప్రేమించాను. నిన్ను పెళ్ళి చేసుకుంటాను; ఏ గురించి అమ్మకి చెప్పేను. అమ్మ నాన్నకి చెబుతుంది. మీ యింట్లో మీ అత్తమ్మ ఓ.కే అయితే మనం పెళ్లి కళ్లుమూసుకుని చేసుకోవచ్చు" అన్నాను.

"అత్తమ్మకేం అభ్యంతరం వుంటుంది. కాదంటే, గొప్పవాళ్లు మోసం చేస్తారే– కట్నాలూ, కానుకలూ మనం యిచ్చుకోలేమే అంటోంది."

"అంతేకదా. నథింగ్ డూయింగ్, కృష్ణా! నన్ను అనుమానిస్తున్నావా? నా జీవితంలో మొట్టమొదటిసారిగా నిన్నే ప్రేమించాను. నీ ఆలోచనతోనే బతికాను. అసలు నువ్వంటూ లేకపోతే నా చదువు సాగేదికాదు. నువు నా దేవతవి. నిన్ను... నిన్నెలా దూరం చేసుకుంటాను చెప్పు!" గుండెకేసి హత్తుకున్నాను. 'లత'లా అల్లుకుపోయింది కృష్ణవేణి.

ఆపాదమస్తకం కంపించుకు పోయాను. ఆమె మొహం మరోక్షణం చూడాలనిపించలేదు. సెట్‌లోకి నడిచాను. "ఆగండి!" అంది గద్దింపుగా. కృష్ణలో ఏ మాత్రం పొగరు తగ్గలేదు. కాళ్ళు బ్రేకులు పడ్డాయి. విందుకన్నట్లుగా చూశాను. "ఏం ? నన్ను రిజెక్ట్ చేశారు ? అందంగా లేననా ?" అంది సూటిగా నా కళ్లల్లోకి చూస్తూ. గతం గుండెల్లో కెలుక్కుమంది. ఎన్నిరోజులు ఆమె అందాన్ని పొగిడేనని ? ఎన్ని కవితలు ఆమె అందం మీద రాశానని ? ఎన్ని సంవత్సరాలు నా డైరీల నిండా ఆమె అంగసౌష్టవం వర్ణన చోటు చేసుకుందని ? అన్నీ మరిచిపోయి, నువు అందంగా లేవు, అందుకే తిరస్కరించడం జరిగింది అని గుడ్డిగా ఎలా చెప్పను ? అలాగని సెలెక్ట్ చేసుకోనూ లేను. ఆమె పూర్తిగా మారిపోయింది. 'కృష్ణవేణి' పేరు మాత్రం మిగులుంది చివ్వటిలా – బుగ్గమీద సొట్ట వెక్కిరింతగా వుంది. యిప్పటికి అంతకు మించి, ఆమెలో ఏ అందాన్ని చూడను ? షూటింగ్‌కి టైమవుతుంది. అనవసరంగా పదిమందిలో నవ్వుల పాలవడం నా కిష్టంలేదు. నాతో "మాట్లాడాలనుకుంటే లంచ్ హవర్ వరకూ ఆగండి!" అంటూ ఆమె సమాధానం కోసం ఎదురు చూడకుండా సెట్‌లోకి నడిచాను.

"ఏమిటి రఘూ ఆలశ్యం ?" డైరెక్టర్ గారు అర్థం కానట్లు చూశారు. సమాధానంగా ఓ చిన్న వెర్రినవ్వు విసిరాను. 'రెడీ' అంటూ ఆయన లేచారు. నటీనటులంతా వచ్చేశారు. లైట్లు గుప్పుమన్నాయి. 'ఓకే' సెట్ అంతా నిశ్శబ్దంగా వుంది. హీరోయిన్‌గారు, ఆమె ఫ్రెండ్స్ వచ్చారు. హీరోని పలకరించింది. వేళాకోళంగా మాట్లాడింది. ఆమె స్నేహితురాళ్ళంతా గలగలా నవ్వుతున్నారు. ఎందుకో అందరూ నన్ను, కృష్ణను చూసి నవ్వుతున్నట్లనిపించింది. 'కృష్ణ' నా జీవితంలో మాసిపోని గాయం. చెరిగిపోని మచ్చ – మరిచిపోదామనుకున్నా నీడలా వెంటాడే 'నవజీవ ప్రేతం' ఒళ్ళంతా అగ్నిశిఖలు బద్దలయ్యి ప్రవహిం



నాకూ ఒక మనసుంది

చాయ్. ఆమె స్నేహితురాళ్ళు నవ్వుతున్నారు సహించలేక పోయాను. "కట్" అన్నాను. హాలంతా నిశ్శబ్దం – మరుక్షణంలో అంతా నా మొహంలోకి తెల్లబోయి చూస్తున్నారు.

"ఏం రఘూ! ఎందుకు 'కట్' చేశావు. కంటిన్యుటీ జంపా? రాంగ్ లుక్కా? వాట్ డు యూ మీన్!" డైరెక్టరుగారు నా మొహంలోకి పరీక్షగా చూశారు. సమాధానం నా దగ్గరుంటేగా చెప్పడానికి.

"సారీ సార్!" అంటూ తల దించుకున్నాను. అందరూ తప్పుచేసినట్టు చూశారు.

"మళ్ళీ టేక్ చేద్దామా, యిది సరిపోతుందా?" డైరెక్టరుగారు అనుమానంగా అడిగారు ఆయనకి నామీద వున్న గౌరవం అలాంటిది నేను ఊరకే ఏ నిర్ణయం తీసుకోననీ, నా మాట నమ్మకాదనీ ఆయన విశ్వాసం. పది సంవత్సరాలుగా ఆయన దగ్గర అంచెలంచెలుగా ప్రమోషనుతో ఈ నాడు కోడైరెక్టర్ హోదాలో వున్నాను. "లేద్సార్ ... టేక్ చేద్దాం!" అన్నాను. తలనెప్పిగా వుంది. కళ్ళు మండుతున్నాయ్ శరీరంలో మంట, ఎందుకో నిలువునా దహించుకు పోతున్నట్లనిపించింది. 'టేక్' చేశారు. డైరెక్టరుగారు 'కట్' చెప్పేంత వరకూ ప్రయత్నం మీద కళ్ళు మూసుకున్నాను. "ఎలా వచ్చింది?" అనడిగారు నన్ను. తలూపేను. ఆయన నా మూడ్ అర్థంచేసుకొని నవ్వుకున్నారు.

లంచ్ బ్రేక్ –

మేకప్ రూమ్‌లో కూర్చున్నాను. "మే ఐ కమిన్" అంటూ వినిపించింది పరిచయమైన గొంతు ఆమె కృష్ణవేణి, నాకోసం ఎదురు చూస్తుంది రమ్మన్నాను. వచ్చింది. "ఏమిటి అదోలా వున్నారు – జ్వరం వచ్చిందా?" అలవాటుగా నుదురు మీద చెయ్యి వేసింది. చల్లగా తగిలింది ఆమె స్పర్శ. ఆమె స్పర్శలో ఏదో దివ్యానుభూతి వుంది, ఏవో లోకాలకు తీసుకువెళుతుంది. "మీరు మాట్లాడాలనుకున్న విషయం చెప్పండి!" అన్నాను సీరియస్‌గా. కృష్ణవేణి నవ్వింది.

"ఎందుకు... ఎందుకూ అలా పిచ్చిదాన్లా నవ్వుతావ్!" అన్నాను మరింత కోపంగా.

"పిచ్చిదాన్ని గనుకనే నవ్వుతున్నాను. పిచ్చి రఘూ! నువ్వు మారలేదు. అదే కోపం.

"బ్రతుకు"

అణుబాంబు
ప్రేలడమే...దాని
అసలైన బ్రతుకైతే...
మనమంతా
బ్రతుకు లేని వాళ్లమే.

— వీరపల్లె వీణావాణి

అక్కడే...ముక్కు చివరే వుంది!" అంటూ మున్నితంగా పట్టుకుంది ముక్కు. విదిలించాను.

"రఘూ! నువు నేను పనికి రావన్నావు. ఫలితంగా నాకు రావలసిన యాభయ్ రూపాయలూ పోయాయి. అదీ నువు పుణ్యం కట్టుకుంది. ఈ యాభయ్ రూపాయలు గురించి యింత ఆశపెట్టుకున్నానో తెలుసా?" కొంచెం అసహనంగానే అంది. "నీ అవసరాల కోసం సినిమాలు తీయరు. నీ అవసరాల కోసం వేషాలు యివ్వరు. అయినా జూనియర్ ఆర్టిస్ట్‌గా బ్రతకవలసిన ఖర్మేం పట్టింది?" అప్రయత్నంగా మనసులో వున్నది కక్కేశాను.

"జూనియర్ ఆర్టిస్ట్‌గా కూడా పనికిరావని రెండు గంటల క్రితమే చెప్పేరుగా కో డైరెక్టరుగారు — యింకెలా బ్రతకను. రెండు వారాల క్రితం ఓ పుణ్యాత్ముడు రెండుపూటలు పనిచెప్పేడు. వందరూపాయలు వచ్చాయి. యింతవరకూ కాలం గడిపేను. 'తెలుగు పిక్చరు' షూటింగ్ అవుతుంది. రెండ్రోజులు వర్క్ వుంటుంది అని నాకోలీగ్స్ అనుకుంటుంటే నూరో, నూటాయాభయ్యో దొరుకుతయ్. మరో రెండువారాలు కాలం గడపేయొచ్చు అనుకున్నాను. కనీసం యాభయ్‌రూపాయలు దొరికినా బావుండేది. నా అవసరం గట్టెక్కేది. దురదృష్టవంతుడు ముదనష్టపు వెధవ!" తిట్టిందె కసిగా.

"ఎవరు?" షాక్ తిన్నాను.

"బాబు — మీకు తెలుసా? బాబు యిపుడు సిక్స్త్‌స్టాండర్డ్ చదువుతున్నాడు. నాలుగు రోజులనుంచి కళ్లు తెరవకుండా జ్వరం. వేడి గంజి పడుతున్నాను. మందు వేయాలంటారు ఇరుగుపొరుగు వారంతా — ఎక్కడ్నుంచి తేను?

అత్తమ్మ చనిపోయిందని మీకు వుత్తరం రాశాను అందిందా? అప్పటినుంచీ ఏం చేయాలో తోచక, ఏమిచేయలేక హైద్రాబాద్ వచ్చాను. మీ రంటారే 'అందం' — మీరు పొగిడి, పారాయణం చేసే 'అందం' నాపాలిట శత్రువై కూర్చుంది. నాకు పిల్లాడ్ని పెంచు కోవాలన్న ఆశ. ఈ ప్రపంచానికి నన్ను అనుభవించాలన్న ఆశ! దేవుడిపాదాల దగ్గిరే, వాడిపోవాలనుకున్న పూవు, వడిబజార్లో పడ్డాక, అది ఎండిపోతేనేం — పదిమంది వాసనచూస్తారు. పీల్చి పారేసేవారు కొందరు. రేకులు చింపి, ఆడుకునే వారు మరికొందరు. ఈ పదేళ్లలోగా అందమయిన 'కృష్ణవేణి' ఈ రూపంలోకి మారింది. ఓసినే 'బాబు'ని చదివించుకుంటున్నానన్న 'తృప్తి' ఒక్కటే నన్నింతవరకూ బ్రతికించింది. యిపుడు ముసలిదానిలా అయిపోయాను కదూ! పిచ్చి కుక్కల్లా కాటా డి నన్ను కరుచుకుతినే మగరాయళ్లు ఎవరూ కన్నెత్తి చూడలేదు. జీవనం గడవాలిగా ఓ ముహూర్తాన కెమేరా ముందు మంచున్నాను ఏకవస్త్రావటిగా" కృష్ణవేణి కళ్లల్లో విరటి మేఘం, కుండపోతగా కన్నీటి వర్షం.

"ఆల్‌రయిట్ — మీరు బాగున్నారు! మీ పేరు 'వెండితెర' మీద చూస్తున్నప్పుడు నాలో కలిగే అనుభూతి మాటల్లో చెప్ప లేను. త్వరలో డైరెక్టర్‌ చేపట్టబోతున్నట్టు తెలిసింది.అందుకోండి అడ్వాన్స్డ్ కంగ్రాట్యులేషన్స్!" అంది చేతో కన్నీటిని కసిగా అద్దుకొంటూ — అదిరిపడే ఆమె విరటి ముక్కుపుటాలు ఆమె గుండె వేగాన్ని స్ఫురింపచేస్తున్నాయ్. 'కృష్ణవేణి'తో మాట్లాడాలంటే అరగంట చాలదు. ఆర్డర్ అడిగాను. యిచ్చింది. "నేను వచ్చి మాట్లాడుతా మన్నెళ్ళు." అన్నాను. అంతకంటే ఎక్కువగా మాట్లాడే తీరిక లేదు. మాట్లాడినా సంస్కారం అనిపించు కోదు. ఫిలిం ఇండస్ట్రీలో జూనియర్ ఆర్టిస్ట్‌లతో మాట్లాడితే అదోరకం 'చిన్నమాపు' — అర్థాలు వెదుక్కుంటారు. ఆ అవకాశం యివ్వడం నాకు యిష్టంలేదు. కృష్ణవేణి తలదించుకొని నడుచుకెళ్లిపోయింది. ఆమె 'నడక' మారలేదు. అలాగేవుంది.

నా 'పెళ్లి'కి డేట్ ఫిక్సయింది.

'కృష్ణవేణి'తో చెప్పాలని పరుగులాంటి నడకతో వెళ్లాను. ఇంట్లో అత్తమ్మ లేదు. 'కృష్ణ' లోపలవుంది. నేను వస్తున్నట్టు వుత్తరం రాశాను. అయినా తలుపులు బిగించి ఎందుకు పడుకున్నట్టు. కోపం ముంచు కొచ్చింది. "కృష్ణా!" తలుపుగుద్దేను. లోప ల్నుంచి సమాధానంలేదు. బహుశా 'కృష్ణ'కి ఒంట్లో బాగుండకపోయి వుంటుంది. లోపల్నుంచి కృష్ణవేణి వచ్చింది. తలుపులు తీసింది. "ఎవరూ... మీరా!" ఆ మాటలు నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. 'పెళ్లి' వార్త చెప్పడానికి వస్తే యిలాగేనా రిసీవ్ చేసు కోవడం?

"ఏం కృష్ణా వంట్లో బాగోలేదా?" కృష్ణ వంటిమీద పైటలేదు. జాకెట్‌కి బటన్సు సరిగ్గా పెట్టుకోలేదు. మొహం



నాకూ ఒక మనసుంది

జిడ్డుగా వుంది. క్రింది పెదవి చిట్లిపోయి వుంది. రక్తం గడ్డకట్టిన గురుతు స్పష్టంగా కనిపిస్తుంది.

"ఏమిటి-యిప్పుడు వీందుకొచ్చినట్లు?" చిరాగ్గా అడిగింది. తల్లిబద్దలయిపోయింది. భూమి, ఆకాశం కలిసి గిర్రున తిరుగుతున్నట్లనిపించింది.

"ఏవిటి కృష్ణా? పరధ్యానంగా మాట్లాడతావ్— నా ఉత్తరం చేరలేదా?" యింట్లోకి నడిచాను. కుర్చీలో కూర్చుంటుండగా షాక్ కొట్టినట్లనిపించింది. పక్కమంచంమీద 'గోపి' నా ఫ్రెండు పడుకున్నాడు. ఒంటిమీద లుంగీ కూడా లేదు. మరిక ఆ దృశ్యం చూడలేక బయటికి వచ్చేశాను.

"కృష్ణా" నువు మోసం చేశావు. నాశనం చేశావ్ — నా జీవితం సర్వనాశనం చేశావ్! ఆమె గొంతు పిసికబోయాను. కృష్ణవేణి నవ్వింది గర్వంగా. మరింత పిచ్చెక్కించింది ఆ నవ్వు — "మీ ఉత్తరం అందింది. 'సమాధానం' వీందుకో రాయాలనిపించలేదు. చూశారుగా నా గదిలో దృశ్యాన్ని. మీ కింతవరకూ సభ్యత, సంస్కారాలు వున్నాయని నా విశ్వాసాన్ని నా నమ్మకాన్ని వమ్ముచేయకండి!" అంది. ఆమె పెదవుల మీద గర్వం నిండిన తీయని నవ్వు చోటు చేసుకుంది — మరొక్కక్షణం అక్కడ వుండలేక పోయాను.

* * *

రాత్రి పదయింది నేను రిజర్వ్‌గా ఫీలవ్వడానికి—

డైరెక్టరు గారు నిద్రపోతున్నారు. ప్రొడక్షను అపిస్టెంట్ భోజనం వడ్డించాడు. కళ్ళల్లో కృష్ణ మెరిసింది. వింత అందమైన 'కృష్ణ'! 'ప్రతిమ' లాగా వుండేది 'అస్థిపంజరం'లాగా అయిపోయింది. గతపు పాశం ముందుకు లాగుతోంది. క్రిందకి దిగాను.. ఆటోలో కూర్చొని అడ్రసుచెప్పేను నా ఆలోచన కంటే వేగంగా ఆటో పరుగు తీసింది.

'విడెను' కనుక్కొనేసరికి పదకొండు దాటింది. ఆటోవాడు ఛీటింగ్ కొంత. భాగ్యనగరం, ఆంధ్ర దేశానికి ప్రతిరూపం రాజధాని అన్న మాటేగాని ఏ వొక్కడికీ తెలుగు సక్రమమంగా వచ్చిన పాపాన లేదు.

> ## కార్లకు పింగాణీ యింజను!
>
> జపానులో కార్ల యింజన్లను పింగాణీతో తయారు చేస్తున్నారు. ఈ పింగాణీ యింజన్లు తేలికగా వుండి విక్కువ వేడిని తట్టుకోగలవు. అంతే గాక యింధనాన్ని కూడా పొదుపు చేయగలవు. జపాను లోని ఎన్. జి. కె. స్పార్కు ప్లగ్ కంపెనీ వారు దాదాపు పూర్తిగా పింగాణీతో తయారు చేసిన యింజనుకు అన్ని పరీక్షలు జరిపారు. అంతకుముందు, గత అక్టోబరులో ఇసుజా మోటారు కంపెనీవారు పింగాణీ భాగాలు గల యింజనుతో క్రొత్తరకం కారును విడుదలచేశారు. ఎన్. జి. కె వారు తయారుచేసిన యింజనులో బేరింగులు వంటి చిన్న భాగాలు తప్ప మిగిలిన ముఖ్యమైన భాగాలన్నీ పింగాణీతో నిర్మించారు.

అంతా ఉర్దూమయం వాడి భాష నా కర్థం కాదు. నా భాష వాడి కర్థం కాదు.

"కృష్ణవేణి ఇల్లు ఇదేనా?" అని అడిగేను. ఎవరో ముసలమ్మ అవునన్నట్లు తలూపింది. కృష్ణవేణి అక్కడ కనిపించ లేదు. "ఎక్కడికి వెళ్ళింది?" అనడిగాను.

"ఏమో బాబు! పిల్లవాడికి వరుసగా నాలుగు వాంతులూ, విరోచనం అయింది. ఏడుస్తూ, ఏదయినా హాస్పిటల్‌కి తీసుకెడతానని ఎత్తుకెళ్ళి పోయింది. వివరాలు చెప్పలేదు. అన్నట్లు మీ పేరు రఘు గారా బాబు, అలాగయితే ఆవిడ వచ్చినంతవరకూ కూర్చోండి బాబూ" అంది ముసలమ్మ

"తరమా ఏ హాస్పిటలు కెడుతుంది?" అడిగాను.

"కార్పొరేషన్ — హాస్పిటల్లోకి తీసుకెడద్దండీ ... జనా చేతిలో పైసలుంటే మన కిష్టం వున్న హాస్పత్రికి తీసుకెళ్ళొచ్చు. కూర్చోండి బాబూ! నిలబడే వుండిపోయారు!" మొక్కాలిపీట అందించింది. కూర్చున్నాను. నేను సెటిలవ్వడం చూసి ఆమె కూర్చుంది బయట. కునికిపాట్లు తీస్తోంది. అనుకోకుండా కృష్ణవేణినిగురించి సమాచారం సేకరించాలన్న తలంపు పుట్టింది. ఆమె పెట్టెకి 'తాళం' వెయలేదు. అవును మరి పేదవాళ్ళ పెట్టెలకు తాళం వేయవల

పిన అవసరం ఏం వుంటుంది ? బట్టలు తిరగేశాను అన్నీ చిరుగులున్న బట్టలు, వొక్కటయినా మంచి జత లేదు. పిల్లాడి బట్టలు మాత్రం రెండు జతలు మంచివి వున్నై. పెట్టె అడుగున చాలా కాగితాలు వున్నై, ఆ పేపర్లన్నీ తీశాను. ఓ వుత్తరం చూడగానే గతుక్కుమన్నాను. నాన్నగారి హాండ్‌రైటింగ్ అది ఆయనకి ఎప్పుడుకూడా ఎర్ర యింకుతో రాసే అలవాటుంది. గబగబా లెటరు బయటికి తీసి చదివేను.

కుమారి కృష్ణవేణికి,

నీతో మాటాడిన విషయాలు నీకూ నాకూ తప్ప మూడో చెవిన పడకూడదు నీ ప్రాణాలకే ముప్పు. నా కొడుక్కి వేరే సంబంధం ఖాయం చేశాను. పేదవాళ్ళ హద్దుల్లో వుండాలి. అందని అంతస్తులకి నిచ్చెనలు వేయడం, పాతాళానికి మెట్లు తవ్వుకోవడమే అవుతుంది బాగా ఆలోచించు —రేపు ఆదివారం మా అబ్బాయిని నీ దగ్గరకు పంపిస్తున్నాను. నువ్వు ఏం చేస్తావో నా కనవసరం. మా అబ్బాయి నిన్ను అసహ్యించుకోవాలి ఈ 'పెళ్ళి' వద్దని తనే స్వయంగా నాతో చెప్పాలి. అలా చెప్పకపోతే నీ శవం, మా వాడి శవం గోదావర్లో కలిపేసి తిరిగి వస్తాను. విశాఖపట్నం. గుర్తుంచుకో! మరో ముఖ్యమయిన విషయం— మా వాడితో తిరిగి నందువలనే, నీకు నెల తప్పిందని నాతో చెప్పావు. నువ్వు బరితెగించి తిరిగేక, వచ్చిన ఫలితం మా వాడికి అంటగడితే, ఏం జరుగుతుందో తెల్సా! ప్రోతల్ కేసులో యిరికించి, జైల్లో పెట్టిస్తాను. నేను పగ పట్టానంటే 'నాగుపాము' లాంటి వాణ్ని."

9 9-1971,
విశాఖపట్నం.

పగ తీర్చుకుంటాను,
వుంటాను,
నాగభూషణం.


వుత్తరం మరోసారి చదివేను. ఎన్నిసార్లు చదివేనో నాకే గుర్తు లేదు. అక్షరం, అక్షరం గుచ్చిగుచ్చి మరీ చదవసాగాను నా కళ్ళల్లో మసక మసకగా అక్షరాలు కరిగిపోతున్నాయి. కృష్ణవేణి ఫొటో వెక్కిరిస్తున్నట్టని పించింది. కృష్ణవేణికి అన్యాయం జరిగింది. నేనే చేశాను. కృష్ణవేణి, బలవంతంగా నాటకం ఆడింది నన్ను రెచ్చగొట్టింది. తన నిండు జీవితం చేతులారా నాశనం చేసుకుంది. తన దగ్గర పెరుగుతున్న బిడ్డ — మరికా ఆలోచించలేకపోయాను. గోడకేసి తలబాదుకుంటే కొంచెం హాయిగా వుంది. ఉరిపోసుకుంటే శాశ్వతంగా 'ప్రశాంతత'వస్తుందేమో! నేను చేసిన పాపానికి అంతకంటే నిష్కృతి లేదు పిచ్చెక్కినట్టయ్యింది.

కృష్ణవేణి రిక్షాలో వచ్చింది. రిక్షాలోంచి ఎవరో అబ్బాయి. బహుశా తన దగ్గర పెరుగుతున్న బాబు. అంటే 'నాబాబు' నిద్రపోయాడా ? ఎందుకలా అయిపోయాడు? ఒంటిమీద స్మృహలేదా ?

"కృష్ణా ! ఏమయ్యింది?" అని అడిగాను పట్టి కుదుపుతూ. 'కృష్ణ' కళ్ళల్లో కృష్ణా నది పొంగిపొర్లింది.

"ఏవండీ... బాబు... బాబు. బాబుని మీకే ఒప్పగించేస్తున్నాను. వాడిని బ్రతికించుకోవాలని నా కొనఊపిరి వున్నంత వరకూ ప్రయత్నం చేశాను వాడికి మందులు వేయనందువలనే పోయాడు. మీరే చూశారుగా వాడికి మందులు వేయటం కోసం నేనెంత ఆరాటపడానో... ఏవండీ... నేను మీకు పెళ్ళయ్యేంతవరకూ ఏ తప్పు చేయలేదండీ... చేసిన 'ఆ తప్పు' ఎందుకు చేశానో మీకు తెలీదు — బాబు మీ బాబు ! మీ 'రక్తం' వాడిలో వుంది. మీలాగే వాడికీ పౌరుషం ఎక్కువ. నాలుగురోజులు భోజనం లేకపోయినా "అమ్మ అన్నం పెట్టవే" అనేవాడు కాడు. వాడంత అభిమానం ఈ ప్రపంచంలో మరింకెవ్వరికీ వుండదండీ ... క్లాసులో ఫస్ట్ రఘు, ఆటల్లో ఫస్ట్ రఘు, పాటల్లో ఫస్ట్ రఘు, నా కంటే ఫస్ట్, రఘు ప్రాణం పోగొట్టుకోవాలనుకున్నాడు. నేను వాడితల్లిని. వాడికంటే ముందే చావాలని ఏం డిన్ తాగాను. మొండి ప్రాణం యింకా పోలేదు. బహుశా మిమ్మల్ని చూడాలని, మీ బాబుని మీకు ఒప్పగించాలని ఏమో — యిదిగో మీ బాబు — మీ జీవితంలో నాకు చోటివ్వక పోయినా ఈ పాదాలదగ్గర నాక్కాసింత చోటు యివ్వరూ ? ఎన్నోరోజులుండను. కొన్నిక్షణాలు!..." కాళ్ళ మీద పడిపోయింది. రెప్పార్చకుండా నా కళ్ళలోకి చూస్తూ వుండిపోయింది. ముసలమ్మ వచ్చింది. అమ్మ... కృష్ణమ్మా ! కృష్ణమ్మ! ఏవిటమ్మ పలకవు. బాబూ ! రఘూ! ఏవయ్యిందిరా ! నాయనా మిరెవరోగాని ఏవయిందో. బాబూ ! తల్లి కి పిల్లాడికీ ఏవయ్యిందీ ? కృష్ణవేణి ఒళ్ళు తడిమింది, బాబుని అపాదమస్తకం స్పర్శించింది. అంతే ! ఘొల్లుమంది గుండెపగిలేలాగ -

నాకంటే దిక్కుమాలిన ఆ ముసలమ్మ నయం — ఎంతో అదృష్టవంతురాలు. గుండె పగిలేలా ఏడుస్తుంది. నేను ఏంచెయ్యాలి ? నా గుండెమంట ఎలా చల్లార్చుకోవాలి ? అసలు నేనేం కావాలి ?... నాకూ ఒక మనసుంది. ఆ'మనసు'నెలా సమాధానపరచుకోవాలి ?



ఆకాశంలో విద్యుత్తు

ఆకాశంలో కావలసినంత విద్యుచ్ఛక్తి ఉన్నదట. ఈ విద్యుచ్ఛక్తి నేలమీద మనం అష్టకష్టాలుపడి సంపాదించే విద్యుచ్ఛక్తికన్న గొప్పదట. అయితే దీన్ని దివినుంచి భువికి తీసుకువచ్చేటట్లు, అచట ఆ విద్యుత్తును పట్టిపెట్టేటట్లు అని రష్యా విజ్ఞానులాలోచిస్తున్నారట.

విదేశీ యువకుని వింత చర్య !

వెస్టు జర్మనీకి చెందిన 29 ఏళ్ల థామస్ ఉల్రిక్ అనే యువకుడు మధురకు కొంత దూరంలో ఉన్న మానామధుర అనే ఊరు రైల్వే స్టేషనులో కాలుకాలిన పిల్లిలా తిరుగుతూ పట్టాల్నవ రైలింజనులో ఎక్కి దానిని నడప నారంభించాడట. ఆ పట్టాలు లూపులైనువైనందువల్ల ఇంజను పట్టాలు చివరి బల్లను తాకిదాన్ని విరిచి పట్టాలు దిగిపోయిందిట. అతనికి గాయాలయ్యాయట. ఈ యువకుని వద్ద అసలు మన భారతదేశం వచ్చిన పాస్ పోర్టు వగైరాలు కూడా లేవట.

అనుమానంతో వృద్ధురాలిని కొట్టి చంపిన చూపరులు !

తమిళనాడుకు చెందిన అత్తూరు అనే వూరిలో బిచ్చం ఎత్తుకుంటున్న ఓ అరవై ఏళ్ల మణియమ్మ అనే ఆమె చేతిలో మూటలో బిచ్చగాని కొడుకు 'నాలుగేళ్లవాడు' దాక్కున్నాడట. ఆమె అతనికేసి తేరబారి చూసేసరికాతను స్పృహ తప్పిపడిపోయాడట. వెంటనే ఆమె కర్పూరం తెప్పించి వెలిగించి పిల్లాడికి స్పృహ పోగొట్టిందట. దాంతో ఆమె మంత్రగత్తె అనీ, పిల్లల్ని ఎత్తుకుపోయే మనిషనీ చూపరులు అనుమానించి ఆమెను కొట్టి చంపేశారట.

అతి పెద్ద గ్రంథం !

ప్రపంచంలో అతి పెద్ద పుస్తక రూపంలో వున్న గ్రంథం బైబిలట. ఈ బైబిలు లాస్ ఏంజెల్సులోని ఓ విశ్వవిద్యాలయ లైబ్రరీలో ఉన్నదట. ఈ బైబిలు పొడుగు నాలుగు అడుగుల తొమ్మిదిన్నర అంగుళాలట. వెడల్పు రెండడుగుల తొమ్మిదంగుళాలట. బరువు 500 కిలోలట.

తనవరకూ వస్తే

"కృష్ణ"



అతన్ని చూస్తూనే ఉలిక్కిపడ్డాను.

అంతే...పరిసరాలూ, నేనున్న పరిస్థితులూ, అన్నీ మరిచిపోయి గుడ్లప్పగించి మరీ చూస్తూండిపోయాను వెర్రిగా.

అతను చిరునవ్వు నవ్వాడు అందంగా ...,

ఆకర్షణీయంగా ఉన్న అతని రూపానికి ఆ చిరునవ్వు ప్రత్యేకమైన ఎస్పెట్...

తగిన ఒడ్డూ, పొడవూ, అందమైన ముఖవర్చస్సూ, అతని ముఖానికి పర్సనాలిటీకి అమరినట్టున్న హిప్పీ క్రాపూ...

పెళ్ళికొడుకుగా అమ్మాయిలను సమ్మోహన పరచే రూపం. అయితే నేను ఇవన్నీ చూడటం లేదు కేవలం అతన్నే చూస్తున్నాను.

నేనెందుకు చూస్తున్నానో తెలియకుండా వెర్రిగా చూస్తున్నాను. అది పెళ్ళిచూపుల ఘట్టమనీ, పెళ్ళి చూపులో పెళ్ళికూతురిగా నిర్ణయించబడిన నేను అతన్ని అంతగా చూడకూడదనే స్పృహ కూడా లేకుండా చూస్తున్నాను.

ఇతను...ఇతను...

నా మెదడులో కొన్నేళ్ళక్రితం జరిగిన సంఘటన ఫ్లాష్‌బ్యాక్‌లా మెరిసింది.

నన్ను చూసిన మా వాళ్ళు తికమక పడ్డట్టున్నారు.

ఏమిటీ, పిచ్చిదానిలా అతని వంక అలా చూస్తూండిపోయిందేం అనుకున్నారో ... సిగ్గుపడదేం వెర్రిముఖం అనుకున్నారో... ? కొంపతీసి వీళ్ళిద్దరికీ ఇంతకు ముందే ప్రేమాయణం లేదు కదా అనుకున్నారో... ? మొత్తానికి తల దించుకోమంటూ నన్ను హెచ్చరించే వీల్లేక, "వినూ! ఇంక నువ్వు లోపలికి వెళమ్మా" అన్నారు నాన్నగారు.

నాన్నగారి పలకరింపుతో ఉలిక్కిపడి గబగబా లేచి లోపలికి వెళ్ళిపోయాను. కిటికీలోనుండి పెళ్ళికొడుకును చూసిన వదిన, నా వంక చూస్తూ "వినూ ... అతను ... అతను ..." అంది సందిగ్ధంగా.

"అవును...అతనే..." అన్నాను కోపంగా.

వదిన అయోమయంగా నా వంక చూసింది, ఇప్పుడు ఏమిటి చెయ్యడం అన్నట్టుగా ...

బయట నాన్నగారు వాళ్ళతో మాట్లాడుతున్నారు.

అంతా సజావుగా ఉన్నట్టుంది... అందరి గొంతులూ సంతోషంగా పలుకుతున్నాయి.

తనవరకూ వస్తే

"వినూ, అబ్బాయి నచ్చాడా .. ?" చాలా సేపటి తరువాత అడిగింది వదిన.

నే నేదో చెప్పేందుకు నోరు తెరుస్తూండగానే, నాన్నగారు వాళ్ళను పంపించి లోపలికి వచ్చారు సంతోషంగా.

"వినూ, అతనికి నువ్వు నచ్చావట..." అన్నారు సంబరంగా.

అతనికి నేను నచ్చితే చాలు, అతను నాకు నచ్చకపోయినా ఫరవాలేదు ... పెళ్ళి అయిపోతుంది.

ఇదీ ఈ ఇరవయ్యో శతాబ్దంలో పెళ్ళి విషయంలో ఆడపిల్లల ఇష్టానికిస్తున్న విలువ.

వాళ్ళనుభవిస్తున్న స్వాతంత్ర్యం..స్వేచ్ఛ.

నా ముఖంలో తానాశించిన భావం కనిపించకపోవడంతో నాన్నగారు నా వంక అనుమానంగా చూస్తూ, "వినూ, నీకు అబ్బాయి నచ్చాడు కదూ...?" అన్నారు.

"లేదు నాన్నగారూ ..." అన్నాను ధైర్యంగా.

నాన్నగారు తెల్లబోయారు.

ఆ జవాబును ఆయన ఆశించి ఉండరు... కనీసం ఊహించి కూడా ఉండరు.

"నువ్వు అబ్బాయిని బాగా చూశావామ్మా? అతనికేం తక్కువయింది ... ?" నేను అబ్బాయిని బాగా చూశాను అనే విషయం నాన్నగారికి తెలుసు ... అయినా అలా అడిగారంటే ఆయన ఎంతగా ఆశ్చర్యపోతున్నారో తెలుస్తూనే ఉంది.

"కావచ్చు నాన్నగారూ, అతను అందంగా ఉంటే ఉండవచ్చు. కాని అతను నాకు నచ్చలేదు..."

"ఎందుకు ?" ఈ సారి నాన్నగారి స్వరం కఠినంగా ఉంది. నాకు భయంవేసింది. అప్పటివరకూ కూడగట్టుకున్న ధైర్యం చల్లగా జారిపోయింది.

నాన్నగారిని చూస్తే చిన్నప్పటి నుండీ నాకు భయమే ... నాన్నగారు కర్కోటకుడు, చండశాసనుడు కానిమాట నిజమే... అయినా ఆయన్ను చూస్తే అదోవిధమైన భయం ...

విడమరిచి చెప్పటం ఎలా...?

నేను మాట్లాడక పోడం చూసి నాన్నగారు అన్నారు–"వినూ, అబ్బాయి చూడ్డానికి చక్కగా ఉన్నాడు. మీ ఇద్దరికీ ఈడూ జోడూ సరిపోతుంది. కుదురుగా బాగా చదువుకున్నాడు వెనక మంచి ఆస్తిపాస్తులున్నాయి. అన్నింటికీ మించి వాళ్ళడిగే కట్నం మనకు అందుబాటులో ఉంది. వాళ్ళు వచ్చినప్పుడు ఆ మాటే నీకు నే నెలాగూ ముట్టచెప్ప దల్చుకున్నాను తండ్రిగా. నువ్వంటే ఇష్టపడుతున్నాడు ... ఇక నీ అభ్యంతరం ఏమిటో నాకు అర్థం కావడంలేదు ..." అన్నారు, నచ్చచెబుతున్న ధోరణిలో ... కానీ ఆ గొంతులోని నిష్ఠూరం నాకు తెలుస్తూనే ఉంది.

నా అభ్యంతరం ఏమిటో విడమరచి ఎలా చెప్పాలో నాకు అర్థం కావడంలేదు...నిస్సహాయంగా వదిన వైపు చూశాను.

"కాదండీ ...అబ్బాయి... కండక్టరు..." వదిన నాకు సహాయంగా నసిగింది.

నాన్నగారు ఫెళ్ళున నవ్వారు ఆయన ముఖంలో ఇంతకు ముందున్న కోపం, అసహనం మాయమైపోయాయి.

"వినూ, కండక్టరు అయితే మాత్రం మనిషి కాడా... ? ఇంత చదువు చదువుకున్నావు ... ఇదేనా నీ ఆలోచనా ధోరణి ... విను, అబ్బాయి ఎమ్. కామ్. పాసయ్యాడు. వేరే ఉద్యోగానికి ట్రై చేస్తున్నాడు తప్పకుండా వస్తుంది ... అంతవరకూ ఖాళీగా ఉండటం ఎందుకని సరదాగా ఈ జాబ్ చేస్తున్నాడు..."

అవును. పాపం ఖాళీగా ఉండటం ఎందుకని ఈ పని చేస్తున్నాడు – కసిగా అనుకున్నాను.

నాన్నగారు నన్ను అర్థం చేసుకున్న తీరుకు నాకు మతిపోయింది. అతను కండక్టరు ఉద్యోగం చేస్తున్నాడని కాదు నాఅభ్యంతరం! నీతిగా సంపాదించగలిగేదీ, భార్యను పోషించగలిగేదీ ఏ చిన్నపాటి ఉద్యోగమైనా నాకు అభ్యంతరం లేదు.

కానీ ... కానీ ... ఇతడు ... నాన్నగారికి విడమరిచి చెప్పడం ఎలా ...?

ఆ రోజు ...

బి. యస్సీ పరీక్షలు పూర్తయ్యాయి. ఇకముందు అంతా విశ్రాంతి ... మూడు రోజులు ఆ విశ్రాంతి సుఖాన్నీ, ఆనందాన్నీ ఇచ్చినా, ఆపైన మితిమీరిన విశ్రాంతి తగని చిరాకునూ, అయోమయ పరిస్థితినీ సృష్టిస్తుంది.

వదిన పుట్టింటికి ప్రయాణం అవుతూ

న్నుకూడా సరదాగావెళ్ళిసద్దాం రమ్మంటూ బలవంతం చేయడంతో, సెలవులేకదా అంటూ నాన్నగారు పర్మిషన్ ఇచ్చారు.

సరదాగా ఇద్దరం బయలుదేరాం ... గంటో, అరగంటో లేటు అయితేనేంగాక, ఎలాగో బస్సులో ఎక్కాం. బస్సు కదులు తూనే నాన్నగారు వెళ్ళిపోయారు జాగ్రత్తలు చెప్పి. బస్సులో సీట్లన్నీ నిండిపోయాయి. కొంతమంది పాసింజర్స్ మాత్రం నించు న్నారు ... అయినా బస్సు క్రిక్కిరిసి లేనందుకూ, కనీసం సుఖంగా నిలబడేందు కైనా చోటు దొరికినందుకూ, సంతోషంతో ఊపిరి తీసుకున్నాను.

నాకు అతిసమీపంగా వచ్చిన కండక్టరు చెయ్యి చాపాడు. పర్సులో నుండి డబ్బుతీసి అతనికిచ్చాను. ఊరిపేరు చెబుతూ, అతను నా చేతులోనుండి డబ్బు తీసుకుంటుండగా అతని చేతివేళ్ళు నా చేతిని స్పృశించాయి. నేను చటుక్కున తలయెత్తి అతనివంక చూశాను.

అతని కళ్ళు, పెదవులు నవ్వుతున్నాయి. "ఎక్కడికి ... ?" అన్నాడు చిరునవ్వుతో. నేను చెప్పింది వినలేదేమో ...

చెప్పాను.

మనిషి బాగా చదువుకున్నవాడిలాఉన్నాడు. అప్పుడే కాలేజీనుండో, యూనివర్సిటీ నుండో సరాసరి బస్సులోకి వచ్చినట్లున్నాడు ... ఒకవేళ పొరపాటున అలా జరిగి ఉంటుంది...

ఇంతమాత్రానికి అతన్ని తప్పుగా అను కోడం మాత్రం ఏం సంస్కారం...? నాకు నేను నచ్చ చెప్పుకున్నాను.

టికెట్ కోసం చెయ్యిచాపాను.

అతను టికెట్ నా అరచేతిలో ఉంచుతూ అరచేతిని చటుక్కున నొక్కాడు. అతని అనవ సరమైన ఈ స్పర్శ నాలో చిరాకునూ, జుగుప్సనూ కలిగించగా ముఖం చిట్లించు కుంటూ చెయ్యి లాక్కున్నాను.

అతను కావాలనే అలా ప్రవర్తిస్తున్న ట్లుగా నాకు అర్థమైంది. చూసేందుకు చక్కగా చదువూ సంస్కారం ఉన్నవాడిలా ఉన్నాడు. ఖాకీనే అయినా ఖరీదయిన ఫ్యాషన్‌గా కుట్టించుకున్న బట్టల్లో హుందాగా, సినిమా హీరో కండక్టరుగా నటిస్తున్నట్లుగా ఉన్నాడు...అయినా ఇదేం పాడుబుద్ధి ...వెకిలితనం కాకపోతే... ఈసారి చిల్లర తీసుకునేప్పుడు అతని చెయ్యి నాకు తాకకుండా ఉండేందుకై జాగ్రత్తపడ్డాను... ఫలితంగా చిల్లర జారి క్రింద పడింది.

చిల్లర తీసుకునే నెపంతో అతను క్రిందికి వంగాడు. అతని తల నా శరీరాన్ని తాకు తోంది. అసహ్యంగా – ఊపిరి బిగపట్టి చోటు చేసుకుని ప్రక్కకు తొలిగాను. అతను చిల్లరతీసి నా చేతులో ఉంచాడు...

ఈసారి అతని అసహ్యకరమైన స్పర్శను భరించే పరిస్థితి నాకు తప్పలేదు ...

ఇదంతా చాలా మామూలుగా జరిగి పోయింది, ఎవరిదృష్టిలోనూ పడకుండా.

"పదండి...పదండి... వెనక్కు నడవండి" అతను చేతులతో వెనక్కు నెడుతున్నాడు ...

ఈ సారి అతని చెయ్యి వదిన నడుంమీద పడింది. వదిన చివాలున వెనక్కు తిరిగి కోపంగా అతని ముఖంవంక చూసి చటు క్కున తప్పుకుంది.

వదిన మొహంలో కోపం ... అసహ్యం... ఒకవేళ నేనే అపోహ పడ్డానేమో అనే అనుమానంతో నేను జాగ్రత్తగా అతన్నే గమనిస్తున్నాను.

"టికెట్ టికట్"... అంటూ మరో పల్లెటూరి స్త్రీ భుజం మీద చేతితో తాకాడు.

"ఏందయ్యోయ్..." వెర్రిగా చూస్తూ గుర్రుగా అడిగిందా స్త్రీ. ఆమె ధైర్యాన్ని మనస్సులోనే అభినందిస్తూ, ఆపాటి ధైర్యం ఇన్ని చదువులు చదువుకున్న నేను చెయ్య లేనందుకు సిగ్గుపడ్డాను.

"టికెట్...టికెట్..." అన్నాడు.

"గట్టమడిసి మీదబడి అడక్కుంటే టికెట్టు తీసుకోరా ఏంది...?" అందావిడ కోపంగా.

అతను ఏమీ మాట్లాడలేదు.

ఆ తరువాత ఆమే ఏమీ అనకుండానే డబ్బుతీసి ఇచ్చింది.

"అబ్బబ్బ ... ఈ ఆడవాళ్ళతో ఇదే చిక్కయ్యా! రద్దీగాఉన్నబస్సుల్లో ఎక్కుతారు. మాకు చెయ్యితగిలింది, మాకు కాలుతగిలింది.. అంటూ పోట్లాట. ఇంత జనంలో చెయ్యీ, కాలూ తగలకుండా ఎలా ఉంటుంది...?"

"నిజమే సార్...అంతగా ఎవరూ తాక కుండా ప్రయాణం చెయ్యాలనుకుంటే స్పెషల్ బస్ వేయించుకుని పోతే పోలా...?" స్టాండింగ్ పాసింజర్స్‌లో మగవాళ్ళెవరో కామెంట్ చేస్తున్నారు.

నిజమే... అంత క్రిక్కిరిసిన బస్సుల్లో చెయ్యీ, కాలూ, శరీరానికి శరీరమూ తాకే మాట వాస్తవమే... కానీ యాదృచ్ఛికంగా జరిగిందానికీ, కావాలని జరిపిందానికీ గుర్తించ లేని స్త్రీ ఉంటుందా...?

బస్సుల్లో ఇంతమంది ఆడా, మగా, రాసుకుంటూ, త్రోసుకుంటూ ప్రయాణం

డ్రైవర్స్ అటూయిటూ చూస్తూ తోల్తారండీ! అందుకే ప్రమాదాలు జరుగుతుంటాయి!!



చేసినా ప్రతిసారీ, ప్రతిచోటా ఇలాంటి గొడవలు రావు. కారణం ... ఆడవాళ్ళకు తెలుసు. ఇది సర్వసహజమైన విషయమేనని.

కావాలని చేసిన ఎక్కడో మాత్రమే ఇలాంటి గొడవలు జరుగుతాయి. అవి వాళ్ళకు ... వాళ్ళకు మాత్రమే తెలుస్తాయి. అర్థమవుతాయి. కానీ ప్రక్కవాళ్ళకు మాత్రం అది యాదృచ్ఛికంగానే కనిపిస్తుంది. మేము దిగాల్సిన స్టేజీ రావడంతోనే వదినా, నేనూ బస్సుదిగాము.

"ఆఁ ... వీడెక్కడో బాగానే తన్నులు తినేట్టున్నాడు." అంది వదిన కోపంగా రిక్షా ఎక్కుతూ.

నాకు తెలుసు, ఆమె ఎవరిని గురించి అంటోందో. మౌనం అర్ధాంగీకారం అన్నట్టుగా మౌనంగా ఉండిపోయాను.

"అయినా వీళ్ళకిదేంబుద్ధి... వేలూ, కాలూ తగిలించగానే ఏం జరిగిపోతుందో... ఛీ...ఛీ...వెకిలిమనుషులు...వెకిలివేషాలు..." విసుక్కుంటూ వదిన కామెంట్ చేస్తోంది.

"అదో తృప్తి వాళ్ళకు..."అన్నాను.

"ఆఁ...తృప్తీ గిప్తీ వదిలిపోతుంది ... కాస్త ధైర్యమున్న ఆడది తగిలితే పళ్ళూ, గిళ్ళూ రాల్చేస్తుంది... మళ్ళీ ఇలాంటి వెధవ వేషాలు వెయ్యకుండా..." నేనే ఆ కండక్టరును అన్నంత కోపంగా అంటోంది.

"మనకా ధైర్యం లేకపోయింది ..." అన్నాను నిరాశగా.

"నిజమే... కానీ ...అందరూ మనలాగే ఉండరుగా...? మరికాస్త గొడవ జరిగితే ఇవాక ఆ బస్సులో ఆవిడే అంతపనీ చేసి ఉండేది."

నాకూ నిజమే అనిపించింది.

రిక్షా ఇంటిముందుకు రావడంతో మా చర్చ అంతటితో ఆగిపోయింది.

* * *

వదిన ఈ సంఘటన అంతా కాకపోయినా కొంత కొంత చొప్పున చెప్పి మొత్తానికి "అతని "క్యారక్టర్" మంచిది కాదను కుంటా..." అంది చివరిగా.

నాన్నగారు, అమ్మ అందరూ కొంతసేపు మౌనంగా ఉండి పోయారు.

చివరకు నాన్నగారు అన్నారు, "చిన్నతనం కదమ్మా, పెళ్ళయితే అతనే సరిఅవుతాడు."

"అవునురా వినూ, ఇంత చిన్న కారణం చేత ఇంత మంచి సంబంధం కాదనుకోడం

తనవరకూ వస్తే

మంచిదికాదు ..." అన్నాడు అన్నయ్య.

అవును! నాన్న, అన్నయ్య కూడా మగ వాళ్ళేగా ...

* * *

"వినుత గారికి, నమస్తే—"

మీరు వ్రాసిన జాబు అందింది. కారణాలతో సహా ఈ పెళ్ళి మీకు ఎందుకు ఇష్టం లేదో వ్రాశారు. ఇంత సూటిగా మీ అభిప్రాయాన్ని తెలిపినందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను.

నిజమే ... అభిమానవతి అయిన ఏ ఆడపిల్లా తెలిసీ, తెలిసీ నావంటివాడిని పెళ్ళాడేందుకు ఇష్టపడదు.

క్రొత్త ప్రోటీను !

ప్రపంచంలో పెక్కు దేశాలలోని ఆహార కొరతను తీర్చటానికి జపాను లోని టోక్యో విశ్వవిద్యాలయంలో ఒక క్రొత్త ప్రోటీనును కనుగొన్నారు. ఈ క్రొత్త ప్రొటీనును ముఖ్యంగా చంటి పిల్లల ఆహారంగా వుపయోగిస్తారు. టోక్యో విశ్వవిద్యాలయంలో పరిశోధనలు సాగిస్తున్న ఒక బంగ్లాదేశ్ శాస్త్రవేత్త యీ ప్రొటీనును తయారు చేశాడు. ఈ ప్రోటీనును అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమృద్ధిగా లభిస్తున్న ఒక రకం బఠాణీలు, యితర గింజలనుండి తయారుచేయవచ్చును. ఈ బంగ్లాదేశ్ ప్రొఫెసరు జపాను సందర్శించడం యిది రెండవసారి.

ఈజాబు పూర్తిగా చదవండి. ఆతరువాత కూడా నేనంటే మీకు అయిష్టంగా ఉంటే, వెంటనే మీరు జాబు వ్రాయండి. మీరు కోరిన ప్రకారం ఈ పెళ్ళిని డ్రాప్ చేసే ప్రయత్నం చేస్తాను. కానీ... వినుతగారూ... మీనుండి అలాంటి జాబును ఆశించడంలేదు నేను...

మిమ్మల్ని భార్యగా కోరుకుంటోంది నా హృదయం. వినుతగారూ, మూడు నెలల క్రితం అనుకుంటాను మా చెల్లాయి జ్యోతితో కలిసి ఒక పెళ్ళికి వెళ్ళాల్సి వచ్చింది. మా చెల్లి మీకు తెలీదు కదూ... బంగారుబొమ్మ... నా ప్రాణం. అఫ్‌కోర్స్, చెల్లాయి అంటే ప్రేమలేని అన్నయ్యలు ఉండరనుకోండి నాకు మరో పాలు ఎక్కువ, అంతే.

బస్సు బాగా రద్దీగా ఉంది. కండక్టరు పనికి అలవాటుపడిన నా కళ్ళు ఆ బాధ్యతను నిర్వర్తిస్తున్న ఆ బస్సు కండక్టరును అనుకోకుండానే గమనిస్తున్నాయి.

అతను... అతను ... నా చెల్లెని అనవసరంగా, అసహ్యంగా తాకుతూ నించున్నాడు. నేను పరిశీలనగా చూశాను...అది...అంతే... జ్యోతి తప్పుకునేందుకు వీల్లేక, అసహ్యంగా ముఖం చిట్లిస్తూ, ఎక్కడయినా కాస్త కాలు పెట్టేందుకు చోటు దొరుకు తుందేమో! అన్నట్లు చుట్టూ చూస్తోంది.

ఆ క్షణంలో అతని మీద నాకు చాలా కోపం వచ్చింది. అతన్ని బయటికి గుంజి చితక తన్నాలనిపించింది. అతను నాకా క్షణంలో రావణాసురుడిలా, నా చెల్లి అసహాయ స్థితిలో ఉన్న సీతలా కనిపించారు.

నా మనస్సు కోపంతో ఉడికిపోతుంది. ఏదో ఒక నెపంతో అతనితో తగవు పెట్టుకోవాలనుకుంటున్న నా మనస్సును నా అంతరాత్మ హెచ్చరించింది.

"రోజూ నువ్వు చేస్తున్న పనేమిటి?"

రోజూ నేను చేస్తున్న బుద్ధితక్కువ పనులు గుర్తుకువచ్చి ఖిన్నుడనై అతనికి బుద్ధిచెప్పే ఆలోచన మానుకున్నాను.

వినుతగారూ! అదిగో ఆ క్షణంలోనే నాకు తెలిసి వచ్చిందండి ... నే నెంత వెధవ పని చేసేవాడినో ... ప్రతి స్త్రీలోనూ స్త్రీత్వాన్ని వెదికే నేను ఎంత అధముడినో ... స్త్రీలో నా చెల్లి, నా తల్లి కూడా ఉంటారు. అందుకే అంటారు, తనవరకూ వస్తే కానీ తెలీదని. అది నా విషయంలో నిజమే అయింది.

వినుత గారూ! నా మనస్సు విప్పి మీ ముందుంచాను... ఇప్పటికీ మీకు అభ్యంతరం ఉంటే, అది కేవలం నా దురదృష్టంగా అనుకుంటాను. రిప్లయ్ ఇస్తారు కదూ, నెగెటివ్ రిప్లయ్ రాదని ఆశిస్తూ—'విజయ్''

వెంటనే లెటర్ పాడ్ తీసుకుని విజయ్‌కు లెటర్ వ్రాశాను. "విజయ్... ఐ లైక్‌యూ అండ్ ఐ లవ్ యూ..."

"వినుత"

వంటలు

'రైన్‌బౌ' బిరియాని

కావలసినవి :- బిరియాని బియ్యం 7 కప్పులు, ఉల్లిగడ్డలు 6, క్యారెటు 2, ఆలుగడ్డలు 2, టమోటాలు 4, బీన్స్ 6, పచ్చిమిరపకాయలు 4, బఠాణీలు అరకప్పు, నెయ్యి లేక డాల్డా 1 కప్పు, కొబ్బరికోరు అరకప్పు, పల్లీ పప్పు అరకప్పు, జీడిపప్పు 50 గ్రా, బ్రెడ్ 4 ముక్కలు, గసగసాలు 4టీ స్పూన్లు, లవంగాలు 6, యాలకులు 6, చెక్క 6 ముక్కలు, టమాటో సాసు 2 టీ స్పూను, ధనియాలపొడి 1టీ స్పూను, బిరియాని ఆకు- అల్లం, వెల్లుల్లి కలిపిన ముద్ద కొద్దిగా, పుదీనా, కొత్తిమీర రెండేసి కట్టలు, ఉప్పు, పసుపు తగినంత, కారం అర టీ స్పూను, నిమ్మకాయ 1 (చిన్నది).

చేయు విధానము :- ముందుగా ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు సన్నగా, పొడుగ్గా కోసి ఉంచుకోవాలి టమాటాలను కూడా సన్నగా తరిగి పెట్టుకోవాలి. క్యారెట్లు, ఆలుగడ్డలు, బీన్స్, బఠాణీలను తగినంత ఉప్పు వేసి ఉడకబెట్టి, చిన్న చిన్న ముక్కలుగా కోసి విడివిడిగా ఉంచాలి. అల్లం, వెల్లుల్లి, గసగసాలు మెదలాగా నూరి ఉంచుకోవాలి. పల్లీ పప్పును కూడా మెత్తగా రుబ్బి ఉంచాలి. కొబ్బరికోరు తీసిపెట్టుకుని, పుదీనా, కొత్తిమీర ఆకులను శుభ్రం చేసుకుని, పైన చెప్పిన కొలత ప్రకారం బియ్యంలో తగినంత ఉప్పు వేసి 'కుక్కర్'లో గాని, విడిగా గాని ఉడకబెట్టాలి ఉడికిన అన్నంను ఏడు భాగములుగా వేయాలి

పొయ్యిమీద కళాయి పెట్టి కొద్దిగా నెయ్యి వేడిచేసి బిరియాని ఆకు లవంగాలు, యాలకులు, చెక్క వేసి వేగిన తర్వాత, కొన్ని ఉల్లిపాయ ముక్కలు వేసి ఎర్రగా వేగిన తర్వాత క్యారెట్ ముక్కలను, బఠాణీలను వేసి కొంచెం పసుపు వేసి, కొద్దిసేపు వేయించి వేగిన తర్వాత ఒక భాగము అన్నం తీసుకుని దానిలో కలిపి, ఒక వెడల్పాటి గిన్నె తీసుకుని దానికి బాగా నెయ్యి రాసి దానిలో ఇదివేసి మెల్లగా వత్తి పెట్టాలి.

మరలా కొద్దిగా నెయ్యి వేడిచేసి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను, తరిగిన టమాటా ముక్కలను వేసి ఎర్రగా వేయించి, కొద్దిగా కారం, ధనియాల పొడి, టమాటో సాసు వేసి కొద్దిగా చిక్కబడేవరకూ ఉడకబెట్టి,

వంటలు

రెండవభాగం అన్నం దీనికి కలిపి, మొదటి వరస అన్నంపైన వత్తిబెట్టాలి.

కళాయిలో కొద్దిగా నెయ్యి వేడిచేసి దానిలో లవంగాలు, యాలకులు, చెక్క వేసి ఉడకబెట్టిన ఆలుగడ్డల ముక్కలను వేసి ఎర్రగా వేగిన తర్వాత కొద్దిగా పసుపు, కొత్తిమీర వేసి మూడవభాగం అన్నం దీనికి కలిపి, దీనిని మరలా రెండవవరుస అన్నం పైన వత్తిబెట్టాలి.

మరికాస్త నెయ్యి తీసుకుని కాగిన తర్వాత టిన్స్ ముక్కలను, పచ్చిమిరపకాయముక్కలను పుదీనా, కొత్తిమీర ఆకులను వేసి ఎర్రగా వేయించి నాల్గవభాగం అన్నంలో కలిపి మూడవవరుస అన్నంపై అమర్చాలి.

కొద్దిగా నెయ్యి వేడిచేసి దానిలో లవంగాలు, యాలకులు, చెక్కవేసి, ఎక్కువగా ఉల్లిపాయ ముక్కలను వేసి వేయించిన దానిలో అల్లం, వెల్లుల్లి నూరిన ముద్ద, గసగసాల ముద్ద, పల్లీల ముద్దలను వేసి ఎర్రగా వేయించి దీనికి ఐదవభాగము అన్నం కలిపి, నాల్గో వరుసపై వత్తాలి.

ఆరవభాగం అన్నంలో, కొబ్బరికోరు కలుపుకుని నిమ్మకాయ రసం పిండి, ఐదవ భాగం అన్నంపై వత్తిబెట్టాలి.

కళాయిలో మరికాస్త నెయ్యి వేడిచేసి, దానిలో బ్రెడ్ ముక్కలు, జీడిపప్పులు (తినేవారు గుడ్లు) ముక్కలుగాచేసి దోరగా వేయించి కొద్దిగా ఉప్పు వేసి మిగిలిన అన్నంతో కలిపి, అన్నిటికన్నా పై వరుసలో అమర్చి మూతపెట్టి ఈ గిన్నెను పొయ్యిమీద పన్నటి సెగమీద 5 నిమిషాలు ఉంచి, దింపుకుని వేరే గిన్నెలో దిమ్మరించుకుని వడ్డించుకోవాలి. ఈ బిరియాని ఏడురంగులతో, ఏడువరుసలుగా చూడటానికి 'రైన్‌బో'లాగా ఉండి చాల రుచిగా ఉంటుంది.

— చవల భాగ్యలక్ష్మి నాయుడు

కస్టర్డ్ కేక్

కావలసిన వస్తువులు : కస్టర్డ్ పౌడర్ – 100 గ్రా., పంచదార – 125 గ్రా., పాలు – 40-- గ్రా., నెయ్యి-2 టేబుల్ స్పూన్స్, యాలకులు-4 లేక 5, పిస్తాపప్పు – 25 గ్రా.

తయారుచేయు పద్ధతి:ముందుగా కస్టర్డ్ పౌడర్‌ను పాలతోకలిపివుంచుకొని,పంచదారను. కొంచెం ముదురుపాకం రానిచ్చుకుని కస్టర్డ్ కలిపినపాలను పాకంలోపోసి గట్టి పడే వరకూ కలుపుతూ వుండాలి. గట్టిపడుతూవున్నప్పుడు నెయ్యి వేస్తూ అడుగంటకుండా బాగా 5 నిమిషాలు తిప్పుతూ వుండాలి. తరువాత యాలకులు, పిస్తా పప్పువేసి ఈ మిశ్రమాన్ని ఒక ప్లేట్లో పోసి ఆరిన తరువాత ముక్కలు కోయాలి. ఈ స్వీట్ చేయటం తేలిక. రుచి బాగుంటుంది.

— పి. కామేశ్వరి

'తారకరామ'ని విజయ దుందుభి !

హైదరాబాద్ నోట్ బుక్ పాఠకులు రెండు వారాల క్రితం ప్రముఖ సినీనటులు శ్రీ ఎన్. టి. రామారావు రాజకీయ రంగప్రవేశం గురించి చదివారు. అది కేవలం వదంతి కాదని, దంతి (ఏనుగు) వంటి పెద్ద నిజమని ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఉగాది సంచికలో ఆయనే స్పష్టం చేశారు. వారికి ధన్యవాదాలు. స్వాతంత్ర్యం లభించగానే కాంగ్రెసును రద్దు చేయమని గాంధిజీ అన్నారు. స్వాతంత్ర్యం సంపాదించిన రాజకీయ పక్షం పరిపాలన సరిగా నిర్వహించలేకపోతే తల వంపులు గదా— అని ఆయన అభిప్రాయం. కాని కాంగ్రెసువాదులు ఆ మాట వినలేదు. దాని ఫలితంగా ఆ పార్టీలో తలయెత్తినపుట్టగొడుగులు, లుకలుకలు జనానికి తెలియనివికావు. కాంగ్రెసు తప్ప మరొక రాజకీయ పక్షం దేశాన్ని కాని, రాష్ట్రాలను గాని, సరిగా పాలించలేవన్న మాట కూడా యదార్థంకాదని రుజువయింది. కనుక ప్రస్తుతం బలమైన ప్రాంతీయ పార్టీ అవసరం. అది భాషాద్వేషంపై గాని, కుల వర్గ మాండలిక ద్వేషముతోగాని పుట్టుకు రానక్కరలేదు. ప్రజల అత్యవసరాలను పసిగట్టి ప్రతిధ్వనిస్తే చాలు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి పడతారు. గరీబీ హటావో మున్నగు శుష్క నినాదాలుకాదు. "చోటా అవుర్ చుస్" చిన్నది, చురుకైనదీ అయిన అంగ వేయాలి. దూర ప్రయోజనాలు ఆశించే నినాదాలతో ప్రజలు విసిగెత్తిపోయారు. కనుక వాటికి ఆకర్షితులుకాలేరు. తక్షణ ప్రయోజనకరం, సులభ సాధ్యం అయిన ప్రణాళికల నినాదాలు కావాలి. శ్రీ ఎన్. టి. రామారావు నటులుగానే ఉంటూ, పెక్కు సాంఘికోద్యమాలకు తోడ్పడినవారు. నటనలో కోట్లాదిని మెప్పించినట్టే తమ రాజకీయ పక్షంతోను జనాన్ని రంజింపజేయగలరు. ఆయనకు అర్థ బలానికి, అంగబలానికి, ప్రజాదరానికి కొదువలేదు. కోట్లు ఆర్జించినట్టివారు గనుక సామాన్య రాజకీయవాదిలాగ కక్కుర్తిపడవలసిన అవసరంలేదు. పదవిలేకపోతే ఎలాగ అనే తాపత్రయ పడవలసింది అంతకన్నా లేదు. ఆయన పక్షం ఇతర పక్షాలతో కుమ్మక్కు కావలసిన అగత్యం ఉండదు. మంచి మెజారిటీ వచ్చినా, పెద్ద పార్టీగా గెలిచినా ఇతర తుక్డా పార్టీల సహకారం కోసం, కలయికకోసం అంగలార్చవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు చీటికిమాటికి, అభ్యర్థుల ఎంపికకు ఢిల్లీ పయనం, నిర్ణయానికి ఢిల్లీ పయనం, గెలిచిన మీదట మంత్రుల జాబితాతో ఢిల్లీకి, మంత్రుల నిర్ణయానికి ఢిల్లీకి, మంత్రుల శాఖల కేటాయింపుకు ఢిల్లీకి, అసమ్మతివాదులను ఎలా సంతృప్తిపరచాలనే సంప్రదింపులకు ఢిల్లీకి — ఇలా అష్టోత్తర శత ఢిల్లీ పయనాలు, అష్టోత్తర శత సహస్రనామ స్తోత్ర జపతపాలు లేని తారకరామ రాజ్యం నెలకొంటే బాగని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. అన్నిబలాలుగల వ్యక్తిని లోబరచుకొనడానికి, మభ్యపెట్టడానికి ఎన్నో ఎత్తులు ఎందరో వేస్తారు. రాజకీయాలంటే పరిపాలన, పెద్ద అధికారం కదా ! కనుక కొత్త పార్టీల వారు జాగరూకతతో మెలగవలసి ఉంటుంది. ఎంతో ఆలోచనతో, ఎంతో నిబ్బరంతో అడుగులు వేసే రామారావుగారికి ఇట్లాంటివి తెలియనివికావు. తారకరామ రాజ్యం జిందాబాద్.

హైదరాబాదు నోట్ బుక్

దాసరి నాగయ్య !

సన్నగా, పీలగా, వెదురుగడలాగా ఆరున్నర డుగుపొడవు కాయయష్టి. చక్కని కను ముక్కు తీరు, కోరమీసాలు, డెబ్బయి ఏళ్ళు దాటినా గత వయో వైభవం, అందం చాటే గడసరితనం, చక్కని కంఠం, కోరమీసాల చాటు దోబూచులాడే చిరునవ్వు నాగయ్య బాహ్య స్వరూపం. మరచాను. మెడపై జీరాడే గిరజాలు. గోష్పాదమంత శిఖ, తిరుమణి తిరుచూర్ణాలతో వెలిగే ముఖం. నాగయ్య ఒక విధంగా సంచార గ్రామ గ్రంథాలయం. పురాణాలలోని ఘట్టాలు కంఠోపాఠం. బ్రహ్మంగారి తత్త్వాలు, దూదేకుల సిద్దయ పదాలు, రామదాసు కీర్తనలు, అన్నమయ్య పదాలు చాల వాచో విధేయాలు. మతం వైష్ణవమైనా బ్రహ్మంగారి తత్త్వాలపై మోజెక్కువ. కనుకనే పుత్తూరు తాలూకాలో తన స్వగ్రామమైన తుండూరు దగ్గరి వెంగళత్తూరులో బ్రహ్మంగారి మఠం కట్టించాడు. నాగయ్య ఆనువంశిక వైద్యుడు. అగస్త్య వైద్యం, వంశవైద్యం, మంత్రతంత్రాలు, జ్యోతిషం తెలుసు. వీధి నాటకాలలో హాస్య గాడుగా నటించేవాడు. మామూలు సంభాషణలోను చిత్తూరు జిల్లా యాసతో నవ్విస్తుంటాడు. విశాలమైన జీవితం. పదహారు సంవత్సరాల వరకు తన తండ్రి భీమయ్య వద్ద, వూరిలోని పెద్దల వద్ద ఏమి నేర్చాడో గాని, తర్వాత నేర్చిందంతా ప్రపంచంలోనే. భారత దేశమంతాముమ్మారుతిరిగాడు. తెలుగు హరికథలు, తత్త్వాలు తమిళంలో అనువదించి తమిళులను అలరించాడు. హిందీ రెండు మూడు ముక్కలు నేర్చుకొని, కమ్మని కంఠం గనుక భాష అర్థంకాకపోయినా, అలరించాడు. శ్రీలంకకు వెళ్లాడు. రబ్బరు తోటలలోను, కొంకాయ తోటలలోను పని చేశాడు. రంగూనుకు పోయాడు. రబ్బరు తోటలలో పని చేశాడు. అక్కడి కార్మికులను సంతోష పెట్టాడు. మూడుసార్లు పెండ్లాడాడు ఒకభార్య దక్కలేదు. పిల్లలూలేరు. ఇక సంసారం రోసివేదాంతిఅయ్యాడు. ఇచ్చింది పుచ్చుకుంటాడు వైద్యంచేస్తాడు. మంత్రాలు చేస్తాడు. ఇలాటిమేధావులనుచూచినప్పుడంతా నాకు ఒకటే అనిపిస్తుంది. ఇలాటి మేధావులు తగిన పోషణలేక ఎలా వ్యర్థమయిపోతున్నారాని. నాగయ్యకు తగిన ఆశ్రయం వుంటే మహాకీర్తిమంతుడయ్యేవాడుగదా !

శ్రీ సి దాసుకు నూతన పదవి :

రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ సి. దాసు ప్రదేశ్ ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించబడ్డారు. ఇంతవరకు అధ్యక్షులుగా ఉన్న శ్రీ కోన ప్రభాకరరావు మంత్రిగా నియమితులైనందున శ్రీ దాసును ఈ పదవి వరించింది. ఈ పదవిని అలంకరించిన రెండవ హరిజనుడు ఈయన. మొదటి హరిజనుడు శ్రీ తాడేపల్లి మునలయ్య. చిత్తూరు జిల్లాపరిషత్తు అధ్యక్ష పదవి ఎన్నికల రగడలో శ్రీ దాసును శ్రీ కోన ప్రభాకరరావు మొహత్తల్ [సస్పెండ్] చేయడం, ఢిల్లీ పెద్దల సలహాపై దానిని ఉపసంహరించుకొనడం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ప్రదేశ్ ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షుడు కావటం కొందరికి ఆశ్చర్యం కలిగించకపోలేదు.

ఉపశ్రుతి :


నీ పేరేమిటి అన్నారు? ఒక ఇంటర్వ్యూలో ఒక అధికారి ఒక అభ్యర్థిని.

ఫిలిప్స్ అన్నాడు.

అయితే ఎన్నిబ్యాండ్లు ? అన్నాడు.

ఇదీ నేటి ఇంటర్వ్యూలలో తతంగం.

—తిరుమల రామచంద్ర



కార్టూన్‌లు పంపేవారికి మనవి

కార్టూన్‌లతోపాటు స్వంత చిరునామాగల స్టాంపులు అతికించిన కవరుపెట్టి సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి టపాలో పంపాలి. వీటి పరిశీలనకు కనీసం 6 నుంచి 8 వారాలు పట్ట వచ్చును. ఈలోగా, నేరుగా కాని, టపాలోగాని వీటిపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావు ఉండదు. కార్టూన్‌లు 'టపా' లో పోయినా, దారితప్పిపోయినా సంపాదకునిబాధ్యత వుండదు. ప్రత్యేక సంచికలకు కార్టూన్‌లు పంపేవారు కవరుమీద ఆ సంచిక పేరు ఉదహరించాలి. ఈకార్టూన్‌లకి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి.

—సం.

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

ముఖచిత్రం బమ్మెర పోతనగారిని వేసి, లోపలి పేజీలలో వారి రచనలు, పద్యములు ప్రచురించారు. మేముచిన్నతనంలో చదివిన పద్యములగుటచే మమ్ములను 26 సంవత్సరముల వెనుకకు తీసికొనివెళ్లినవి. అప్పటితీపి గుర్తులుగ ఆ పద్యములు మమ్ములనెంతో అలరించినవి.

చిలకపాటి వేదవతి (భీమవరం)

* * *

ది. 19.3.82 సంచిక భాగవత సృష్టికర్త పోతన గురించిన ప్రత్యేక సంచికగా భాసించినందుకు అభినందనలు. చాలా రోజుల తరువాత వారపత్రిక ఇంత హుందాగా సందర్భానుసారంగారూపొందించి, శ్రీ పోతన గురించి ప్రముఖుల వ్యాసాలు ప్రచురించటం ఎంతైనా కొనియాడదగినది.

పెమ్మరాజు గుణధరరావు (తిరుచ్చి)

* * *

19.3.82 పత్రికలో ప్రచురించిన పోతనపై ప్రత్యేక వ్యాసాలు చాలాబాగున్నవి. 'తార', 'మనసు కథ' సీరియల్సు కథలు ఆసక్తికరంగా ఉంటున్నాయి. 'మనసు కథ' గొప్ప సస్పెన్స్ థ్రిల్లర్‌లా సాగుతోంది రచయిత్రికి ధన్యవాదాలు.

ఆర్. ఫణీంద్రరావు, (మేల్‌విషారం, తమిళనాడు)

కథలు

12.3.82 నాటి ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురించిన "గుడ్‌బై" కథ చాలా బాగుంది. అది నా మనస్సునెంతో కలవరపరిచింది. రచయిత్రి రాయప్రోలు హైమ గారికి ధన్యవాదాలు.

కె. చెన్నారెడ్డి (గుంతకల్లు)

* * *

ఈ వారం 12.3 82 పత్రిక నటి రాజ్యలక్ష్మి ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా ఉండి, నా మనస్సుల్ని దోచుకున్నది.

ప్రచురించిన అయిదు కథలు కూడ పంచరత్నాల్లాగున్నా, "సంగమం" "ఒకరికోసంఒకరు" హైలైట్స్‌గా ఉన్నాయి.

జి. శివశంకర్‌రావ్ (గొల్లప్రోలు)

* * *

నటి "రాజ్యలక్ష్మి" ముఖచిత్రంతో వెలువడిన వారపత్రికలో ఒకరు కోసం ఒకరు, తెలుసెప్పు కథలు పత్రికకే హైలైట్. ఇంత మంచి కథలు వ్రాసిన రచయితలకు నా అభినందనలు.

దున్న క్రిష్ణారావు (బైపల్లి)

సీరియల్స్

12.3.82 నటి 'రాజ్యలక్ష్మి' ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో సీరియల్ 'తార'లో స్వరాజ్యం, సుబ్బారావుల సాహసగాథ చదువుతూ వుంటే ఆ సాహస కృత్యము మా కండ్లకుకట్టినట్లు కనిపించింది.

బొమ్మల భారతం ఎంతో ఇంటరెస్టుగా సాగుతున్నది.

పులపర్తి శ్రీరంగ (మొగలుత్తూరు)

* * *

12.3.82 వ తేదీ 'ఆంధ్ర పత్రిక' సంచిక అత్యంత ఆకర్షణీయంగా వుండి, చూడముచ్చట గొల్పింది.

మీరు ప్రచురిస్తున్న రెండు సీరియల్స్ రేసు గుర్రాల్లా పరుగులు తీస్తూ మా హృదయాలలో ఆనంద డోలికలూగిస్తూ, రాబోవు సంచికకై ఎదురు చూసేలా చేస్తున్నాయి.

వూరిసెట్టి రాధిక (హైదరాబాదు)

* * *

'రాజ్యలక్ష్మి' ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదివాము. "మనసు కథ" సీరియల్ అత్యంత మధురంగా సాగిపోతోంది. రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి గారికి మా అభినందనలు.

ధనరాజ జ్ఞానేశ్వర్, ఎం. జయానంద్ (వనపర్తి)

* * *

మీరు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తున్న కొత్త సీరియల్ 'మనసుకథ' చాలా బాగుంది. ఈ సీరియల్‌లో స్త్రీ యొక్క పద్ధతులను, అనుమానాలను ప్రవర్తనను రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవిగారు పొందికగా తెల్పినారు. రచయిత్రిగారికి నా అభినందనలు.

ఎ. ఎల్. వి. రమణ (రుద్రంపూర్)

* * *

"తార", "మనసుకథ" సీరియల్స్ చాలా బాగున్నవి. మనసు కథలోని, సుజాత పాత్ర ద్వారా స్త్రీకి సహజంగా ఉండే అనుమానాలను రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవిగారు సహజంగా వ్రాస్తున్నారు. సీరియల్స్ చదువుతున్న కొలది సస్పెన్సు కలుగ జేస్తోంది.

ఆర్. ఎస్. మూర్తి అండ్ ఫ్రెండ్స్, అల్—కోబార్ [సౌదీ అరేబియా]

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

జయసుధ సహజమైన అందాన్ని మరింత చేసేది లక్స్



సహజమైన తన చర్మ సౌందర్యానికి మెరుగులు దిద్దుకునేందుకు జయసుధ వాడేది లక్స్ మాత్రమే.

"నా చర్మ సౌందర్యాన్ని మరింత మృదువుగా, అందంగా రూపొందిస్తున్నది లక్స్" అంటుంది జయసుధ.

Jaya Sudha

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు



హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన.

HLL 5566